www.jagritiweekly.com

సంపుటి : 74 సంచిక : 42 పుటలు : 52


ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ శ్రావణ బహుళ చవితి

15-21 ఆగస్ట్ 2022

వెల : ₹15/-



అందరికీ
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు...

## ప్రయోగశాలల్లో జాతీయవాద ప్రతిధ్వనులు

ఎదురుగాలిలోను మన శాస్త్రవేత్తలు విజయాలు ఎలా సాధించారు? అది ఆ కాలం మహిమ

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# VIGNANA BHARATHI Institute of Technology ®

(A UGC Autonomous Institution, Approved by AICTE, Accredited by NBA and NAAC-A Grade, Affiliated to JNTUH)

**Code: VBIT**

## TAKING ENGINEERING EDUCATION TOWARDS INNOVATION



### About VBIT

VBIT,Sponsored by Swami Vivekananda Educational Trust (SVET) is the place where opportunities are provided for students to realize their ambitions, where new ideas are born, where innovative projects materialize, and where students excel in learning.

### Why VBIT

Vignana Bharathi Institute of Technology through its curricula, educates and trains engineers to use scientific knowledge and problem solving skills to come up with the best solutions to the present problems and the society needs.

### Salient FEATURES

- A UGC Autonomous Institution
- Engineering Programs accredited by NBA
- NAAC 'A' Grade accredited Institution
- Research grants by UGC, ISRO & DST
- Exclusive On Campus Hostel Facility for Boys & Girls

### COURSE INTAKE

| B.TECH | | | | M.TECH | |
|---|---|---|---|---|---|
| ECE | 180 | CE | 60 | CS | 30 |
| EEE | 60 | CSBS | 60 | EPS | 18 |
| CSE | 240 | CSE(CS) | 120 | PEED | 30 |
| IT | 120 | CSE (DS) | 180 | CSE | 30 |
| ME | 60 | CSE (AI&ML) | 180 | SE | 18 |

**MBA - 120**

**1100+ Placements for 21-22 Batch**


### PLACEMENTS

accenture, TCS, MEI, Pentagon Space, Cognizant, Savantis, HCL, Stellar Plastics, Nissan, Resolute Star Pvt Ltd, TVS, Carboxel, Infosys, QSpiders, Aequitas, Tech Mahindra, Capgemini, Mindtree, keka, Edupolis

### INDUSTRY COLLABORATION

Cisco, CyberOps, CCNA, DevNet, salesforce, SAP, blueprism, amazon, DELL EMC, Microchip, Autodesk Fusion 360, Revit, GoDaddy, Red Hat Academy, paloalto Cybersecurity Academy, Bentley, vmware IT Academy, 3D Printing

www.vbithyd.ac.in | Ghatkesar Medchal-Hyderabad | +91 79934 53629


హర్
ఘర్
తిరంగా
ఆజాది కా
అమృత్ మహోత్సవం
దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న
ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో
భాగంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి
పిలుపు మేరకు ఆగష్టు 13 నుండి 15 వరకు
ప్రతి ఇంటిపై మన జాతీయ జెండా
ఎగురవేద్దాం...
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
మీ వల్లూరు జయప్రకాష్ నారాయణ
కేంద్ర కార్మిక సంక్షేమశాఖ బోర్డ్ చైర్మన్, భారత ప్రభుత్వం.
బి.జె.పి. సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- ✦ అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- ✦ తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- ✦ పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- ✦ చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- ✦ రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ✦ ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- ✦ మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- ✦ 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- ✦ **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- ✦ చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

ఈ మధ్య విడుదలైన 'రాకెటరి: ది నంబి ఎఫెక్ట్' చిత్రంలో ఆలోచింప చేసే, కదిలించే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఒకటి: ఒక పాశ్చాత్య విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు పాఠ్యపుస్తకంలో ఒక తప్పును నంబి (నారాయణన్) గమనిస్తాడు. దానికి అక్కడ బోధిస్తున్న ఆచార్యుడు, 'మేం ఇప్పుడు సైన్స్‌లో తప్పొప్పుల గురించి భారతీయుడి దగ్గర పాఠం చెప్పించుకోవాలన్నమాట' అంటాడు వ్యంగ్యంగా. అది తప్పిదమే. కానీ ముద్రారాక్షసం. ఆ అంశాన్ని ప్రచురణ సంస్థ దృష్టికి నంబి తీసుకువెళతాడు. తప్పిదాన్ని అంగీకరిస్తూ వారి నుంచి లేఖ వస్తుంది, కొమ్ములు తిరిగిన ఆచార్యులు కూడా ఆ తప్పిదాన్ని గమనించకపోవడమే చిత్రం అన్న వ్యాఖ్యతో.

గడచిన కొన్ని శతాబ్దాలుగా భారతీయ శాస్త్రవేత్తల మీద పాశ్చాత్య దేశాల వారు మౌఢ్యమే పునాదిగా ఏర్పరుచుకున్న దురభిప్రాయం నుంచి ఒక్క అంగుళం కూడా కదలకుండా స్థిరంగా ఉన్నారు. విజ్ఞానశాస్త్రం హేతువు ఆధారంగా నిర్మితమవుతుంది. ఆ హేతుబద్ధతే పలువురు పాశ్చాత్యుల దగ్గర లుప్తమైపోయింది. శ్వేతజాతి పాలనలో మన శాస్త్రవేత్తలకు ఎదురైన ప్రతి అనుభవం ఇదే ఘోషిస్తుంది. అదే సమయంలో అరకొర సదుపాయాలతోనే, భౌతికశాస్త్రం వంటి గహనమైన అంశంలో మన శాస్త్రవేత్త సీవీ రామన్ నోబెల్ పురస్కారం అందుకోవడమంటే పాశ్చాత్యుల నిర్హేతుక వైఖరి మీద, జాత్యహంకారం మీద ఉమిసినట్టే. ఆంగ్లేయుల దుర్బుద్ధి, ఈర్ష్య, కుత్సితాల నడుమ కూడా మన శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలూ, సాధించిన విజయాలూ, ఆవిష్కరణలూ అనన్య సామాన్యమైనవిగా చరిత్రకెక్కాయి.

కత్తిరించిన ఒత్తులే దివ్యంగా వెలుగుతాయి. ఎదురుగాలిలోను మన శాస్త్రవేత్తలు విజయాలు ఎలా సాధించారు? అది ఆ కాలం మహిమ. పరాయి పాలనలో మరుగునపడినదేమిటో అన్వేషించే తరం తలెత్తిన కాలమది. గతాన్ని గర్వకారణంగానే కాక, దాని నుంచి గమనాన్ని నేర్చుకున్న తరమది. జాతి 'స్వ' భావనతో, స్వరాజ్య కాంక్షతో మమేకమైనప్పుడు మన

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ శ్రావణ బహుళ చవితి**

### లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**సైన్స్‌లో స్వాభిమాన ప్రయోగం**
6లో



మహిళ
**తొలి... మేటి వైద్యురాలు కాదంబిని**
20లో



ధారావాహిక నవల
**లంబసింగి రోడ్డు**
- డా॥ గోపరాజు నారాయణరావు
22లో

# జాగృతి

## సంపాదకీయం

శాస్త్రవేత్తలు వాటికి దూరంగా లేరు. మన ప్రయోగశాలలూ జాతీయ భావనలతో ప్రతిధ్వనించాయి. రామన్‌తో పాటు జగదీశ్‌చంద్ర బోస్, దేబేంద్ర మోహన్ బోస్, సత్యేంద్ర బోస్, సిసిర్‌కుమార్ మిత్రా, కొచ్చెర్లకోట రంగధామరావు, షా మమహ్మద్ సులేమాన్ భౌతికశాస్త్రంలో పేర్గాంచారు. మహేంద్రలాల్ సర్కార్, మేఘనాథ్ షా, ప్రఫుల్లచంద్ర రే– వివిధ అంశాలలో సమున్నత శిఖరాలను అధిరోహించిన వారే. పీసీ మహలనోబిస్, శంకర్ అబాజీ భిషే వంటివారి

## ఆ నిపుణులకు నివాళిగా....

తపస్సూ స్మరణీయమైనదే. ఇందులో మహిళల పాత్ర మరో అద్భుతం. జానకి అమ్మాళ్ వృక్షశాస్త్రంలో కృషి చేశారు. ఇరావతి కర్వే మొదటి మానవ పరిణామ శాస్త్రవేత్త. ఆనందీబాయి గోపాల్‌రావు జోషి 1886లోనే అమెరికాలో వైద్య విద్యను అభ్యసించారు.

పాశ్చాత్యుల ఆవిష్కరణలను స్వాగతించవలసిందే. కానీ వారి జ్ఞానతృష్ణలోను సామ్రాజ్యవాదం బుసలు కొడుతుంది. రాజకీయం కనిపిస్తుంది. భారతీయ శాస్త్రవేత్తలను నిర్లక్ష్యం చేయడం దాని ఫలితమే. హేతుబద్ధమైన, తర్కబద్ధమైన దృష్టి భారతీయులకు లేదని, వారు శాస్త్రవేత్తలుగా అవతరించలేరని పాశ్చాత్యుల నమ్మకం. ఈ నేల మీద కొన్ని శతాబ్దాల పాటు, ఎందరో మహనీయులు, రుషితుల్యులు తపస్సాధనతో సాధించిన జ్ఞానాన్ని పాతరేసిన తరువాత పాశ్చాత్యులు భారతీయుల మీద ఆ ఆరోపణ చేశారని గ్రహించాలి. ఎలాంటి నింద వేసినా, ఎంత చిన్నచూపు చూసినా మన శాస్త్రవేత్తలు దేశభక్తితో సొంతంగా ప్రయోగశాలలు నెలకొల్పారు. విదేశాలలో చదువుకుని తిరిగి వచ్చారు. దేశంలో శాస్త్రసాంకేతిక రంగాలను వృద్ధి చేశారు.

ప్రపంచ చరిత్రలో సాధారణంగా కనిపించే వాస్తవం– వలస పాలనలో ఉన్నవారిని బానిసలుగా చూస్తారు. వారిది బానిస బుద్ధిగానే పరిగణిస్తారు. ఇలాంటి బుద్ధిని ప్రదర్శించిన భారతీయుల సంఖ్య కూడా ఒక కాలంలో ఎక్కువే. అయినా భారత్‌ను ఒక వైపు బానిసదేశంగా పరిగణిస్తూనే, ఒక గొప్ప జాతిగా కూడా గౌరవించే అరుదైన సన్నివేశం చరిత్రలో దర్శనమిస్తుంది. అందుకు ప్రధాన కారణం– ఈ దేశంలో పుట్టిన శాస్త్రవేత్తలు, కవులు, కళాకారులు. ఈ దేశం ప్రపంచానికి అందించిన వాఙ్మయం, సంస్కృతం కారణం. ఆ భాష అందించిన మహోన్నత గ్రంథాలు దేశ ప్రతిష్టను నేటికీ నిలబెడుతూనే ఉన్నాయి. రవీంద్రనాథ్ టాగూర్ సాహిత్యంలో నోబెల్ అందుకున్నారు. అలాగే సీవీ రామన్ భౌతికశాస్త్రంలో అందుకున్నారు. ఆ మహా పురస్కారాలు వలసపాలనా కాలంలోనే దక్కాయి.

ఆజాదీ కా అమృత్ మహోత్సవాల సందర్భంగా ఈ దేశ ప్రతిష్టను, విలువను కాపాడిన, నిలిపిన అన్ని రంగాల వారినీ స్మరించుకోవాలి. అందులో అగ్రతాంబూలం శాస్త్రవేత్తలకు ఇవ్వాలి కూడా. దురదృష్టవశాత్తు అది జరగలేదు. ఇప్పటికీ ఈ పురోగతి అంతా పాశ్చాత్య శాస్త్రవేత్తల భిక్ష అని నమ్మే, నమ్మించే ప్రబుద్ధులు ఎందరో ఉన్నారు. కానీ మనదైన జ్ఞానం గురించి తెలుసుకుని, ఆ వాస్తవాలు చెప్పకపోతే ప్రపంచానికి నష్టం. ఏ శాస్త్రవేత్త అయినా అంతిమ సత్యాన్ని చూశాను అని చెప్పాడంటే, న్యూటన్ చెప్పినట్టు, తన కంటే ముందునాటి ఎందరో శాస్త్రవేత్తల భుజాలను అధిరోహించడం వల్లనే సాధ్యమని గుర్తించాలి. ప్రపంచానికి భారతీయ శాస్త్రవిజ్ఞానం ఇచ్చినది శూన్యమని అనుకోవద్దు. అది ప్రపంచానికి సున్నను ఇచ్చింది. దానితోనే కదా ఒక సంఖ్య విలువ కొన్ని రెట్లు పెరిగేది! ★

15 ఆగస్ట్ 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



ప్రత్యేక వ్యాసం

**ఆనందస్వరూపుడు... స్థితప్రజ్ఞుడు**

26లో

ఆజాదీ కా అమృతోత్సవ్ ముగింపు సందర్భంగా దేశం గర్వించదగిన శాస్త్రవేత్తల దేశభక్తి ప్రపూరితమైన సేవను ఈ సంచికలో అందించాం. ఈ వ్యాసాలను 'సైన్స్ ఇండియా' నుంచి స్వీకరించాం. ఆ పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు. వ్యాసకర్తలకు ధన్యవాదాలు..

కథ

**ఆ చల్లని పవిత్ర గర్భం**


– ఎమ్వీ రామిరెడ్డి



32లో

చరిత్రపుటలు


**అడుగుజాడే ఆదర్శం**



40లో


ప్రయోగశాలల్లో జాతీయవాద ప్రతిధ్వనులు – 11
'శాస్త్రీయ' దోపిడీ – 13
మన నేల + మన మేధ–వలస పాలకుల సాయం.. – 16
విపక్షాలకు 'ఉప' భంగపాటు – 19
సేవికా సమితి సేవా తత్పరత (మార్గదర్శకం) – 25
శుభవార్తే.. అయినా అప్రమత్తం అనివార్యం (జాతీయం) – 28
ఉగ్రకుట్రల గుట్టు రట్టు (జాతీయం–1) – 30
బీజేపీలోకి భారీగా చేరికలు (తెలంగాణ) – 36
ఇదేమి 'ఘోరం'ట్ల? (ఆంధ్రప్రదేశ్) – 38
కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ భళా! (క్రీడ) – 44
బాలజాగృతి – 46
వారఫలాలు – 48
పదరసం – 49
చిత్రసీమకు కొత్త ఊపిరిలూదిన రెండు సినిమాలు (సినిమా) – 50

## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్



అలనాటి ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ భవనం

**స్వరాజ్యాన్ని సాధించే క్రమంలో యావజ్జాతికి ప్రేరణ కలిగించడంలో తోడ్పాటునందించిన భారతీయ శాస్త్రవేత్తల పోరాటం, సాహసోపేతమైన వారి శాస్త్రీయ కార్యక్రమాల పట్ల దేశాన్ని జాగృతం చేయవలసిన సమయం ఆసన్నమైంది.**

సైన్స్‌తో పాటు భారతీయులు మిగిలిన అన్ని రంగాల్లోనూ ఎవరికీ తీసిపోరని పశ్చిమ దేశాలకు చాటి చెప్పే ఒక జాతి స్వీయ వ్యక్తీకరణ అవసరం' అని ప్రసిద్ధ ఖగోళ-భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ పురస్కార గ్రహీత డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. '20వ శతాబ్దపు తొలి మూడు దశకాల్లో భారత్‌లో అంతర్జాతీయంగా పేరొందిన ఆధునిక శాస్త్రవేత్తల ఉధృతి ఎందుకని ఉన్నట్టుండి పెరిగింది?" అన్న ప్రశ్నకు డాక్టర్ చంద్రశేఖర్ ఇచ్చిన సమాధానమది. ఈ సమాధానం ఒకవైపు భారతీయుల పట్ల పశ్చిమ దేశాల (ఆంగ్లేయులు) వివక్షాపూరిత వైఖరి, ఆధిపత్య ధోరణులను ప్రతిబింబిస్తుంది. మరోవైపు భారతీయులను అణచివేస్తున్న వలస పాలకుల శక్తిని నిర్భయంగా సవాల్ చేస్తూ, స్వరాజ్య సాధనలో యోధులైన అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తల దేశభక్తి స్ఫూర్తిని కూడా డాక్టర్ చంద్రశేఖర్ సమాధానం కచ్చితంగా ఎత్తిచూపింది.

ఈ వాస్తవికత మధ్య ఒక సమాజంగా మనం శాస్త్రవేత్తలను స్వరాజ్య సమరంలో పాల్గొన్న యోధులుగా, సంఘీభావం కలవారిగా గుర్తించక పోవడం విస్తుపోయే విషయం కాదా? వాస్తవానికి, భారత్‌లో బ్రిటిష్ పాలకుల దోపిడీ విధానాన్ని ధృవీకరించడంతో పాటుగా, శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతీయులపై వలసపాలకులు చేపట్టిన అణచివేత, వివక్షాపూరిత చర్యలు గతం నిండా ఉన్నాయి. మరీ ముఖ్యంగా అలాంటి చర్యలను మన శాస్త్రవేత్తలు ఏ విధంగా సవాల్ చేసిందీ, ఒక తెలివైన పద్ధతిలో ప్రతిదాడి ఎలా రూపుదిద్దుకున్నదీ అనే వాటికి సంబంధించిన స్ఫూర్తిదాయకమైన వివరాలు కూడా చరిత్రలో కనిపిస్తాయి. దీనికి తోడు సైన్స్‌ను ఒక పటిష్టమైన ఉపకరణంగా ఎలా వాడుకున్నదీ అనే వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం చరిత్ర పుటలను తిరిగేసినప్పుడు లభిస్తున్నది. సైన్స్ రంగంలో చేపట్టిన పోరాటం, స్వరాజ్య సాధన కోసం తోటి భారతీయుల హృదయాల్లో ప్రేరణ కలిగించిన సాహసోపేతమైన వారి శాస్త్ర కార్యకలాపాల తాలూకు అనిర్వచనీయమైన గాథలను చెప్పడం ద్వారా ప్రజలను జాగృతపరచడానికి ప్రస్తుతం సమయం ఆసన్నమైంది.

చరిత్రాత్మక ఆగస్ట్ 15, 1947న మంగళకర మైన 'స్వరాజ్య' ఉదయం మిరుమిట్లుగొలిపే సూర్య కాంతితో మన మాతృభూమి క్షితిజానికి చేరుకుంది. ఈ మహత్వపూర్ణమైన రోజున దౌర్జన్యమైన వలస పాలన కబంధ హస్తాల నుంచి భరతమాత విముక్తి పొందింది. పరాధీనత తాలూకు కాళరాత్రి గతంలోకి జారుకోవడంతో శతాబ్దాల బానిసత్వానికి తెరపడింది. అది గర్వంతో ఆనందోత్సాహాలు కలగలసిన ఒక సాటిలేని సమయం. ప్రస్తుతం, స్వతంత్రానికి 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తర్వాత విముక్తికి 75వ వార్షికోత్సవంగా 2021 సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఆరంభమైన స్వాతంత్ర అమృత మహోత్సవాలను జరుపుకోవడానికి మనమంతా సిద్ధమైనాం.

### భారతీయ దివ్యజ్ఞాన సంపన్నుల దృక్కోణం

సుదీర్ఘ కాలపు నిరీక్షణతో కూడిన తరతరాల స్వప్న కాంక్ష అయిన స్వతంత్రం గొప్ప పోరాటం నుంచి పుట్టుకొచ్చింది. ఈ పోరాటం మన చరిత్ర పుటల్లో నిలిచిపోయిన తలవంచని స్త్రీ, పురుషుల అనితరసాధ్యమైన ధైర్యం, అసమానమైన త్యాగం, అసాధారణమైన శౌర్యానికి నిదర్శనం. వారికి మనం ఎంతగానో రుణపడి ఉన్నాం. ఆ క్రమంలో, 75వ సంవత్సరపు స్వతంత్ర వేడుకల ముఖ్యోద్దేశాల్లో ఒకటిగా మనం వారందరిని స్మరించుకొని, స్వరాజ్య సమరయోధులకు వినయపూర్వకమైన నివాళులను అర్పిద్దాం.

స్థిరచిత్తులైన ఈ స్వరాజ్య సమర కథానాయకులు యోధులు మాత్రమే కాదు దివ్యజ్ఞాన సంపన్నులైన జీవులు(ఆత్మలు). పరమపావనమైన తమ నేలకు సంబంధించిన సందేశాన్ని వారు చేపట్టారు.

# సైన్స్‌లో స్వాభిమాన ప్రయోగం

విద్వేషపూరితమైన దాడిని చవిచూసిన ప్రపంచపు ఉత్తమమైన, పురాతనమైన జీవన సంస్కృతి, నాగరికతకు చెందిన గౌరవాన్ని శిఖరాగ్రాన నిలిపారు. అంతేకాకుండా, దుందుడుకు దాడిని సవాల్ చేస్తూ దీటుగా ఎదుర్కొంటూనే, మునుపెన్నడూ లేని విధంగా అత్యంత స్పష్టంగా, గొప్పగా, శక్తిమంతమైన మాతృభూమి విఖ్యాత చిత్రాన్ని వారు ఊహించారు. స్వరాజ్య పోరాట సమయంలో లోతైన చింతన, తీవ్రమైన ఆలోచనల మథనం నుంచి ఈ దృష్టి వికసించింది. సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్న స్వరాజ్య సమరాన్ని మరోసారి దర్శించి, మరోసారి అధ్యయనం చేయడానికి, సునిశితమైన ఆ దృష్టిలోని విస్తారమైన అర్థాన్ని అవగతం చేసుకునే సరైన అవకాశాన్ని స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు మనకు అందించాయి. చరిత్రాత్మక పోరాటం గురించి మనకు ఉన్న అవగాహనను ప్రక్షాళన చేసుకొని దానికి కొత్తదనాన్ని చేకూర్చడం అత్యవసరమైనది. ఈ కసరత్తు వర్తమానం దృష్ట్యా మాత్రమే అత్యంత ముఖ్యమైనది కాదు. మన దేశ భవిష్యత్తు దృష్ట్యా కూడా అత్యంత ముఖ్యమైనది.

ప్రపంచ నాగరికత తొలినాళ్ల నుంచి తనదైన దివ్యమైన జ్ఞాననిధి, తిరుగులేని సంపద కారణంగా మన దేశం ఒక దేదీప్యమానమైన వాగ్దత్తపు భూమిగా, ఒక ఘన భాగ్యసీమగా అత్యంత మాన్యతను కలిగి ఉండేది. ప్రపంచవ్యాప్తంగా నిజమైన జ్ఞాన అన్వేషకులు సత్య శోధనలో భాగంగా భారత్‌ను సందర్శిస్తుండేవారు.

అయితే, ప్రపంచమంతటా అత్యాశ, అధికార దాహంతో ఉన్నవారు నిత్యం ఈ నేలను పాలించాలనే క్రూరమైన ఆకాంక్షను కలిగి ఉండేవారు. అలాంటి దుష్ట శక్తులు అదేపనిగా ఈ నేలపై దాడి చేస్తుండేవి. అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ద్వారా ఈ శక్తులు యావత్ దేశాన్ని పరాధీన స్థితిలోకి నెట్టివేశాయి.



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

## బ్రిటిష్ విస్తరణలో నవ్యత

చరిత్ర గమనంలో దండయాత్రలను ప్రేరేపించడం వెనుక ప్రధానంగా మూడు ఉద్దేశాలు ఉన్నాయని గుర్తించారు. అవి పాలించాలనే ఒక రాక్షస కాంక్ష, నిర్బంధంతో స్వీయ మతం, సంస్కృతిని వ్యాపింపజేయాలనే పాశవిక ఉన్మాదం, దారుణమైన దోపిడీతో సంపద ఆర్జన. భారత్‌పై దండయాత్రలకు తెగబడినవారిలో చివరగా వచ్చిన బ్రిటిష్‌వారికి కూడా అదే తరహా లక్ష్యాలు ఉండేవి. అయితే, గత దురాక్రమణదారులతో పోల్చినప్పుడు ఈ లక్ష్యాలను సాకారం చేసుకోవడంలో బ్రిటిష్ వారి వద్ద విశిష్టమైన సంప్రదాయేతర పథకాలు, పద్ధతులు, ఉపకరణాలు ఉండేవి. ఇంగ్లండ్‌లో కొత్తగా పుట్టుకొచ్చిన 'సైన్స్' కారణంగా ఆ విశిష్టత, సంప్రదాయేతర ఉపకరణాలు లేదా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. 'సైన్స్'తో చేసిన కసరత్తు కారణంగా మొదటగా ఈస్ట్ ఇండియా కంపెనీ, తదనంతరం బ్రిటిష్ రాజ్యాధిపత్యం, శ్వేతజాతి పాలన సుస్థిరతను సాధించాయి. పరిమాణం, పరిణామాల విషయానికి వస్తే గతకాలపు దండయాత్రల హద్దులను అధిగమిస్తూ అత్యంత వినాశకరమైనదిగా బ్రిటిష్ దురాక్రమణ మారడానికి ప్రధాన కారణం 'సైన్స్'.

1757వ సంవత్సరం ప్లాసీ వద్ద బెంగాల్ నవాబ్‌పై విజయం సాధించడంతో భారత్‌లో బ్రిటిష్ పాలన మొదలైంది. అంటే ప్లాసీ యుద్ధం, 1760లో ఇంగ్లండ్‌లో తొలి పారిశ్రామిక విప్లవం ఆరంభం దాదాపు ఒకే సమయంలో సంభవించాయి. బెంగాల్‌లో కొత్తగా పొందిన రాజ్యాధికారంతో విస్తారమైన ధనరాశులను ఈస్ట్ ఇండియా కంపెనీ మూటకట్టుకుంది. నిస్సందేహంగా ఆ నగదు పారిశ్రామిక విప్లవం పరిఢవిల్లడానికి కావలసిన ఒక కీలక మూలధనంగా ఉపయోగపడింది. పరిశ్రమలు వృద్ధి చెందడంలో మరో అత్యవసరమైన అంశంగా సహజ వనరులు ఉపకరించాయి. మరింత సమయాన్ని కోల్పోకుండా ఒక శాస్త్రీయ విధానంలో



మహేంద్రలాల్ సర్కార్

భారతీయ భూభాగంలో సుసంపన్నమైన సహజవనరులను వెలికి తీసి, వాటి రేఖా చిత్ర రూపకల్పన కోసం 1767లో సర్వే ఆఫ్ ఇండియాను కంపెనీ నెలకొల్పింది. ఆ విధంగా భారతదేశపు సహజ సంపదను కొల్లగొట్టడానికి తొలిసారిగా సైన్స్ అక్కరకు వచ్చింది. నేటి లెక్కల ప్రకారం బ్రిటన్ తన 190 సంవత్సరాల పాలనలో భారత్ నుంచి దాదాపు 45 ట్రిలియన్ డాలర్ల విలువైన సంపదను అపహరించింది.


## భారతీయ అస్తిత్వం తుడిచివేతే లక్ష్యం

కానీ, బ్రిటిష్ సామ్రాజ్యం ఏకైక లక్ష్యం సంపదను స్వాధీనం చేసుకోవడం మాత్రమే కాదు. బ్రిటిష్ సామ్రాజ్యపు ఇతర 'అధికోన్నత' లక్ష్యాన్ని ఆక్స్‌ఫర్డ్ హిస్టరీ స్పష్టంగా వివరించింది. దాని ఐదవ సంపుటి పీఠికలో ప్రధాన సంపాదకుడు విలియమ్ రోజర్ లూయిస్ ఇలా రాశారు.. "మెకాలేను అహంకారిగా ముద్ర వేశారు. కానీ ప్రపంచంలో ఇంగ్లండ్‌కు సంబంధించిన సాంస్కృతిక ప్రాబల్యం మీద ప్రాతినిధ్య అభిప్రాయాలు భారత్‌లో, ఇతర ప్రాంతాల్లో ఉదారమైన ప్రభావాన్ని చూపుతాయని అతడు విశ్వసిస్తున్నాడు. 1835లో భారత్ విద్యా విధానంపై రాసిన వివాదాస్పదమైన క్లుప్తమైన వివరణ బ్రిటిష్ వాస్తవిక రాజకీయ, భావవాదాన్ని (ఐడియలిజమ్) సమ్మతింపజేస్తుంది. బ్రిటిష్ పాలన పట్ల తదనంతర వ్యాఖ్యానాలపై అది ఒక చెరగని ముద్ర వేస్తుంది. మనకు ఉన్న పరిమితమైన వనరులతో అంత మంది ప్రజలకు అవగాహన కలిగించడం మన వరకు అసాధ్యం. ప్రస్తుతానికి మనకు, మనం పాలించే లక్షలాది ప్రజలకు మధ్య అర్థవివరణ చెప్పే వ్యక్తులతో కూడిన ఒక వర్గాన్ని తయారు చేయడం మనకు ఉత్తమం. ఆ తరగతికి చెందినవారు జన్మతః భారతీయులై ఉండాలి కానీ అభిరుచి, అభిప్రాయాలు, నైతిక విలువలు, మేధస్సులో ఆంగ్లేయులై ఉండాలి ". ఆ 'అధికోన్నతమైన' లక్ష్యం భారతీయ అస్తిత్వాన్ని తుడిచివేయడం బ్రిటిష్ భావాలు, భావజాలలతో దానిని భర్తీ చేయడం అనేది సుస్పష్టం. ఇది జాతి అస్తిత్వం, 'స్వ' మీద దాడి తప్ప మరొకటి కాదు. ఈ 'అధికోన్నతమైన' లక్ష్య సాధనకు అత్యంత ప్రభావితమైన ఉపకరణంగా 'సైన్స్' ఉన్నది.

హేతువు ప్రాతిపదికగా సైన్స్, టెక్నాలజీ అభివృద్ధిలో అసాధారణమైన విజయం సాధించిన కారణంగా సాంస్కృతిక, నాగరిక, మేధోపరమైన, జాతిపరమైన 'ఆధిక్యత' తమదిగా బ్రిటిష్ పాలకులు చెప్పుకుంటారు. తమ చేతుల్లో ఓడిపోయిన వారిపై 'నిమ్నత' అనే చీటిని ఒకరు తగిలించినప్పుడు 'ఆధిక్యత' అని చెప్పుకోవడం ప్రశ్నకు తావులేనిది అవుతుంది. భారతీయులను అవివేకులు, అనాగరికులు, భయంకరమైన మూఢ విశ్వాసాల మడుగులో పూర్తిగా మునిగిపోయినవారిగా పేర్కొంటూ వలస వచ్చినవారు భారతీయులను అప్రతిష్ట పాల్జేయడం ఆరంభించారు. 'సైన్స్' ప్రాతిపదికగా వలస వచ్చినవారు ఆడిన కపట నాటకాన్ని ప్రఖ్యాత పండితుడు ఆశిష్ నంది ఎండగట్టారు. 'వలసవచ్చినవారి సాహసాలకు సంబంధించిన ప్రసిద్ధ వృత్తాంతాలు, లేదా శాస్త్రబద్ధంగా ఆలోచించే మెదడు కలిగిన అన్వేషకులు అధునాతన సైన్స్ ఆధారంగా చేసిన ఆవిష్కరణలతో, కొత్త తరహా చేతబడులతో ఆసియా, ఆఫ్రికా ప్రజలను కొన్నిసార్లు భయపెడతారు లేదా ఆకట్టుకుంటారనే సంగతి పాఠకులకు గుర్తు ఉండి ఉండవచ్చు. వలసవాదం తాలూకు నాగరికతా క్రతువు పాశ్చాత్య సైన్స్, అనాగరిక మూఢ విశ్వాసాల మధ్య సంఘర్షణతో కూడిన జానపద సాహిత్యంతో వర్ధిల్లింది. కానీ అలాంటి ప్రతి సందర్భంలోనూ, వలసపాలకుల రాజ్యానికి సైన్స్ అక్కరకు వచ్చేది. సైన్స్‌కు రాజ్యం అక్కరకు వచ్చేది కాదు' అని ఆయన రాశారు. అది 'సైన్స్'ను ఉపయోగించుకోవడం ద్వారా భారత దేశానికి చెందిన 'స్వ' పై గెలుపొందడం కోసం బ్రిటిష్ పాలకులు చేసిన తీవ్రమైన ప్రయత్నం. అది ఒక ప్రాణాంతకమైన దాడి. భారతీయులు తీవ్రంగా వణికిపోయారు. అది ఒక అస్తిత్వ సంక్షోభం. అయితే వాస్తవానికి ఈ అనూహ్యమైన సవాల్‌ను ఎదుర్కోవడానికి అందరూ సంసిద్ధులైనారు.

## మేధోపరమైన బ్రిటిష్ ఆధిపత్యానికి సవాల్

మేధోపరమైన బ్రిటిష్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ సైన్స్ సమాజం శంఖారావం పూరించింది. ఒక విజయవంతమైన మెడికల్ ప్రాక్టిషనర్, ఘనమైన పాండితీ ప్రకర్షతో కూడిన సైన్స్ ఔత్సాహికులు డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ పాశ్చాత్య సైన్స్ మద్దతుదారుల ఆధిపత్య వైఖరి నుంచి చేదు అనుభవాన్ని చవిచూశారు. దారుణమైన అన్యాయానికి ఎదురు




**జయంత్ సహస్రబుద్ధే**

చీఫ్ ఎడిటోరియల్ అడ్వైజర్,
సైన్స్ ఇండియా

నిలిచారు. ఒక స్వదేశీ సైంటిఫిక్ ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పుతానని డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ ప్రతినబూనారు. వదాన్యులైన తోటి భారతీయుల సాయంతో 'కేవలం దేశీ, స్వచ్ఛమైన జాతీయత'ను రంగరించుకున్న ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ (IACS)ను 1876లో నెలకొల్పారు. జాతి పునర్ నిర్మాణానికి, దేశీయంగా అభివృద్ధి చెందిన సైన్స్ ద్వారా దివ్యమైన భారత్‌ను స్మరించుకోవడానికి 'సైన్స్' ఒక ఉపకరణం అనే ఒక దృఢ నిశ్చయాన్ని ఆయన కలిగి ఉండేవారు. స్వదేశీ స్ఫూర్తితో ఒక సైన్స్ ఉద్యమానికి అది నాంది పలికింది. మేధో సామర్థ్యాన్ని సంతరించుకున్న యువతీయువకులను కదలించింది. ఈ ఇనిస్టిట్యూట్ ద్వారా తరతరాల యువ భారతీయ శాస్త్రవేత్తలు పుట్టుకొచ్చారు. ప్రపంచ స్థాయి శాస్త్రీయ ఆవిష్కరణలతో ఆధునిక సైన్స్ చరిత్రలో చెరుగని ముద్రలు వేశారు. బ్రిటిష్ శాస్త్ర గుత్తాధిపత్యంతో విజయవంతంగా పోటీపడ్డారు. IACS నుంచి ఆవిర్భవించిన దేశభక్తి కలిగిన శాస్త్రవేత్తల్లో ధ్రువతార డాక్టర్ సీవీ రామన్. ఆధునిక సైన్సు పురోగతిలో ప్రభావశీలమైన తోడ్పాటును అందించినందుకుగాను 1930లో నోబెల్ పురస్కారాన్ని గెలుచుకున్న తొలి శ్వేతేతర శాస్త్రవేత్త డాక్టర్ సీవీ రామన్.

ఆధునిక శకంలో తొలి భారతీయ శాస్త్రవేత్తగా పేరొందిన ఆచార్య జగదీశ్ చంద్రబోస్ ప్రపంచానికీ, ప్రత్యేకించి పశ్చిమ దేశాలకూ భారతీయ మేధోపరమైన సామర్థ్యాలను ప్రదర్శించారు. దేశభక్తునిగా ఆయన తొలి 'సత్యాగ్రహం' చేశారు. భౌతికశాస్త్రంలో అత్యున్నతమైన ప్రతిభతో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న అనంతరం 1884 సంవత్సరంలో ఇంగ్లండ్ నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆ అంశంలో విద్యా బోధన చేయాలని ఆకాంక్షించారు. ఇక్కడి బ్రిటిష్ పాలనలో పెచ్చరిల్లిన అన్యాయం, జాతి వివక్షను ఆయన ప్రతిఘటించారు. ఆచరణలో ఎడ్యుకేషన్, సర్వీసు రెండు వేర్వేరు జాతి సమూహాలుగా విడిపోయింది. వాటిలో బ్రిటిష్‌వారికి ఇంపీరియల్ సర్వీసు కాగా భారతీయులకు ప్రావిన్షియల్ సర్వీసు ఉండేది. ఇరు వర్గాలు ఒకే రకమైన విధులు, బాధ్యతలు ఉండేవి. కానీ వేతనం చాలా తక్కువగా ఉండేది (ఒక భారతీయ ప్రొఫెసర్ పొందే ఆదాయం ఒక ఐరోపా ప్రొఫెసర్ అందుకునే ఆదాయంలో మూడింట రెండు వంతులు). ఇంపీరియల్ సర్వీస్ ద్వారా ఒక అఫిషియేటింగ్ ప్రొఫెసర్‌గా ప్రెసిడెన్సీ కాలేజీలో జేసీ బోస్ నియమితులైనప్పటికీ (ఆయన ప్రతిభకు మెచ్చిన గవర్నర్ జనరల్ లార్డ్ రిప్పన్ పలుకుబడి కారణంగా), సైన్స్‌కు చెందిన కచ్చితమైన విధానాల్లో భారతీయులకు సహజసిద్ధమైన సామర్థ్యం ఉండదు అనే ప్రాతిపదికపై ఈ నియామకాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ ఆక్షేపించారు.

విధుల్లో చేరిన తర్వాత, తన నియామకం కేవలం అఫిషియేటింగ్ కావడంతో మూడింట రెండు వంతులు వేతనం సగానికి తగ్గిపోయిందని బోస్ తెలుసుకున్నారు. వేరే మాటల్లో చెప్పాలంటే, సాధారణ వేతనంలో మూడో వంతును మాత్రమే పొందగలరు. ఈ అణచివేతకు తలొగ్గడానికి నిరాకరిస్తూ బోస్ సత్యాగ్రహాన్ని చేపట్టారు. 'మొదటి నుంచి కూడా ఆయన తన విధుల పట్ల అత్యంత స్పష్టతను కలిగి ఉన్నారు. నిర్దేశించిన దాని కన్నా కూడా ఎక్కువ చేస్తూ వచ్చారు. అదే సమయంలో భారతీయ ప్రొఫెసర్ల స్థాయిని పెంచడం కోసం తన వృత్తి గమనమంతటా పూర్తి శక్తియుక్తులను వినియోగించడానికి ఆయన సంకల్పించారు. మునుపెన్నడూ లేని పట్టుదలను అవలంబించారు. తనకు ప్రతి నెలా వేతన రూపంలో వచ్చే చెక్కును ఒక్కనాటికీ తాకరాదని నిశ్చయించుకున్నారు. ఇదే వైఖరిని మూడు సంవత్సరాలపాటు కొనసాగించారు" అని ఆయన జీవిత చరిత్ర రచయిత గెడ్డెస్ తెలిపారు. ఈ దృఢ చిత్తంతో కూడుకున్న అహింసాయుతమైన ప్రతిబంధకానికి బ్రిటిష్ అధికారులు తలొగ్గారు. ఈ వ్యత్యాసాన్ని రద్దు చేయించారు.

అంతేకాకుండా, బ్రిటిష్ విధానాలు ప్రతికూలమైనప్పటికీ ఆయన శాస్త్రీయ పరిశోధన చేపట్టారు. ప్రతికూలతలు ఒక్కనాటికీ ఆయన శాస్త్రీయ ఉత్పాదకతను నిలువరించలేదు. సరి కదా అందుకు బదులుగా ఆయన ప్రతిభను, దృఢ సంకల్పాన్ని రెచ్చగొట్టాయి. 1895లో ఆయన ఒక ప్రతిష్ఠాకరమైన ఆవిష్కారం చేశారు. ఆధునిక సైన్స్ చరిత్రలో తంత్రీ రహిత ప్రసారానికి ఆద్యులుగా నిలిచారు. బోస్ సాధించిన విజయానికి ఆధునిక సైన్సుకు ఆద్యుడు లార్డ్ కెల్విన్ ఆనందంతో పొంగిపోయారు.

భారతదేశ ప్రాచీన వైజ్ఞానిక సంప్రదాయపు ఆధునిక పునరుజ్జీవనానికి అవసరమైన ఇన్‌స్టిట్యూట్ ఫర్ సైన్స్‌ని స్థాపించాలని ఆయన కలలు కన్నారు. శాస్త్రీయ పరిశోధనలతో జ్ఞానాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా తన మాతృభూమికి పూర్వ వైభవం తీసుకురావడం ఆయన దృక్పథం. ఆధునిక సైన్స్ రంగంపై బలమైన ముద్రవేసిన మొదటి శ్వేతజాతీయేతర శాస్త్రవేత్త బోస్ జాతీయవాద స్ఫూర్తితో పురోగమించారు.

మరో పేరొందిన శాస్త్రవేత్త, బోస్‌కు సన్నిహిత మిత్రులు, తన దేశానికి ప్రపంచ మేధో నేతగా కోల్పోయిన హోదాను తిరిగి కట్టబెట్టడానికి సైన్స్ జాతీయవాద సాధనలో మనసు పెట్టినవారు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే. భారతీయుల్లో కొడిగట్టిపోతున్న స్ఫూర్తిని వెలిగించడానికి 'హిస్టరీ ఆఫ్ హిందూ కెమిస్ట్రీ' (History of Hindu Chemistry) అనే పుస్తకాన్ని ఆయన రచించారు. భారత్‌లో తొలినాళ్ల నుంచి రసాయనిక శాస్త్రంలో మరపురాని అభివృద్ధి ఉంది. ఆధునిక కెమిస్ట్రీ అభివృద్ధిలో అది ఎలా తోడ్పాటును అందించినది ఈ పుస్తకం ప్రస్తావించింది. అదే రకమైన ధోరణిలో, స్వయంసమృద్ధి సాధన దిశగా దేశ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పాదుగొల్పడానికి, తొలి సైన్స్ ఆధారిత స్వదేశీ పరిశ్రమ ది బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్స్ (the Bengal Chemical and Pharmaceutical Works)ను 1901లో స్థాపించడంలో ఆయన విజయం సాధించారు. "దేశ మేధోపరమైన (శాస్త్రీయ), పారిశ్రామిక వనరుల సంపూర్ణ అభివృద్ధి లేకుండా రాజకీయ పునరుజ్జీవనము సాధ్యం కాదు" అని ఒకానొక సందర్భంలో ఆయన అన్నారు. దీనికి తోడు, పేలుడు పదార్థాలను తయారు చేయడంలో విప్లవకారులకు సహాయపడ్డారు. దాంతో, బ్రిటిష్ ప్రభుత్వం ఆయన పేరును సాక్షాత్తూ 'శాస్త్రవేత్త ముసుగులో ఉన్న ఒక విప్లవకారుడు' అని నమోదు చేసింది.



ది బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ వర్క్స్ భవనం

డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్, జె.సి.బోస్, పి.సి.రేతో పాటుగా భారతీయ సైన్సుకు చెందిన నక్షత్ర మండలంలో ధ్రువతారల్లాంటి అనేక మంది శాస్త్రవేత్తలు స్వరాజ్య సాధన కోసం సైన్స్ రంగంలో ఒక ఉద్ధృతమైన, సృజనాత్మకమైన పోరాటానికి నాంది పలికారు. అద్భుతమైన వారి సేవలను అంచనా వేయడం అత్యంత కష్టమైన పని. అపరిమితమైన వారి సేవలు స్వతంత్ర భారత్‌లో వారిని అన్నివిధాలుగానూ మహత్తరమైన యుగ నిర్మాతలుగా స్మరించుకుంటారు. సైన్స్ అభివృద్ధి, పురోగతి దిశగా వారు వేసిన పునాదిని జాతి పునరుత్థానం, పునర్ నిర్మాణానికి వినియోగించుకోవాలి.

**అను:** మహేష్ ధూళిపాళ్ల



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తులకు నా హృదయ పూర్వక అశ్రునివాళి...
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు....
బండారి రమేష్
బండారి భరద్వాజ్
అందరి ఆదరాభిమానాలతో 38 సంవత్సరాలుగా షాద్‌నగర్
పట్టణంలో దిగ్విజయంగా నడుస్తున్న సంస్థ
నమ్మకానికి, సమయపాలనకు, మారుపేరుగా...
శ్రీ వాసవి చిట్‌ఫండ్స్ & ఫైనాన్స్
షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా





KAVURI HILLS
FEEL AT HOME
Home away from traffic,
but close to
Nature
LUXURY VILLAS IN 50 ACRES
Forest Nest
www.forestnest.in
దేశ స్వాతంత్ర్యం కోసం
ప్రాణత్యాగం చేసిన దేశభక్తులకు...
నా హృదయ పూర్వక
అశ్రు నివాళి...
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
WHERE LUXURY MEETS NATURE
41,000 sft
Club House
LUXURY VILLAS IN 50 ACRES
41,000 SFT CLUB HOUSE
TUKKUGUDA, SRISAILAM HIGHWAY
91001 60222

# ప్రయోగశాలల్లో జాతీయవాద ప్రతిధ్వనులు

**వలసవాద ప్రభుత్వం నుంచి దారుణ వివక్ష, అణచివేత కొనసాగినప్పటికీ, జాతీయవాద భావాలు ఉన్న శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి తర్వాతి తరం శాస్త్రవేత్తలకు అవసరమైన స్ఫూర్తిని, శాస్త్ర సాంకేతిక రంగంలో మౌలిక సదుపాయాలు కల్పించారు.**

**గత ఐదు వందల ఏళ్ల కాలంలో మనదేశం మీద చివరిగా దండయాత్ర చేసిన విదేశీయులు బ్రిటిషర్లు. అంతకుముందు జరిగిన దాడులతో పోలిస్తే వీరు భిన్నం. తమతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని మనదేశంలోకి తీసుకొచ్చిన వీరు, మనల్ని దోచుకోవడానికి దాన్నే గొప్ప ఉపకరణంగా మలుచుకోవడం గమనార్హం.**




మాలవీయ


పీసీ రాయ్

జేసీ బోస్

మేఘనాథ్

1767లో దేశంలో మొట్టమొదటి సంస్థ సర్వే ఆఫ్ ఇండియాను నెలకొల్పారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వంటి చాలా సంస్థలను దేశంలో తర్వాతి కాలంలో స్థాపించారు. విచిత్రమేమంటే ఇవేవీ పరిశోధనా సంస్థలు కావు. కేవలం సర్వే సంస్థలు! అంటే వీటి ద్వారా దేశంలో ఆయా విభాగాలకు సంబంధించిన సర్వేలను నిర్వహించి సేకరించిన సమాచారం ఆధారంతో యథేచ్ఛగా దోపిడీ కొనసాగించారు. ఇదే సమయంలో భారతీయులపై మానసిక ఆధిపత్యాన్ని సాధించే క్రమంలో, వీరు హేతుబద్ధంగా ఆలోచించ లేరని, శాస్త్రీయతను ఆమోదించరంటూ ప్రచారం చేశారు.

ఈ విషప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు జాతీయవాద శాస్త్రవేత్తలు నడుం బిగించారు. తమ పాశ్చాత్య విద్యా పరిజ్ఞానాన్నే సాధనంగా చేసుకొని, దేశీయ శాస్త్రీయ స్వభావాన్ని అభివృద్ధి చేసేందుకు యత్నించారు. దీనిద్వారా దేశంలోని అన్నివర్గాల ప్రజల్లో, శాస్త్రీయ విజ్ఞానం, అవగాహన పెంపొందించాలన్నది వీరి ప్రధాన లక్ష్యం. స్వాతంత్ర్య పోరాటంలో వీరు శాస్త్రాన్ని ఒక సాధనంగా చేసుకున్నారు. ఆ విధంగా కృషిచేసిన కొందరు శాస్త్రవేత్తల గురించి తెలుసుకుందాం.



**డాక్టర్ రుచిర్ గుప్తా**
**అసోసియేట్ ప్రొఫెసర్, సీఎస్ఈ విభాగం, ఐఐటీ–బెనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి**

ప్రపంచంలోని అతిపురాతన నాగరికతల్లో భారతీయ నాగరికత ఒకటి. ఇన్నివేల సంవత్సరాలు అప్రతిహతంగా ఇది మనుగడ సాగించడానికి ప్రధాన కారణం–ఇందులో నిబిడీకృతమై ఉన్న హేతుబద్ధత, శాస్త్రీయతలే! కానీ బ్రిటిషర్లు భారతీయుల్లో అశాస్త్రీయ, నిర్హేతుకతలే గాఢంగా నాటుకుపోయి ఉన్నాయని ప్రచారం మొదలుపెట్టారు. ఈ వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కోవడం రాజకీయాల వల్ల అయ్యే పనికాదు. దీన్ని నిరోధించి, బ్రిటిష్‌వారి ప్రచారం తప్పని నిరూపించినవారు జాతీయవాద శాస్త్రవేత్తలే.

వీరు పశ్చిమదేశాల వ్యవస్థలకు అనుగుణమైన విద్యను అభ్యసించి, స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత బ్రిటిష్‌వారితో మేధోపరమైన పోరాటాన్ని కొనసాగించారు. ఎవరి నుంచి ఏ విధమైన సహాయం లేకుండా సొంతంగా ప్రయోగశాలలు నిర్మించి, అత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన పరిశోధనలు చేశారు. ఇదే సమయంలో దేశీయ యువ శాస్త్రవేత్తలకు అవసరమైన మార్గదర్శనం చేశారు. అటువంటి యువ శాస్త్రవేత్తల్లో సి.వి. రామన్ ఒకరు. ఆసియా ఖండంలోనే నోబెల్ బహుమతి గెలుచుకున్న చెందిన తొలి భారతీయ శాస్త్రవేత్త. శాస్త్రరంగంలో పెద్దగా నిష్ణాతులు కానివారు కూడా దేశంలో శాస్త్రీయ అభివృద్ధి కోసం కృషి చేశారు. మహేంద్రలాల్ సిర్కార్, సిస్టర్ నివేదిత, పండిట్ మదన్‌మోహన్ మాలవ్యాలు దేశంలో యువ శాస్త్రవేత్తల ఉద్గమానికి మూలస్తంభాలుగా నిలిచారనడంలో అతిశయోక్తిలేదు.

**మహేంద్రలాల్ సర్కార్**

నవంబర్ 2, 1833న మహేంద్రలాల్ సర్కార్,

హౌరా జిల్లాలోని పరిక్‌పుర గ్రామలో జన్మించారు. 1863లో ఆయన కలకత్తా మెడికల్ కళాశాలలో వైద్య విద్యను పూర్తిచేసిన రెండో వ్యక్తి. బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ బెంగాల్ శాఖకు ఆయన అధ్యక్షులుగా పనిచేశారు. మొదట్లో ఆయన హోమియోపతి వైద్యవిధానాన్ని తీవ్రంగా విమర్శించేవారు. అయితే ఒక కేసులో కనిపించిన హోమియోపతి వైద్యం సమర్థ పనితీరు ఆయనకు స్పష్టంగా అవగాహన అయింది. దీంతో ఆయన హోమియోపతి వైద్యం గురించి జాగ్రత్తగా అధ్యయనం చేశారు. దీనిద్వారా హోమియోపతి వైద్యంలోని శాస్త్రీయత, హేతుబద్ధత ఆయనకు అర్థమైంది. తాను అధ్యయనం చేసిన విషయాలను బ్రిటిష్ మెడికల్ కౌన్సిల్ సమావేశం ముందుంచగా, ఆయనకు తీవ్ర వ్యతిరేకత ఎదురవడమే కాదు, కౌన్సిల్‌లో తన పదవిని కోల్పోవాల్సి వచ్చింది.

ఈ పరిణామం తర్వాత భారతీయ శాస్త్ర విజ్ఞానాన్ని వెలుగులోకి తీసుకొని రావాల్సిన ఆవశ్యకతను గుర్తించిన డా॥ సర్కార్, ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ (ఐఏసీఎస్)ను స్థాపించారు. దాదాపు దశాబ్దకాలం జరిపిన నిరంతర కృషి, ప్రయత్నాల నేపథ్యంలో 1876లో దీన్ని నెలకొల్పడం సాధ్యమైంది. ఐఏఈసను స్థాపించింది, ఇందులో సభ్యులుగా వుంటూ దీన్ని నడిపిందీ పూర్తిగా భారతీయులే. భారతీయ శాస్త్రవేత్తలు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు అవసరమైన సహాయసహకారాలను ఇందులోని యువశాస్త్రవేత్తలు అందించేవారు. ఉపన్యాసాలు, ప్రదర్శనల ద్వారా శాస్త్రీయ విజ్ఞానానికి బహుళ ప్రాచుర్యం కల్పించడానికి ఐఏసీఎస్ ఎంతగానో కృషిచేసింది. ఈ సంస్థ సాగించిన నిరంతర కృషికి ఫలితం సి.వి. రామన్ రూపంలో 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ద్వారా లభించింది.

**ఆచార్య ప్రఫుల్ చంద్రరాయ్**

ఆగస్ట్ 2, 1861న ఆచార్య ప్రఫుల్ చంద్రరాయ్, జెస్సోరి జిల్లాకు చెందిన రరూలి–కటిపర గ్రామంలో (ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉంది) జన్మించారు. పూర్తి జాతీయవాది అయిన ఈయన గొప్ప రసాయన శాస్త్రవేత్త. ఆయన ప్రఖ్యాత ఉల్లేఖన 'శాస్త్రం నిరీక్షిస్తుంది, కానీ స్వాతంత్ర్యం నిరీక్షించలేదు'.

స్వాతంత్ర్యంలో ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యాన్ని ఆయన బాగా గుర్తించారు. ఆ రోజుల్లో సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని ఎంతో ముఖ్యమైన రసాయనంగా పరిగణించేవారు. అయితే స్థానిక తయారీదార్లు ఈ ఆమ్లాన్ని వ్యర్థాల నుంచి చాలా తక్కువ మొత్తాల్లోనే ఉత్పత్తి చేయగలుగుతున్నారన్న అంశాన్ని గుర్తించారు. ఈ నేపథ్యంలో సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి బహదూరీ సోదరులకు సహకరించారు. ఐరన్ సల్ఫేట్, ఫాస్ఫేట్, కాల్షియంను తయారు చేయడం మొదలుపెట్టారు.

1901లో బెంగాల్ కెమికల్స్ పేరుతో ఒక ఫార్మాస్యూటికల్ కంపెనీని ప్రారంభించారు. ఇదే దేశంలో తొలి ఔషధాల తయారీ కంపెనీ! తర్వాత ఆయన మన పూర్వ రసాయన శాస్త్రవేత్తల ప్రాముఖ్యతను గుర్తించి, "హిందూ కెమిస్ట్రీ" పేరుతో ఒక పుస్తకాన్ని రచించారు. 1924లో ఇండియన్ కెమికల్ సొసైటీని స్థాపించి భారతీయుల్లో రసాయనశాస్త్ర ప్రాముఖ్యతను ప్రచారం చేశారు. ఈ సొసైటీ "జర్నల్ ఆఫ్ ఇండియన్ కెమికల్ సొసైటీ"ని ప్రారంభించింది. తన మేధస్సుతో వివిధ జర్నల్స్‌లో వ్యాసాలు రాసి ప్రజల్లో చైతన్యం నింపడానికి కృషిచేశారు.



సర్ సి.వి.రామన్

**జగదీష్ చంద్రబోస్**

మనదేశానికి చెందిన అద్భుతమైన శాస్త్రవేత్తల్లో జగదీష్ చంద్రబోస్ ఒకరు. ఆయన భౌతికశాస్త్రం నుంచి వృక్షశాస్త్రం వరకు ఎన్నో ప్రయోగాలు చేశారు. నవంబర్ 30, 1858న మున్షిగంజ్‌లో (నేటి బంగ్లాదేశ్) జన్మించారు. ఆయన కేంబ్రిడ్జి, లండన్ విశ్వవిద్యాలయాల్లో విద్యాభ్యాసాన్ని కొనసాగించి, భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఇంపీరియల్ ఎడ్యుకేషన్ సర్వీస్‌లో చేరాలని భావించినా, భారతీయులు హేతుబద్ధంగా ఆలోచించలేరన్న మిషతో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు అవకాశం ఇవ్వలేదు. దీన్ని నిరసిస్తూ ఆయన సత్యాగ్రహం చేయడమే కాదు మూడేళ్లపాటు ఎటువంటి జీతం తీసుకోకుండా తన బోధనలు కొనసాగించారు. ఎట్టకేలకు ఆయన ఇంపీరియల్ ఎడ్యుకేషన్ సర్వీసులో అవకాశాన్ని పొందారు. సూక్ష్మతరంగాల ప్రసారాన్ని ప్రయోగాత్మకంగా ప్రపంచంలో మొదటిసారి నిరూపించిన శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్. ఇంత గొప్ప ఆవిష్కరణ గుర్తింపునకు నోచుకోలేదు. తర్వాతికాలంలో సుదూరాలకు వైర్‌లెస్–టెలిగ్రాఫ్ సంకేతాలు పంపే విధానాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించిన గుగ్లియల్మో మార్కోనికి నోబెల్ పురస్కారాన్ని అందజేశారు. సెప్టెంబర్ 14, 1912న మిల్లీమీటర్–బ్యాండ్ రేడియోపై బోస్ చేసిన ప్రయోగాన్ని ఐఈఈఈ గుర్తించింది. ఇది ఎలక్ట్రికల్, కంప్యూటర్ ఇంజినీరింగ్ రంగంలో మైలు రాయిగా నిలిచింది.

వృక్షశాస్త్రం, జీవభౌతికశాస్త్రాలలో కూడా కూడా జగదీష్ చంద్రబోస్ ఎన్నో ప్రయోగాలు చేశారు. జ్ఞానస్వేచ్ఛను బోధించే భారతీయ సిద్ధాంతాన్ని ఆయన గట్టిగా విశ్వసించేవారు. తాను కనుగొన్న వాటికి పేటెంట్ హక్కులను ఆయన ఎన్నడూ కోరలేదు. అసలు పేటెంట్ హక్కులను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సైన్స్‌కు మరింత ప్రచారం కల్పించేందుకు ఆయన ఎన్నో సైన్స్ ఫిక్షన్ కథలను రచించారు. 1917లో తన పుట్టినరోజున ఆయన బసు విజ్ఞాన మందిర్ పేరుతో ఒక సంస్థను ప్రారంభించి, ఇందులో సైన్స్‌కు సంబంధించిన వివిధ విభాగాల్లో పరిశోధనలు నిర్వహించేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ సంస్థను ప్రారంభిస్తూ, 'ఇది కేవలం ప్రయోగశాల కాదు, ఒక దేవాలయం. మన ఇంద్రియాలకు అవగాహన అయ్యే రీతిలో ఇక్కడ భౌతిక పరిశోధనల ద్వారా వాస్తవాల ఆవిష్కరణ లేదా కృత్రిమంగా తయారుచేసిన వస్తువుల ద్వారా, ఇంద్రియ గ్రాహ్యకమైన వాస్తవాలను నిరూపించడం జరుగుతుంది. ముప్పయి రెండేళ్ల క్రితం నేను సైన్స్ బోధనను వృత్తిగా స్వీకరించా. భారతీయుల మనసు ప్రాకృతిక అధ్యయనాన్ని పక్కనబెట్టి ఆదిభౌతిక విజ్ఞానంవైపే పరుగు తీస్తుందనేది ఒక అభిప్రాయం. మరి ఈ దిశగా కచ్చితంగా అంచనా వేయడానికి, విచారణ జరపడానికి భారతీయులకు సామర్థ్యమున్నప్పటికీ, ఈ రంగంలో ఉపాధి అవకాశాలు లేవు. అందుకోసం

ప్రయోగశాలలు, నిపుణులైన యంత్రకారులు అందు బాటులో లేరు. ఇది కఠిన వాస్తవం. ఇది పరిస్థితులపై ఫిర్యాదుచేసే తరుణం కాదు. కానీ ఆమోదించడానికి, సంఘర్షించడానికి లేదా ఆధిపత్యం సాధించడానికి తగిన ధైర్యం కావాలి. మనందరం అత్యంత కఠిన సమస్యలను కూడా సరళమైన రీతిలో పరిష్కరించిన జాతికి చెందినవార"మంటూ ముగించారు.

**మేఘనాథ్ షా**

మేఘనాథ్ షా గొప్ప భౌతిక శాస్త్రవేత్త. ఆయన ఢాకాకు సమీపంలోని షొరటోలి గ్రామంలో 1893లో జన్మించారు. కలకత్తా యూనివర్సిటీలో భౌతిశాస్త్ర ఆచార్యునిగా పనిచేశారు. 1927లో రాయల్ సొసైటీకి ఫెలోగా, 1934లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆస్ట్రో ఫిజిక్స్‌లో, నక్షత్రాల వర్ణపటాన్ని వివరించడానికి ఉపయోగపడే ప్రఖ్యాత 'షా సూత్రాన్ని' రూపొందించారు. సాపేక్ష సిద్ధాంతం మీద ఐన్‌స్టీన్, హెర్‌మాన్ మిన్‌కోవిస్కీల పరిశోధనాపత్రాలను సత్యేంద్రనాథ్ బోస్‌తో కలిసి మేఘనాథ్ షా అనువదించారు. అలా అవి భారతీయుల అందుబాటులోకి వచ్చాయి. ఈయన జాతీయవాది మాత్రమేకాదు, రాజకీయ కార్యకలాపాల్లో కూడా పాల్గొన్నారు.

**సి.వి. రామన్**

సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ గొప్ప భౌతిక శాస్త్రవేత్త మాత్రమే కాదు, నోబెల్ బహుమతి పొందిన ఆసియాఖండానికి చెందిన తొలి శాస్త్రవేత్త. డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ ప్రారంభించిన జాతీయవాద సైన్స్ ఉద్యమానికి మొట్టమొదటి ఫలితంగా సి.వి.రామన్‌ను పరిగణిస్తారు. శాస్త్రవిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు డాక్టర్ మహేంద్రాల్ సర్కార్ ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్‌ను (ఐఏసీఎస్) స్థాపించారు.

నవంబర్ 7, 1888న సి.వి.రామన్, తిరుచిరాపల్లిలో జన్మించారు. అప్పట్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే ఇండియన్ ఫైనాన్స్ సర్వీస్‌లో ఫస్ట్ ర్యాంక్ సాధించడం ద్వారా అర్హత పొందారు. తర్వాత కలకత్తాలో అసిస్టెంట్ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. అక్కడ ఆయనకు ఐఏసీఎస్‌తో పరిచయం ఏర్పడటంతో ఖాళీ సమయాల్లో అక్కడ పరిశోధనలు నిర్వహించే వారు. బులిటెన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ పేరుతో ఒక జర్నల్‌ను ఐఏసీఎస్ 1909లో ప్రారంభించింది. ఈ జర్నల్ ప్రారంభం, నిర్వహణలో సీవీ రామన్ కీలకపాత్ర పోషించారు. ఐఏసీఎస్‌లో పనిచేసిన కాలం తన జీవితంలో సువర్ణాధ్యాయమని సి.వి.రామన్ చెబుతుండేవారు. 1934లో ఆయన బెంగళూరులో, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్‌ను స్థాపించి, "ప్రొసీడింగ్స్ ఆఫ్ ది ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్" పేరుతో జర్నల్‌ను నడిపారు. 1943లో ఆయన ట్రావన్‌కోర్ కెమికల్ అండ్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్‌ను కూడా నెలకొల్పారు. 1948లో ఆయన బెంగళూరులో రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పారు. ఇది ప్రాథమిక పరిశోధనలకు ఉద్దేశించినది.

మొత్తమీద చెప్పాలంటే భారతీయ శాస్త్రవేత్తలు జాతీయవాద స్ఫూర్తిని కొనసాగింపజేయడంలో ఎంతో కృషిచేశారని మనకు అర్థమవుతుంది. మనదేశానికి ఒక గుర్తింపు తేవడానికి శాస్త్రవేత్తలు చేసిన అలుపెరుగని కృషి భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తగిన స్థానం పొందలేకపోవడం నిజంగా దురదృష్టమనే చెప్పాలి.

అను: జమలాపురపు విఠల్‌రావు

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

బ్రిటిషర్లు మనదేశంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని (వాళ్లది) ప్రవేశపెట్టింది భారత్‌పై ప్రేమతో కాదు. అక్కడి పరిశ్రమలకు అవసమైన వనరులను దోచుకోవడానికి మాత్రమే!



# 'శాస్త్రీయ' దోపిడీ

'ఇది వ్యాపారం ముసుగులో ఉన్న రాజ్యం' అంటూ ఈస్టిండియా కంపెనీని ఉద్దేశించి వ్యాఖ్యానించాడు ప్రఖ్యాత ఐరిష్ రాజనీతిజ్ఞుడు, ఆర్థికవేత్త, తత్త్వవేత్త ఎడ్మండ్ బర్క్ (1729-1797). ప్లాసీ యుద్ధం (1757)లో ఈస్టిండియా కంపెనీ విజయం సాధించిన కొన్ని దశాబ్దాల తరువాత ఆయన చేసిన వ్యాఖ్య ఇది. భారత్‌లో బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణకు ఈ యుద్ధమే నాంది.

బ్రిటిష్ పాలన ప్రారంభం నుంచి, భారత్‌లో ప్రవేశపెట్టిన ప్రతి నూతన ఆవిష్కరణ ప్రధాన లక్ష్యం స్వప్రయోజనాలు మాత్రమే! అభివృద్ధి పేరుతో వారు మన దేశానికి పరిచయం చేసిన ప్రతి శాస్త్రీయ ఉపకరణాన్ని, దోపిడీకి మాత్రమే ఉపయోగించారు.

ఇంతగా దోపిడీకి గురిచేసినప్పటికీ, వలసపాలన ఎన్నో లాభాలు చేకూర్చిందంటూ స్వాతంత్ర్యానంతరం కూడా కొందరు ఏకరువు పెట్టడమే విషాదం!

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

ప్లాసీ యుద్ధంలో దక్కిన విజయం బ్రిటిష్ వాణిజ్య సంస్థ ఈస్టిండియా కంపెనీ (ఈఐసీ)కి బెంగాల్‌లో 'దివానీ' హక్కులు కల్పించింది. అంటే పన్నులు యథేచ్ఛగా వసూలు చేసుకోవచ్చు. తదనంతరం ఈ సంస్థను నియంత్రిస్తున్న లండన్‌లోని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు క్రమంగా ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి అవసాన దశకు చేరుకున్న మొగల్ సామ్రాజ్య పాలకులకు సమాన స్థాయికి ఎదిగారు.

1757కు ముందు బెంగాల్ ఎప్పుడూ మిగులు తోనే ఉండేది. ముఖ్యంగా దిగుమతుల కంటే ఎగుమతులు ఎక్కువగా జరిగేవి. కానీ 1757-80 మధ్యకాలంలో బెంగాల్ నుంచి 38 మిలియన్ పౌండ్ స్టెర్లింగ్‌ల మేర సంపదను ఇంగ్లండ్‌కు తరలించారు. ఈ మొత్తం అక్కడి పారిశ్రామిక విప్లవాన్ని మరింత ప్రోత్సహించేందుకు, కొత్త యంత్రాలను కనుగొనే పనికి ఖర్చు చేశారు.



గాంధీజీతో సీవీ రామన్

బెంగాల్‌పై ఈస్టిండియా కంపెనీ సాధించిన విజయం రుచి మరిగిన బ్రిటిష్ ప్రభుత్వం, పారిశ్రామిక విప్లవం ఫలితంగా సాధ్యమవుతున్న నూతన శాస్త్రీయ ఆవిష్కరణలను కూడా భారత్‌ను గరిష్ట స్థాయిలో దోచుకోవడానికే ఉపయోగించింది. నిజం చెప్పాలంటే ఈస్టిండియా కంపెనీ భారత్‌లో తన దోపిడీని అప్రతిహతంగా కొనసాగించడానికి ఎంతగానో ఉపకరించినది ఈ ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానమే.

**సంస్థాగత దోపిడీ**

ప్లాసీ యుద్ధం తర్వాత సరిగ్గా దశాబ్దకాలానికి, 1767లో ఈస్టిండియా కంపెనీ సర్వే ఆఫ్ ఇండియాను నెలకొల్పింది. వాళ్ల పరిపాలన సుస్థిరం కావడానికీ, సైనిక విస్తరణకూ, అదే సమయంలో మరింత రెవెన్యూ వసూలుకు భూ- సముద్ర మార్గాల శాస్త్రీయ సర్వే అవసరమైంది. భారత ఉపఖండంలో భౌగోళిక, జనాభాపరమైన సర్వేలు చేపట్టడమే సర్వే ఆఫ్ ఇండియా ఏర్పాటు అసలు ఉద్దేశం. బెంగాల్, బిహార్, ఒరిస్సాల్లో దివానీ హక్కులు పొందిన తర్వాత 1767లో మేజర్ జేమ్స్ రానెల్‌ను బెంగాల్ సర్వేయర్ జనరల్‌గా కంపెనీ నియమించింది.

సర్వే ఆఫ్ ఇండియా భారత ఉపఖండంలో ఏర్పాటైన మొట్టమొదటి బ్రిటిష్ సంస్థ. పాలనా పరమైన హంగూ ఆర్భాటం పైకి ఎంత కనిపించినా, ఈస్టిండియా కంపెనీ ఒక వర్తకసంస్థ కావడం వల్ల అది నెలకొల్పిన సర్వే ఆఫ్ ఇండియాకు సాధికారత మాత్రం లేదు. కాకపోతే భవిష్యత్తులో చోటుచేసుకో బోయే పరిణామాలకు ఇదొక స్పష్టమైన సంకేతంగా నిలిచిందని కచ్చితంగా చెప్పవచ్చు. ముఖ్యంగా దేశంలో మొగల్ పరిపాలన నామావశిష్టంగా మారడం, అయోధ్య, బెంగాల్ వంటి ముఖ్యమైన ప్రావెన్స్‌లు స్వతంత్రం కావడం వంటి పరిణామాల నేపథ్యంలో యావత్తు దేశాన్ని తన నియంత్రణలోకి తీసుకోవాలన్న ఈస్టిండియా కంపెనీ ఉద్దేశాన్ని ఈ సంస్థతో ప్రస్ఫుటమైంది. ఉపఖండంలో రాజకీయ పరిణామాలు దుర్భలస్థితికి చేరుకున్న నేప థ్యంలో, దేశాన్ని శాస్త్రీయమైన రీతిలో ఒక పద్ధతి ప్రకారం కబ్జా చేసుకోవడానికి కంపెనీ నెల కొల్పిన మొట్టమొదటి ధ్వజ స్తంభం- సర్వే ఆఫ్ ఇండియా.

సరికొత్త శాస్త్ర సంబంధ పరికరాలను (సెకండ్ హ్యాండ్‌వి అయినా) దేశంలో ప్రవేశపెట్టిన కాలం కూడా ఇదే. వీటన్నింటిని ఇంగ్లండ్ తన లక్ష్యసాధన కోసం ఉపయోగించింది. నిజానికి 1800లో ఏర్పాటుచేసిన ట్రిగొనామెట్రిక్ సర్వే ఆఫ్ ఇండియాలో ఉపయోగించినవి అన్నీ సెకండ్ హ్యాండ్ పరికరాలే! 1818లో ఆంగ్లో-మరాఠా యుద్ధంలో విజయం సాధించిన తర్వాత సట్లెజ్ నదికి దక్షిణ భాగంలో ఉన్న ప్రాంతం యావత్తూ ఈస్టిండియా కంపెనీ ఆధీనంలోకి వచ్చింది. అప్పుడు ట్రిగొనామెట్రిక్ సర్వే ఆఫ్ ఇండియా పేరును బ్రిటిష్‌వారు గ్రేట్ ట్రిగొనా మెట్రిక్ సర్వే ఆఫ్ ఇండియా (జీటీఎస్)గా పేరు మార్చారు. హిమాలయ పర్వత ప్రాంతాలతో సహా మొత్తం భారత ఉపఖండంలో సర్వే నిర్వహించడమే ఈ పేరు మార్పు వెనుక అసలు ఉద్దేశం. హిమాలయాల్లోని ఖనిజ సంపద బ్రిటిష్‌వారిని ఆకర్షించింది.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా పరిగణించే 'శిఖరం-15' ఎత్తును జీటీఎస్ కచ్చితంగా లెక్కించింది. కానీ ఈ గణన వెనుక ఉన్నది మన దేశానికి చెందిన గొప్ప గణిత శాస్త్రవేత్త రాధానాథ్ సిక్దర్. జీటీఎస్‌లో ఆయన అప్పట్లో 'కంప్యూటర్' ఉద్యోగిగా పనిచేశారు. ఆ శిఖరం ఎత్తును కనుగొన్న రాధానాథ్ సిక్దర్ పేరును పైకి రానీయకుండా, అప్పటి సర్వేయర్ జనరల్ జార్జ్ ఎవరెస్ట్ పేరు మీద ఆ శిఖరానికి 'మౌంట్ ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. ఈయన ఒక్కడే కాదు, ఎన్నో విజయాలు సాధించిన ఎంతోమంది తెలివైన భారతీయ శాస్త్ర వేత్తల పేర్లు బ్రిటిషర్ల వివక్ష కారణంగా వెలుగులోకి రాకుండాపోయాయి.

ఈవిధంగా భారతీయ సంపదను కొల్లగొట్ట డానికి, భారతీయుల మేధస్సును అణగదొక్కి ఆ స్థానంలో తాము కీర్తిప్రతిష్టలు పొందడానికి బ్రిటిషర్లు ఉపయోగించిన ఆయుధం సైన్స్, దానితో పాటు శాస్త్ర ఉపకరణాలు. ఆ విధంగా దేశీయ శాస్త్రీయ పరిజ్ఞానం, భారతీయ శాస్త్రవేత్తల విలువైన ఆవిష్కరణలు అణచివేతకు గురయ్యాయి.

ఇందుకోసం భారతీయ శాస్త్రవేత్తలు, ఇక్కడి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఎప్పటికప్పుడు తక్కువచేసి చూపేవారు. భారతీయ శాస్త్రవేత్తలకు శాస్త్రీయ దృక్పథం లేదంటూ నూరిపోసే వారు. ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న ఈ విషప్రచారం ప్రభావం తర్వాతి దశాబ్దాల్లో స్పష్టంగా కనబడింది.

**రైల్వేల ద్వారా దోపిడీ**

ఏప్రిల్ 16, 1853-ఇది మన దేశంలో సువర్ణాక్షరాలతో లిఖించిన తేదీ. 'బ్రిటిష్ వారి దయవల్ల' మొట్టమొదటి రైలు నడిచింది ఆ రోజునే! బొగ్గు, ఇనుము, పత్తి వంటి ముడిసరుకులను పోర్టులకు, అక్కడి నుంచి ఇంగ్లండ్‌కు సత్వర రవాణాకు దేశంలో రైల్వే వ్యవస్థను నెలకొల్పడం అత్యంత అవసరమని వలస పాలకులు గుర్తించారు. ముఖ్యంగా ఇంగ్లండ్ అభివృద్ధికి దోహదం చేసే పారిశ్రామిక విప్లవానికి అవసరమైన ముడిసరుకు రవాణాకు రైల్వే వ్యవస్థ ఎంతో ఉపకరిస్తుంది. ఈ నేపథ్యంలో సహజవనరులు పుష్కలంగా ఉండే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పోర్టు నగరాలైన కోల్‌కతా, మద్రాస్, బొంబాయిలను కలుపుతూ తొలినాటి రైల్వేలైన్లను నిర్మించారు. మధ్యభారత్‌లో బొగ్గు పుష్కలంగా లభించే షహ్‌దల్ (ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో ఉంది) లేదా ఛోటానాగ్‌పూర్ (ప్రస్తుతం జార్ఖండ్) వంటి ప్రాంతాలు ఇందుకు ఉదాహరణ. వలసవాదుల ప్రయోజనాలకే ప్రాధాన్యం తప్ప, స్థానికుల సదుపాయాల కల్పన అనేది కేవలం అనుషంగికం. ఉదాహరణకు భారతీయులు ప్రయాణించాల్సింది మూడో తరగతి కంపార్ట్ మెంట్లలో మాత్రమే! కలపతో తయారైన ఈ పెట్టెల్లో చెక్క బెంచీలు తప్ప మరే ఇతర సదుపాయాలు ఉండేవికావు.

అసలు నిజం ఇదయితే, బృహత్తర రైల్వే వ్యవస్థ


ఏర్పాటు ఘనత బ్రిటిష్ వారిదేనన్న కథలు ఇప్పటికీ ప్రచారంలో ఉండటం దురదృష్టకరం. భారత్‌లో బ్రిటిష్ వలస పాలనను సమర్థించేవారు, రెండు శతాబ్దాల పాటు దేశాన్ని దోచుకున్న వైనాన్ని ప్రశ్నించకుండా, రైల్వేల వంటి గొప్ప వ్యవస్థలను మన అందుబాటులోకి తెచ్చారంటూ ఆకాశాని కెత్తేయడాన్ని ఏమనాలి?

రైలును కనుగొనడం గొప్ప శాస్త్రీయ ఆవిష్కరణ అనడంలో ఎంతమాత్రం సందేహంలేదు. కానీ మొట్టమొదటగా ఈ సదుపాయాన్ని తన స్వార్థంకోసం పూర్తిగా ఉపయోగించుకున్నది మాత్రం ఈస్టిండియా కంపెనీనే. 1843లో గవర్నర్ జనరల్ లార్డ్ హర్డింజ్, 'రైల్వేలు ప్రభుత్వానికీ, దేశాన్ని సైనిక నియంత్రణలో ఉంచడానికీ ఎంతో ఉపయోగం' అంటూ వాదించడం గమనార్హం.

బ్రిటిష్ మదుపర్లు పెద్దఎత్తున రైల్వేల్లో పెట్టుబడులు పెట్టి కనీవినీ ఎరుగని రీతిలో లాభాలనార్జించారు. ప్రభుత్వ వాటాల్లో పెట్టుబడి పెడితే రెట్టింపు ఆదాయం లభించేలా బ్రిటిష్ ప్రభుత్వం అప్పట్లో మదుపర్లకు హామీ ఇచ్చింది. నిజానికి ఇంత పెద్దమొత్తాలను తిరిగి చెల్లించింది భారతీయుల నుంచి వసూలు చేసిన పన్నుల మొత్తం నుంచి తప్ప, బ్రిటిష్ పన్ను చెల్లింపుదార్లనుంచి కాదు!

20వ శతాబ్దం ఆరంభంలో రైల్వేలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల దగ్గరి నుంచి టీటీఈల వరకు అంతా తెల్లవారే. వీరికి యూరోపియన్ పేస్కేళ్లతో సమానంగా వేతన చెల్లింపులు జరిగాయి.

భారతీయ శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని బ్రిటిషర్లు ఏవిధంగా తొక్కేశారో తెలుసుకోవడానికి ఈ క్రింది ఉదాహరణే గొప్ప రుజువు. బెంగాల్‌లోని జమాల్‌పూర్, రాజ్‌పుతాణాలోని అజ్మీర్‌లలో రైల్వే వర్క్‌షాపులను 1862లో బ్రిటిష్ ప్రభుత్వం నెలకొల్పింది. ఇక్కడ రైళ్ల నిర్వహణ చేపట్టేవారు. వీటిల్లో పనిచేసిన భారతీయ కార్మికులు ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించేవారు. వారి నైపుణ్యం ఏ స్థాయిలో ఉన్నదంటే 1878 నుంచి సొంతంగా రూపకల్పన చేసి లోకోమోటివ్‌లను నిర్మించేవారు. వీరు తయారుచేసిన లోకోమోటివ్‌లు బ్రిటిష్ వారి ప్రమాణాలతో సరితూగడమే కాకుండా తక్కువ ధరకే లభ్యమయ్యేవి.



**దేబాబ్రత్ ఘోష్**
'సైన్స్ ఇండియా' సంపాదకులు

వెంటనే మేల్కొన్న బ్రిటిష్ ప్రభుత్వం 1912లో అక్కడి పార్లమెంట్‌లో ఒక బిల్లును ప్రవేశపెట్టింది. దీని ప్రకారం భారతీయ వర్క్‌షాపులు లోకో మోటివ్‌ల రూపకల్పన, తయారీలను చేపట్టడానికి వీల్లేదు. ఈవిధంగా భారతీయ ప్రతిభను మొగ్గలోనే తుంచి వేసింది. ఫలితంగా 1912 తర్వాత మనదేశంలో ఒక్క లోకోమోటివ్ కూడా తయారుకాలేదు. 1854 నుంచి 1947 మధ్యకాలంలో భారత్‌కు మొత్తం 14వేల లోకోమోటివ్‌లు ఇంగ్లండ్ నుంచి దిగుమతి అయ్యాయి!

**ప్రయోగశాలలు, సంస్థల ఏర్పాటులో మతలబు**

అది 1787వ సంవత్సరం. ఈస్టిండియా కంపెనీ సైన్యాధికారి కల్నల్ రాబర్ట్ కైడ్ కలకత్తా బొటానికల్ గార్డెన్ (ప్రస్తుతం జగదీష్‌చంద్రబోస్ ఇండియన్ బొటానికల్ గార్డెన్)ను నెలకొల్పాడు. ఇది హౌరాకు చెందిన షిబ్‌పూర్‌లో ఉంది. ఈ బొటానికల్ గార్డెన్ ఏర్పాటు వెనుక ఒక స్వార్థపూరిత చరిత్ర దాగి ఉంది. ఈస్టిండియా కంపెనీకి భారతీయ వృక్షశాస్త్రం, వనమూలికలు, వాణిజ్య ప్రయోజనాలు ఉన్న మొక్కలపై ఎటువంటి నమ్మకం లేదు. నౌకలను తయారుచేయడానికి అవసరమైన కలపను ఉత్పత్తిచేసి, దానినుంచి తయారైన నౌకల ద్వారా సరుకులను కలకత్తా నుంచి రవాణా చేయడం వారి ప్రధాన ఉద్దేశంగా ఉండేది. అంతకుముందు నౌకల తయారీకి బర్మా నుంచి టేకును అత్యధిక ధరకు కొనుగోలు చేసేవారు. ఈ ఖర్చును తగ్గించుకోవడం కోసం ఈ గార్డెన్ ఏర్పాటు చేసి, ఇక్కడ టేకు మొక్కల పెంపకాన్ని చేపట్టేవారు. ఇదీ ఈ గార్డెన్ ఏర్పాటు వెనుక ఉన్న అసలు రహస్యం!!



బొటానికల్ గార్డెన్

**భారత్‌ను బలిచేసి...**

వలసవాదం అంటే అర్థం ఆధిపత్యం! భారతీయులపై ఈ ఆధిపత్యాన్ని చెలాయించడానికి ఏ ఒక్క అవకాశాన్ని బ్రిటిషర్లు వదులుకునేవారు కాదు. ఆధునిక ప్రపంచ చరిత్రలో తొలి పారిశ్రామిక దేశంగా ఇంగ్లండ్ గౌరవం దక్కించుకుంది. ఎవరిని తొక్కేయడం ద్వారా అది ఈ ఘనత సాధించింది? భారత్‌లో శాస్త్ర పరిజ్ఞానం, శాస్త్రస్వభావం లేవా?

భారతీయులు పుక్కిటి పురాణాలు, మూఢ నమ్మకాలను విశ్వసిస్తారని బ్రిటిషర్లు ప్రచారం చేశారు. అసలు వారికి హేతుబద్ధ జ్ఞానం లేదని తేల్చేశారు. వలసవాదానికి పూర్వం ఉన్న శాస్త్రీయ పరిజ్ఞానం నమ్మదగింది కాదని పశ్చిమదేశాల శాస్త్రవేత్తల అభిప్రాయం. అందువల్లనే ఏ శాస్త్రీయ సిద్ధాంతాన్నైనా అప్పట్లో పశ్చిమదేశాల శాస్త్రవేత్తలు తాము అనుసరించే పద్ధతుల ప్రకారం పరీక్షించి దాని విశ్వసనీయతను నిర్ధారించేవారు. ఇక భారత మార్కెట్ విషయానికి వస్తే, బ్రిటన్‌లోని పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను సరఫరా చేసేదిగా రూపొందింది. అక్కడి పరిశ్రమల్లో తయారైన వస్తువులను అమ్ముకోవడానికి పెద్ద మార్కెట్‌గా స్థిరపడింది. ఈవిధంగా దోచుకోవడానికి ప్రధాన కేంద్రంగా మారి 'బలైపోయింది'.

**ప్రభావం**

క్రీ.శ.1600లో ఈస్ట్ ఇండియా కంపెనీ స్థాపన జరిగినప్పుడు ఇంగ్లండ్ ఉత్పత్తులు ప్రపంచ జి.డి.పిలో 1.8% మాత్రమే. అదే భారత ఉత్పత్తులు 23%. 1700 సంవత్సరానికి ఇవి 27%కు పెరిగాయి. దాదాపు రెండు శతాబ్దాల తర్వాత అంటే 1940 నాటికి ప్రపంచ జి.డి.పి.లో బ్రిటన్ ఉత్పత్తులు 10%కు చేరుకోగా, భారత్ నిరుపేద 'మూడో ప్రపంచ దేశం' స్థాయికి దిగజారిపోయింది. కరవు, పేదరికం, దిక్కులేని స్థితి నేపథ్యంలో 90% మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువకు చేరిపోయారు. 'శాస్త్రం' భారత్‌ను ఇంతటి దయనీయ స్థితిలోకి నెట్టేసింది. కొన్ని వేల సంవత్సరాల సుసంపన్న నాగరికత కలిగిన మన దేశ వనరులను ఇంగ్లండ్ దోచుకు పోయింది. సాంస్కృతిక సుసంపన్నత, విద్యాపరమైన వారసత్వం, గొప్ప ఆవిష్కరణలు, దేశీయ పరిశ్రమలు (వృత్తులు)... అన్నీ బ్రిటిషర్ల పుణ్యమాని తుడిచి పెట్టుకుపోయి 'అస్థిపంజరం' వంటి నిరుపేద దేశం మిగిలింది.

19వ శతాబ్దపు ప్రారంభంలో మద్రాస్ ప్రెసిడెన్సీ బోర్డ్ ఆఫ్ రెవెన్యూ అధ్యక్షుడిగా పనిచేసిన జాన్ సులైవాన్, 'మనం ఇక్కడి గంగామైదాన ప్రాంతంలోని ఉత్తమ మైనదాన్ని పీల్చి పిప్పిచేసి, లండన్‌లోని థేమ్స్ నగరంలో వదిలేస్తున్నాం' అంటూ వ్యాఖ్యానించడం, నాటి వాస్తవికతకు నిలువుటద్దం పడుతోంది.


**అను: జమలాపురపు విఠల్‌రావు**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్


**వలస పాలనలో అణచివేత సర్వసాధారణం. దీనికి తోడు ఆంగ్లేయుల జాత్యహంకారంతో ఎదురైన వివక్ష ఒకటి. ఆ పరిస్థితుల్లో పాలకుల, పాశ్చాత్య దేశాల నుంచి ఎలాంటి మద్దతు లేకుండానే శాస్త్ర పరిశోధనలు చేపట్టడానికి అవసరమైన స్వదేశీ సంస్థలకు పునాదులు వేయగలిగారు భారతీయ శాస్త్రవేత్తలు. అందులో అద్భుతమైన విజయం సాధించారు.**

ఆంగ్లేయులు క్రీస్తుశకం 1608 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో వ్యాపారులుగా భారత్‌కు వచ్చిన సంగతి జగద్విత౦. వ్యాపార సంబంధాలు ముసుగులో వేళ్ల మీద లెక్కించగలిగేంత మంది ఆంగ్లేయులు తమను తాము సుస్థిరపరుచుకున్నారు. నీతిబాహ్యమైన పద్ధతులు, విధానాలతో భారత్‌లో పలు ప్రాంతాలను ఆక్రమించుకోవడం ప్రారంభించారు. 1757లో బెంగాల్ నవాబ్‌ను ఓడించిన తర్వాత ఈ కంపెనీ భరత భూమికి పాలకురాలిగా తనంతటతానుగా ప్రతిష్టించుకోవడం మొదలుపెట్టింది. తన ఇష్టానుసారంగా వ్యవహరించింది. ఫలితంగా అనిశ్చితి చోటు చేసుకుంది. అది 1857లో సిపాయిల కలహానికి దారి తీసింది. ఈ అనిశ్చితిని పరిష్కరించేందుకు కడకు బ్రిటిష్ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. అప్పటి నుంచి భారత్‌లో రాణి రాజ్యం ఆరంభమైంది. అలా వచ్చిన బ్రిటిషర్లు వారి స్వప్రయోజనాలకు పెద్దపీట వేశారు. భారతీయుల్లో నిర్దేశిత వర్గాలకు చెందినవారిని మంచి చేసుకోవడం ప్రారంభించారు. తమ స్వప్రయోజనాలను మరింత సాకారం చేసుకునేందుకు వేర్వేరు నిబంధనలు, చట్టాల ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పాలనాపరమైన వ్యవహారాలు, పోలీసు విభాగాలు, తదితరాల్లో దిగువ స్థాయిల్లో అలా మంచి చేసుకున్న వారికి ఉద్యోగాలు ఇవ్వసాగారు.

అయితే ఈ ధోరణి ఎంతో కాలం సాగలేదు. పని చేసే పద్ధతులు, విధానాల్లో వారి చర్యలు వారి నిజ స్వరూపాన్ని బైటపెట్టాయి. వాణిజ్యం, విద్య, వ్యాపారం, సైన్సు రంగాల్లో వారి ఆధిపత్య,



**డాక్టర్ అరవింద్ సి రనడే**
సైంటిస్ట్ 'F', విజ్ఞాన్ ప్రసార్, నొయిడా



స్ఫూర్తిప్రదాతలు - స్వామి వివేకానంద, నుస్సేవాంజీ టాటా

వివక్షాపూరితమైన వైఖరి, ఇతరుల పట్ల అవమానకరమైన తీరు అత్యధికంగా ఉండేది. బ్రిటిష్ అణచివేత ఉన్నప్పటికీ దేశంలో సైన్సును విస్తరింప చేయడంలో భారతీయ శాస్త్రవేత్తలు సాగించిన యత్నాలకు సంబంధించి అంతగా వెలుగులోకి రాని వృత్తాంతాల గురించి ఈ కథనం చర్చిస్తున్నది.

**భారతీయులు చవగ్గా లభించే పనివారు**

ఆంగ్లేయులు తీసుకువచ్చిన మ్యాపింగ్ పరికరాలు, దిక్సూచి, ఫైర్-గ్లాస్, బైనాక్యులర్లు, మారణయుధాలు లాంటి సైన్సు ప్రాతిపదికగా రూపుదిద్దుకున్న పరికరాలు భారతీయులను తొలుత ఆకట్టుకున్నాయి. కానీ అదే పరికరాలతో భారతదేశపు సహజ వనరులను వెలికితీసి వాటిని దోచుకుపోవాలనే వారి దుర్బుద్ధి గురించి కొందరు వ్యక్తులకు క్రమక్రమంగా అవగతమైంది. సర్వే ప్రాతిపదికగా వనరుల శాస్త్రీయ వెలికితీతకు బ్రిటిషర్లు పూనుకున్నారు. మన వనరులను వెలికి తీయడానికి అధునాతన ఉపకరణాలను వినియోగించారు. అయితే దారుణమైన ఆ లక్ష్యాలను చేరుకోవడానికి వారికి చవగ్గా దొరికే పనివారి అవసరం ఎంతైనా ఉంది. ఆ క్రమంలో నిశితమైన దృష్టి, సంబంధిత ప్రాంతం తాలూకు భౌగోళిక స్వరూప స్వభావాలపైన, సంబంధిత సైన్సు రంగం పట్ల సంపూర్ణ పరిజ్ఞానం సంతరించుకున్న స్థానికులను బ్రిటిష్ వారు నియమించుకున్నారు. అయితే, అలా నియమితులైన స్థానికులకు ఆంగ్లేయులు ద్వితీయ శ్రేణి పౌరుల హోదాను ఇచ్చారు.

మరింత నైపుణ్యంతో కూడిన సుశిక్షితులైన పనివారలను సిద్ధం చేయడం కోసం కలకత్తా (ఇప్పటి కోల్‌కతా), మద్రాసు (చెన్నయ్), బాంబే (ముంబై)లో కొత్తగా విద్యా సంస్థలు ఆరంభమయ్యాయి. ఈ విద్యా సంస్థల నుంచి వెలుపలకు వచ్చిన యువ శాస్త్రవేత్తలు తమ వాణిని ఒక్కనాటికి వినిపించలేమని, తమను ఎదగనివ్వకుండా బ్రిటిషర్లు నిత్యం తమను అడ్డుకుంటారని అనతికాలంలోనే అవగతం చేసుకున్నారు. దీనికి తోడు, భారతీయులు శాస్త్రీయంగా ఆలోచించలేరు, వారికి తర్కబద్ధమైన ఆలోచన ఉండదు, వర్తమానంలో నెలకొన్న రంగాల్లో వాస్తవికమైన పరిశోధన చేయలేరు అనే మిడిమిడి జ్ఞానపు సంకెళ్లను ఛేదించాలని సైతం యువ శాస్త్రవేత్తలు

# మన నేల + మన మేధ – వలస పాలకుల సాయం = దేశీయ పరిశోధన


ఆకాంక్షించారు. వలసపాలకుల ఆలోచనా ధోరణిపై వారు తిరగబడ్డారు. దాతల మద్దతుతో, పరిమితమైన వనరులతో అత్యంత ప్రతిష్టాకరమైన ప్రయోగాలకి నాంది పలికారు.

**భారతీయ శాస్త్ర పరిశోధక సంస్థల ఆవిర్భావం**

కోల్‌కతాలో ఒకప్పుడు పేరొందిన నీలినేత్రాల అల్లోపతి వైద్యుడు డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ బ్రిటిషర్లకు విరోధిగా ఎలా అవతరించారనేది పేర్కొనదగిన ఘటనల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఈ వృత్తాంతం 1863 నాటిది. అదే సమయంలో ఆయన కలకత్తా మెడికల్ కాలేజీ నుంచి MD ప్రొఫెషనల్ డిగ్రీని అందుకున్నారు. అనతికాలంలోనే అత్యంత విజయవంతమైన మెడికల్ ప్రాక్టిషనర్‌గా పేరు తెచ్చుకున్నారు. బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ బెంగాల్ శాఖకు కార్యదర్శిగా ఎంపికయ్యారు. అల్లోపతి ద్వారా కొన్ని నిర్దేశిత వైద్య చికిత్సలు విజయం కావని 1867 నాటికి ఆయన అవగతం చేసుకున్నారు. అంతే కాకుండా, పాశ్చాత్య ఔషధాలతో అల్లోపతి వైద్య చికిత్సలు సగటు భారతీయుడికి అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. ఆ క్రమంలో, ప్రత్యామ్నాయాల కోసం అన్వేషిస్తుండగా, కోల్‌కతాలో పేరొందిన హోమియోపతి ప్రాక్టిషనర్ డాక్టర్ రాజేంద్రలాల్ దత్ డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్‌కు తారసపడ్డారు. ఆయన తన వృత్తిలో అత్యంత కచ్చితత్వాన్ని పాటించేవారు. వైద్య చికిత్స విధి విధానాల అధ్యయనంలో భాగంగా అన్ని రకాల శాస్త్రీయ సూత్రాలను ఆయన వినియోగించేవారు. నిర్దేశిత వ్యాధిగ్రస్తులకు చికిత్సను అందించడంలో హోమియోపతిని వినియోగించడం ఆరంభించారు. ఇది బ్రిటిష్‌వారికి మింగుడుపడలేదు. వారికి సంబంధించినంత వరకు హోమియోపతికి మద్దతు ఇవ్వడమంటే అది ఆవిర్భవించిన జర్మనీకి మద్దతు ఇవ్వడంతో సమానం. అలా చేయడం వారి విశ్వాసాలకు ఆమోదయోగ్యం కాదు. ఆ క్రమంలో, డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్ ఆంగ్లేయులకు శత్రువుగా మారిపోయారు. ఆయనపై వారు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించారు. బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి పదవి నుంచి వెంటనే తొలగించారు. ఆయన పరిశోధనా పత్రాలను అనేక జర్నల్స్‌లో ప్రచురణకు తిరస్కరించసాగారు. అనేక మార్గాల్లో ఆయన ప్రాక్టీస్‌ను నిలువరించారు.

అటువంటి కఠోరమైన, చట్ట విరుద్ధమైన, వివక్షాపూరిత చర్యలు భారతీయులపై పెను ప్రభావాన్ని చూపాయి. భారతీయ పరిశోధకులు ఆ క్రమంలో ఉత్సాహవంతులైనవారిలో సైన్సు తాలూకు నిజమైన స్ఫూర్తిని పాదుగొల్పడంతో, సైన్సును సమర్థించే మనదైన ఒక వ్యవస్థ ఉండాలనే ఆలోచన పురుడు పోసుకుంది. భారతీయ దాతలు, జాతీయవాదులు, ఇతర మద్దతుదారుల సహాయంతో జనవరి 15, 1876న కోల్‌కతాలో ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ (IACS)ను 61 వేల రూపాయల ప్రాథమిక నిధుల సేకరణతో డాక్టర్ సర్కార్ నెలకొల్పారు. సైన్సులో జాతీయ అంశాలు, వలస ప్రభుత్వం నుంచి స్వయంప్రతిపత్తితో కూడిన దృక్పథం ఈ పరిశోధక సంస్థకు ప్రత్యేకతగా నిలిచింది.

1875లో అసోసియేషన్‌ను ప్రజల్లోకి తీసుకువెళుతున్న సందర్భంగా డాక్టర్ సర్కార్ మాట్లాడుతూ ‘వాస్తవిక పరిశోధన తాలూకు ఆధునికత దృష్ట్యా సైన్సును దాని తాలూకు అన్ని విభాగాల్లోకి చేరవేసేలా భారతీయులను తీర్చిదిద్దడమే అసోసియేషన్ ముఖ్యోద్దేశం, అంతేకాకుండా సైన్సు తాలూకు వేర్వేరు ప్రయోజనాలను కళలకు, జీవన సౌభాగ్యాలకు వర్తింపజేసే దృక్పథాన్ని అసోసియేషన్ కలిగి ఉంది’ అని అన్నారు.



పోషకుడు
రాజ్‌బిహారీ ఘోష్

ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఆస్ట్రానమీ, సిస్టమేటిక్ బోటనీ, సిస్టమేటిక్ జువాలజీ, ఫిజియాలజీ, జియాలజీ అనే ఏడు అగ్రశ్రేణి పాఠ్యాంశాలతో తన కార్యకలాపాలకు IACS అంకురార్పణ చేసింది. డాక్టర్ మహేంద్రలాల్ సర్కార్, ప్రొఫెసర్ లఫోంత్, తారా ప్రసన్న రాయ్, నీల్‌రతన్ సర్కార్, చునిలాల్ బోస్, జేసీ బోస్, అశుతోష్ ముఖర్జీ, పరమ్‌నాథ్ బోస్ వంటి భారతీయ శాస్త్రవేత్తలు, మేధావులు IACS వేదికగా ప్రసంగాలు చేశారు.

సైన్సును విస్తృతం చేయడంలో జాతీయ భావనను నిర్మాణం చేయడమనేది IACSÅకు అత్యంత కీలకమైన తోడ్పాటుగా నిలిచిపోయింది. సర్ సి.వి. రామన్ తన ప్రయోగాలను IACSలో చేపట్టారు. ఆ క్రమంలో సైన్సు రంగంలో ఆసియా ఖండంలో మొట్టమొదటి నోబెల్ పురస్కారాన్ని రామన్ ఎఫెక్ట్‌కుగాను సర్ సి.వి. రామన్ 1930లో అందుకున్నారు. అంతటి ఘనత IACSకు దక్కింది.

**IACS ప్రభావం**

IACS పాత్ర బెంగాల్‌కు మాత్రమే పరిమితమైనప్పటికీ వేర్వేరు సంస్థానాలలోను పరిశోధక సంస్థల ఆవిర్భావానికి అది దోహదం చేసింది. IACS సభ్యుల్లో ఒకరు, నిబద్ధత కలిగిన భూగర్భ శాస్త్రవేత్త పరమ్‌నాథ్ బోస్ ఇండియన్ ఇండస్ట్రియల్ అసోసియేషన్‌ను 1891లో నెలకొల్పారు. దేశీయ ముడి పదార్థాలతో అసోసియేషన్ సభ్యులు ప్రయోగాలు చేశారు. అనంతర కాలంలో, ఇదే పరమ్‌నాథ్ బోస్ ఛోటా నాగపూర్ పీఠభూమిలో ఇనుప ఖనిజం నిల్వల గురించి సర్ జమ్‌షెడ్‌జీ నుస్సెర్వన్‌జీ టాటాకు అవగాహన కలిగించారు. తద్వారా జమ్‌షెడ్‌పూర్‌లో టాటా స్టీల్ కర్మాగారం ఏర్పాటైంది.


1904లో అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ ఎడ్యుకేషన్‌ను (AASIE) జోగేంద్రనాథ్ ఘోష్ నెలకొల్పారు. స్వదేశీ ఉద్యమ సమయంలో భారతీయ విద్యార్థులను విదేశాలకు పంపించడంలో ఈ అసోసియేషన్ ముఖ్య పాత్ర పోషించింది.

బెంగాల్ టెక్నికల్ ఇనిస్టిట్యూట్, బెంగాల్ నేషనల్ కాలేజీ ద్వారా 1906లో ఏర్పాటైన నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫలితంగా ప్రస్తుత జాదవ్‌పూర్ యూనివర్సిటీ, రాజాబజార్ సైన్స్ కాలేజీ ఆవిర్భవించడం గమనార్హం. ఈ పరిశోధక విద్యా సంస్థలన్నీ కూడా బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక మద్దతు తీసుకున్నవి కావు. తారక్‌నాథ్ పాలిత్ లాంటి భారతీయ దాతలు, రాజకీయ నేత, సామాజిక కార్యకర్త సర్ రాస్‌బిహారీ ఘోష్ నుంచి అందుకున్న విరాళాలతో అవి మనుగడ సాగించాయి. వలస పాలకులు వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నప్పటికీ కోల్‌కతాలో అత్యంత అధునాతమైన శాస్త్ర పరిశోధనలను ఈ సంస్థలు చేపట్టాయి.

అలాంటి ప్రయత్నాల్లో భాగంగానే మ్యాథమేటిక్స్‌లో భారతీయ విద్యార్థులకు అవకాశాల కల్పన, తోడ్పాటు దిశగా వ సంవత్సరం సెప్టెంబర్ 6, 1908న కలకత్తా మ్యాథమేటికల్ సొసైటీ ఆవిర్భవించింది. అప్పటి కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సర్ అశుతోష్ ముఖర్జీ నేతృత్వంలో సర్ గురుదాస్ బెనర్జీ, ప్రొఫెసర్ సి.యు. కల్లిస్, ప్రొఫెసర్ గౌరీశంకర్ దే ఉపాధ్యక్షులుగా, ప్రొఫెసర్ ఫణీంద్ర లాల్ గంగూలీ వ్యవస్థాపక కార్యదర్శిగా సొసైటీ భారతీయ శాస్త్ర రంగం మీద తనదైన ముద్రను వేసింది.

ఈ ఉత్తేజకర చారిత్రక ఘటనల మధ్య సర్ జగదీశ్ చంద్రబోస్ వృత్తాంతం కీలకమైనది. బోస్ ఒక అసాధారణమైన భౌతిక శాస్త్రవేత్త, వృక్ష శాస్త్రవేత్త, జీవ శాస్త్రవేత్తగా మాత్రమే కాకుండా తంత్రీ రహితంగా విద్యుదయస్కాంత కిరణ ప్రసారాన్ని ప్రదర్శించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ శాస్త్రవేత్తల సమూహాన్ని ఆకట్టుకున్నారు. అయినప్పటికీ ఆయన సైతం బ్రిటిష్ వారి నుంచి దారుణమైన జాతి వివక్షను చవిచూశారు. ఆయన తాత్కాలిక విద్యా సర్వీసులో నియమితులైనారు. ఐరోపా సంతతికి చెందిన ప్రొఫెసర్లు పొందే వేతనంలో మూడవ వంతును ఆయన అందుకునేవారు. వాస్తవానికి, క్రేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఆయనకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయడానికి సంబంధిత అధికారులు నిరాకరించారు. దాంతో విధిలేని పరిస్థితుల్లో అక్కడ విద్యాసముపార్జన పూర్తి చేసుకోవడం కోసం ఆయన స్వంత ఏర్పాట్లు చేసుకోవాల్సి వచ్చింది.

భారతీయ తాత్విక భావాలను ప్రతిబింబించే వసుధైవ కుటుంబకమ్ స్ఫూర్తిగా బోస్ తన జీవనయానం సాగించారు. అందులో భాగంగా మానవతా దృక్పథంతో తన పరిశోధనను పేటెంట్ చేసుకోలేదు. అత్యంత ప్రతిభాపాటవాలను సంతరించుకున్న శాస్త్రవేత్తగా తనదైన వినూత్నమైన సాంకేతికతలు, పరికరాలతో ఆయన చేసిన ప్రయోగాలు మొక్కలలో జీవం, సున్నితత్వం ఉన్నాయన్న మహోన్నత సత్యాన్ని ఆవిష్కరించాయి. ప్రెసిడెన్సీ కాలేజీలో పదవీ విరమణ చేసిన అనంతరం తాను పొదుపు చేసిన మొత్తంతో 1917లో బోస్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పారు. సైన్సు, జాతి ప్రతిష్ట కోసం ప్రయోగాల సంప్రదాయం కొనసాగడం పట్ల ఆయన సంపూర్ణమైన నిబద్ధతను ప్రదర్శించారు. ఇనిస్టిట్యూట్ ఆరంభ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ “నేను ఈ ఇనిస్టిట్యూట్‌ను కేవలం ఒక ప్రయోగశాలగా కాకుండా ఒక ప్రార్థనా మందిరంగా భావిస్తూ అంకితం చేస్తున్నాను” అని అన్నారు. అనంతర కాలంలో అదే ఇనిస్టిట్యూట్ బోస్ విజ్ఞాన్ మందిర్‌గా నామాంతరం చెందింది.


ప్రొ. పురుషోత్తం అగార్కర్

పుణేలో అనేక విద్యాసంస్థలను స్థాపించడంలో ప్రొఫెసర్ శంకర్ పురుషోత్తం అగార్కర్ పేరెన్నికగన్న వారు. ఆయన ఒక భారతీయ స్వరూప శాస్త్రవేత్త (morphologist). పశ్చిమ కనుమల్లో జీవ వైవిధ్య పరిశోధనలో నిపుణులు. అక్కడే సర్వసాధారణంగా ఆఫ్రికాలో కనిపించే ఫ్రెష్ వాటర్ జెల్లీ ఫిష్‌ను ప్రొఫెసర్ అగార్కర్ కనుగొన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్‌కు కార్యదర్శిగా కూడా ఆయన వ్యవహరించారు. సర్కార్ స్థాపించిన IACS స్ఫూర్తితో పుణేకు చెందిన అనేకమంది భావసారూప్యత కలిగిన విద్యావేత్తలు, శాస్త్రవేత్తలను ఒకచోటుకు తీసుకువచ్చారు. 1946లో పుణేలో మహారాష్ట్ర అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్‌ను నెలకొల్పారు. ఆరంభంలో ఇనిస్టిట్యూట్‌ను నడపడానికి నిధులు ఉండేవి కావు. ఆ కారణంగా అనేక మంది శాస్త్రవేత్తలు ఎలాంటి వేతనం తీసుకోకుండా స్వచ్ఛందంగా పనిచేశారు. ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడం కోసం అగార్కర్ ఆఖరికి తన సహధర్మచారిణి స్వర్ణాభరణాలను సైతం విక్రయించారు. ఆ రోజుల్లో వ్యక్తుల అంకిత భావం, అభిరుచి అంత ఉన్నతంగా ఉండేవి. అనంతరం 1992లో ఆయన జ్ఞాపక చిహ్నంగా ఆ ఇనిస్టిట్యూట్‌కు అగార్కర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అని నామకరణం చేశారు.

బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని విముక్తం చేయడానికి గొప్ప ఉద్యమం జరిగింది. కానీ అందులో సాంకేతిక, శాస్త్ర పరిజ్ఞానాల అవసరం కోణం నుంచి జాతిని జాగృతపరచడమనే ప్రయత్నం వెనుకపడిందనేది సుస్పష్టం. అన్ని స్థాయిల్లోనూ వలస పాలకుల నుంచి భారత్‌కు స్వేచ్ఛను కల్పించడంలో ఏకమైన మన దాతలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నేతలు అందించిన మద్దతుతో భారతీయ శాస్త్రవేత్తల సమూహం మాత్రం శక్తియుక్తులను ప్రదర్శించింది. వలస ప్రభుత్వం మద్దతు లేకుండా, సదరు ప్రభుత్వంతో శత్రుత్వం తెచ్చుకోకుండా చిరకాలం నిలిచిపోయే దేశీయమైన శాస్త్రీయ విద్యా పరిశోధక సంస్థలను సృష్టించడం ఒక సాహసోపేతమైన కృషి.

ఇందుకు ఈ కింద ఉదహరించిన ఘట్టమే నిదర్శనంగా నిలిచిపోతుంది. 1893లో జపాన్ నుంచి షికాగోకు సముద్రయానం చేస్తుండగా, భారత్‌లో ఒక దేశీయమైన పరిజ్ఞానంతో నడిచే సైన్స్ ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పాల్సిందిగా సర్ జంషెడ్‌జీ నుస్సర్వాన్‌జీ టాటాకు స్వామి వివేకానంద సలహా ఇచ్చారు. సైన్సు తాలూకు సహజసిద్ధమైన వృద్ధి విషయానికి వచ్చేసరికి ఆలోచనలు, సాంకేతికతలను ఇతరులతో పంచుకోవడానికి సుతరామూ మనస్కరించని బ్రిటిషర్లకు మాత్రమే పరిమితమైన స్వాభావిక లక్షణాలను ఇది తెలియపరుస్తున్నది. స్వామి వివేకానంద చేసిన సూచన 1908లో సాకారమైంది. జంషెడ్‌జీ టాటా తీసుకున్న చొరవతో, మైసూరు మహారాజా తన హృదయపూర్వక మద్దతుతో బెంగళూరులో దానం చేసిన 350 ఎకరాల భూమిలో అదే సంవత్సరం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఏర్పాటైంది.

చివరగా, కేవలం భారత్‌ను లూటీ చేయడానికి, తద్వారా వారి ఆదాయాన్ని పెంచుకోవడానికి చవగ్గా పనివారలను సృష్టించడమే ఏకైక లక్ష్యంగా బ్రిటిష్ వారు భారత్‌లో సంస్థలను ఆరంభించారని మనం భావించాలి. కనుక, స్వదేశంలో భారతీయులు నెలకొల్పిన సంస్థల్లో అనేకం దేశ ప్రజల్లో స్వదేశీ స్ఫూర్తిని ఇనుమడించడంలో జాతీయతా భావనకు చేరువగా తీసుకురావడంలో నిరుపమానమైన సేవను అందించాయి.

అను: మహేష్ ధూళిపాళ్ల

హరీష్

**ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన జగదీప్ ధన్‌ఖడ్.. విపక్షాల ఉమ్మడి అభ్యర్థి మార్గరెట్ ఆల్వాపై 346 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. ఈ ఎన్నికలోనూ విపక్షానికి చెందిన సుమారు ఇరవైకి పైగా సభ్యులు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి కోలుకోలేని దెబ్బకొట్టారు. ఇటీవల రాష్ట్రపతి ఎన్నికలో విపక్షాల సభ్యులు పెద్దఎత్తున క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. తాజా పరిణామంతో వాటి అనైక్యత మరోసారి స్పష్టమైందని చెప్పాలి.**



# విపక్షాలకు 'ఉప' భంగపాటు

ఆగస్ట్ 6న జరిగిన ఈ ఎన్నికలో మొత్తం 725 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోగా ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు పోలయ్యాయి. మార్గరెట్ ఆల్వాకు 182 మంది సభ్యులు ఓటేశారు. మరో 15 ఓట్లు చెల్లుబాటు కానట్లు అధికారులు వెల్లడించారు. 55 మంది ఎంపీలు ఓటుహక్కు వినియోగించుకోలేదు (టీఎంసీ సహా మరికొన్ని పార్టీల ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనలేదు). ఈ ఎన్నికలో మొత్తం 93 శాతం ఓటింగ్ నమోదైంది.

1997 తర్వాత ఆరు ఉపరాష్ట్రపతి ఎన్నికలు జరగ్గా అత్యధిక మెజారిటీతో గెలిచిన వ్యక్తిగా ధన్‌ఖడ్ నిలిచారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన 71 ఏళ్ల జగదీప్ ధన్‌ఖడ్ భారత 14వఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గానూ పనిచేసిన ఈయన ఇప్పుడు రాజ్యసభ ఛైర్మన్ పదవిలోనూ సత్తా చాటబోతున్నారు.

**రైతు కుటుంబం నుంచి అంచెలంచెలుగా..**

జగదీప్ ధన్‌ఖడ్ స్వస్థలం రాజస్తాన్‌లోని కితానా గ్రామం. మే 18, 1951న గోకుల్‌చంద్, కేసరిదేవి దంపతులకు ఆయన జన్మించారు. వీరిది సామాన్య రైతు కుటుంబం. ధన్‌ఖడ్ ప్రాథమిక విద్యను కితానా గ్రామంలోనే పూర్తిచేశారు. చితోర్ఘర్ సైనిక పాఠశాలలో చదివారు. రాజస్తాన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తిచేశారు. సుదేశ్ ధన్‌ఖడ్‌ను వివాహమాడారు. ఈ దంపతులకు ఓ కుమార్తె ఉన్నారు.

ధన్‌ఖడ్‌కు అనేక రంగాలపై పట్టుంది. రాజకీయాలతో పాటు న్యాయవాదిగా, క్రీడాకారుడిగానూ రాణించారు. సుప్రీంకోర్టు న్యాయవాదిగానూ సేవలందించారు. సట్లెజ్ నదీజలాల వివాదంలో హరియాణా ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించి గుర్తింపు తెచ్చుకున్నారు.

1989-91 మధ్య ఝుంఝున్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి జనతాదళ్ పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికయ్యారు. 1990లో కేంద్రమంత్రిగానూ విశేష సేవలందించారు. 1993-98లో రాజస్తాన్‌లోని కిషన్‌గంజ్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. లోక్‌సభతో పాటు రాజస్తాన్ అసెంబ్లీలో వివిధ కమిటీలో పనిచేశారు. క్రీడల మీద ఉన్న ఆసక్తితో రాజస్తాన్ ఒలింపిక్ అసోసియేషన్, రాజస్తాన్ టెన్నిస్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా పనిచేశారు.

జూలై 20, 2019న కేంద్ర ప్రభుత్వం ధన్‌ఖడ్‌ను బెంగాల్ గవర్నర్‌గా నియమించింది. ఆ రాష్ట్ర గవర్నర్‌గా ఆయన ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నారనే చెప్పాలి. నిరంకుశ మమత బెనర్జీ ప్రభుత్వంతో ఒంటరి పోరాటం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై ఎన్ని ఒత్తిడులు తెచ్చినా రాజ్యాంగ బద్ధంగా తనకు దఖలుపడ్డ అధికారాల మేరకు మమతను దీటుగా ఎదుర్కొన్నారు. ముఖ్యమంత్రి మమత తీసుకుంటున్న అనేక ఏకపక్ష నిర్ణయాలను ఆయన ముక్కుసూటిగా ఖండించారు. గవర్నర్ అంటే రబ్బర్‌స్టాంప్ పదవి కాదని నిరూపించిన ధన్‌ఖడ్ తన పనితీరుతో అనేకమంది ప్రశంసలు అందుకున్నారు.

రాజ్యసభను నడిపించడంలో తెలుగు నేత, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సమర్థతను చాటుకున్నారు. ఆయన స్థానాన్ని ధన్‌ఖడ్ సమర్థవంతంగా భర్తీ చేస్తారని ఎన్డీయే భావిస్తోంది. అందుకే కీలకమైన రాజ్యసభ ఛైర్మన్ పదవిని ఆయనకు కట్టబెట్టింది.

**వెంకయ్యకు వీడ్కోలు**

భారత 13వ ఉపరాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముప్పవరపు వెంకయ్యనాయుడు పదవీ కాలం ఆగస్ట్ 10తో ముగిసింది. ఆగస్ట్ 11, 2017న ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య తనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చాకచక్యంగా రాజ్యసభా సమావేశాలను నిర్వహించి సమర్థతను చాటుకున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పెద్దల సభను నడపడం కత్తిమీద సామే. రాజ్య సభలో సంఖ్యాబలం లేకున్నా.. ఎన్డీయేను పలు కీలక బిల్లుల విషయంలో గట్టెక్కించారు, వెంకయ్య. అటు విపక్షాల అభిమానాన్నీ చూరగొన్నారు.

**సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం..**

బీజేపీలో వెంకయ్యానాయుడుది సుదీర్ఘ ప్రయాణం. 1993 వరకూ రాష్ట్ర రాజకీయాల్లో ఉన్న ఆయన.. తరువాత ఢిల్లీ రాజకీయాల వైపు అడుగులేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా హస్తినా రాజకీయాల్లో అడుగుపెట్టారు. తన వాగ్ధాటి, అంకితభావంతో అధిష్టానానికి, బీజేపీ శ్రేణులకు ఇష్టమైన నాయకుడిగా మారిపోయారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కార్యదర్శి వంటి పదవుల్లో రాణించారు. రాజ్యసభలో విపక్షాలను అడ్డుకట్ట వేయడంలో కీలక పాత్ర పోషించారు.

2002లో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ పనిచేశారు. నాలుగుసార్లు రాజ్యసభకు ఎన్నికైన ఏకైక బీజేపీ నాయకుడిగా ఖ్యాతికెక్కారు. వాజపేయి ప్రభుత్వంలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వర్తించారు. గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహించినప్పుడు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనను ప్రవేశ పెట్టింది వెంకయ్యానాయుడే. పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పేదరిక నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచార శాఖలను నిర్వర్తించి శాఖల్లో పురోగతి సాధించారు.

దేశంలోనే రెండో అత్యున్నత పదవిని అధిష్టించి, ఆ పదవికే వన్నె తెచ్చిన వెంకయ్యానాయుడు తెలుగు వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణం. ★

# ఆజాదీ కా అమృత్ మహోత్సవ్


కాదంబిని

విద్య, వైద్యం, సేవ... ఈ మూడు రంగాల్లోనూ సాటిలేని మేటి కాదంబిని. ఎన్నో అంశాల్లో ప్రథమురాలిగా నిలిచి మొత్తం వనితా లోకానికే ఆదర్శప్రాయమయ్యారు. పేరుకు తగిన తీరులో–మేఘమాలికగా జీవన జైత్రయాత్ర సాగించారు. జాబిలి కాంతులతో వేల జీవితాల్లో వెలుగు జిలుగులు నింపారు. నక్షత్ర తేజంతో శాశ్వత కీర్తి సంపాదించి, తదుపరి తరాలకు మార్గదర్శినిలా శోభించారు. ఆరు పదులకుపైగా వయసులోనే మన నుంచి ఆమె శాశ్వతంగా కనుమరుగైనా, స్థాపించిన విలువలు, చేపట్టిన కార్యక్రమాలు, విస్తృతపరచిన ప్రమాణాలు చాలా గొప్పవి. బెంగాలీ వనిత ఖండాంతర గుర్తింపు సాధించి, అంతర్జాతీయ స్థాయిలో సేవాపతాక ఎగుర వేయడమంటే మాటలా? సంఘ సంస్కర్త కుటుంబంలో ఉదయించారు. ఆ కోవలోనే తానే ఒక సేవావ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎప్పుడూ మొదటగా ఉండాలన్నదే తనదైన ఆశ, అభిమతం. స్వస్థలమైన భాగల్‌పుర్‌లోని చారిత్రకతనే పుణికిపుచ్చుకున్న అతివ. బిహార్‌లోని గంగానదికి తీరప్రాంతంలో ఉంది ఆ ఊరు. కాదంబిని గంగూలీ అస్తమించిన ప్రదేశం కోల్‌కతా. ఇప్పటి పశ్చిమ బెంగాల్‌కు రాజధాని. ఇదీ నదీ (హుగ్లీ) ప్రాంతంలోనిదే. శాస్త్ర కళారంగాల కాణాచి. ప్రాంతీయంగా విలక్షణత. జీవితపరంగానూ అంతే విశిష్టతను సంతరించుకున్న ఆమె – ఇప్పుడే కాదు, ఎప్పుడు తలచుకున్నా తారా దీపమే!

కాదంబిని తండ్రి బ్రజకిశోర్ బసు. ధార్మిక సంస్కరణల కేంద్రమైన బ్రహ్మ సమాజ ప్రముఖులు. అక్కడి నుంచే భావవాహిని ఆమె అంతరంగాన్ని చేరింది. బోధక వృత్తిలోని భావనలు, అనుభవాలను దగ్గరుండి చూశారామె. అదే ప్రాంతంలో (భాగల్‌పుర్) మహిళల సముద్ధరణ కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగించిన తండ్రి నుంచి స్ఫూర్తి పొందారు. కాలక్రమంలో ఆ సమితికి మరింత ప్రాచుర్యం కలిగించి, స్త్రీల తలలో నాలుక అయ్యారు. కాదంబిని ఎందరెందరినో ఆదరిస్తూ, అభిమానిస్తూ సహాయ కారిగా వెలుగుతూ ఒక చక్కని ఒరవడి సృష్టించారు. ఎన్నెన్ని ప్రత్యేకతలు తనవిగా చేసుకున్నారంటే...

- అలనాటి ఆధునిక వైద్యరంగంలో, పాశ్చాత్య చికిత్సరీతిలో మొట్టమొదటి శిక్షిత నిపుణురాలు దక్షిణ ఆసియాలో ఆమె.
- భారత స్వాతంత్ర్య సాధనకు పూర్వం బ్రిటిషర్ల హయాంలో, విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్ష మొట్టమొదటి వరస పట్టభద్రురాలు.
- ప్రథమ శ్రేణి మహిళాభ్యుదయ సంస్థగా జాతీయ స్థాయిలో పేరు గడించిన 'సమితి' ప్రధాన నిర్వాహకురాలు.
- భర్త ద్వారకానాథ గంగూలీ ఆశయాలమేర, కార్యాచరణకు ఉపక్రమించి, ప్రాంతీయ విభాగాల్ని రూపొందించిన తొలి వ్యూహకర్త కూడా.

కోల్‌కతా వర్సిటీ ప్రవేశపరీక్ష రాసినప్పుడు, ఆమెకు 17 ఏళ్లు! అంతకు ముందు చదివింది బెథూన్ విద్యాలయంలో. విశ్వవిద్యాలయం పేరు గల ఆయన పూర్తి పేరు జాన్ ఇలియట్ డ్రింక్ వాటర్ బెథూన్. ఇంగ్లండ్‌లో జన్మించి, కోల్‌కత్తాలో అస్తమించారు. వనితా విద్యను ప్రోత్సహించేందుకు జీవితమంతటినీ అంకితం చేశారు. ఒకప్పటి షిమేల్ స్కూల్ వ్యవస్థాపకులు (అటు తర్వాత అదే బెథూన్ కాలేజీగా వృద్ధి చెందింది). అసాధారణ కళాశాల అది. మొత్తం ఆసియా ఖండంలోనే పేరొందిన పురాతన మహిళా కళాశాల. ఆయన నాటి బ్రిటిష్ ఇండియా రాజధాని నగరమైన కోలకతాలో వనితా విద్యా సంస్థను నిర్మించారు.ఆ బెథూన్ విద్యా నిలయం నుంచే స్ఫూర్తి పొందారు కాదంబిని. కోల్‌కతా వర్సిటీ ప్రవేశ పరీక్ష రాసి ప్రథమత్వాన్ని సొంతం చేసుకున్నారు. అదే నేపథ్యంలో, సరికొత్త కోర్సులు 1883లో ఆరంభమయ్యాయి. అప్పటికి ఆమెకు 22 సంవత్సరాలు. ఈ అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటే, మొదటి పట్టభద్ర అతివగా ఆమె పేరు తొలి వరసనే ఉంటుంది. ఇదంతా జాతీయ స్థాయి ప్రఖ్యాతి.

**సహనశీలి - ప్రతిభాశాలి**

మనకు స్వాతంత్ర్యం రావడానికి దాదాపు

# తొలి... మేటి వైద్యురాలు కాదంబిని

పాతికేళ్ల క్రితమే కాదంబిని కన్నుమూశారు. కానీ ఆమె ఆనాడు నెలకొల్పిన ప్రమాణాల పరంపరలు మటుకు సజీవంగా మనముందున్నాయి. ఎప్పటి 1886? ఇప్పటికి 136 వత్సరాల కిందటి సంగతి. ఆ రోజుల్లోనే వైద్యశాస్త్రంలో డిగ్రీ అందుకున్న మొదటి భారతీయ వనితారత్నంగా ఆమె రికార్డు సృష్టించారు. వెంటనే వృత్తిని చేపట్టి, ఎందరెందరికో వైద్యసేవ లందించిన నిపుణురాలిగా చిరకీర్తి గడించారు. అంతటితో ఆగలేదు, సామాజిక రంగంలో సైతం ముందుండి తానేమిటో చాటి చెప్పారు. 'అక్షరం లోకరక్షక'మని విశ్వసించారు కాబట్టే, అనేకానేక వైద్యసంబంధ రచనలు చేశారు. భారత తొలి డాక్టరుగా (వైద్యురాలు) దీక్షా దక్షతలతో రాణించారు వైద్యవిద్యను విజయవంతంగా పూర్తి చేయడంలో, అదే వృత్తిలో సహన సామర్థ్యాలు కనబరచడంలోనూ దిట్ట. అందుకే అపార కృతజ్ఞతాభావంతోసామాజిక మాధ్యమాలు నిరుడు ఆమె 160వ జయంతి ఉత్సవ వేళ ప్రత్యేక రూపచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశాయి. కోల్‌కతా వైద్యకళాశాలతోపాటు, ఆస్పత్రి ప్రధాన భవనం దగ్గర ఆమె భారీ వర్ణచిత్రాన్ని ప్రదర్శించాయి. ముదితల స్వేచ్ఛాసాధనకు అహరహం పరిశ్రమించిన ఆ స్ఫూర్తి ప్రదాతను ఉద్యమశీలిగా ప్రస్తుతించాయి.

ఇప్పుడైతే స్థితిగతులు వేరు కానీ, అప్పట్లో కాదంబిని ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నారో లెక్కే లేదు. ఇంటి నుంచి బయటికొచ్చి, బాగా చదువుకుని, వైద్య సేవా సహాయాలు అందిస్తున్న ఆమెను కొందరు సూటిపోటి మాటలన్నారు. విమోచనోద్యమాన్ని నిర్వర్తిస్తున్న ఆమెను నానారకాల అవమానాలపాలు చేశారు. నిరుత్సాహపరిచారు. అయినా ఆమె తగ్గిందే లేదు.

తను ఏం కావాలనుకున్నారో అదే అయ్యారు. సంఘానికి చెప్పాలనుకున్నది చెప్పారు. అనుకున్న కార్యాలు నెరవేర్చి డాక్టర్ కాదంబినిగా తనను తాను నిరూపించుకున్నారు. ఎంతైనా మేఘమాలిక కదా; వర్షించాలనుకుంటే, వ్యాధిగ్రస్తుల బాధల్ని ఆసాంతం తుడిచిపెట్టాలని నడుం కట్టుకుంటే, ఎవరు ఆపగలరు?

**అన్నీ సహించి, ఎన్నో భరించి....**


వైద్యకళాశాల (కోల్‌కతా)లో 23 ఏళ్ళకే ప్రథమ మహిళగా ప్రవేశం పొందారన్నా, స్కాట్లాండ్ వంటి విదేశీ ప్రాంతాల్లో సమగ్ర శిక్షణ అందుకున్నారన్నా అంతా కాదంబిని ఘనతర ప్రతిభ. ఆనాటి భారత జాతీయ కాంగ్రెసు సమావేశాల్లో మొట్టమొదటిగా ప్రసంగించిన వనిత కూడా ఆమే. తన 37 ఏళ్ళ ప్రాయంలో భర్తను కోల్పోయారు. పరిస్థితులను అధిగమించి, కష్టనష్టాలను భరించి, ఒంటరి ప్రయాణమే సాగించారామె. కలతలకు కుంగిపోలేదు. ఇతరుల దూషణలకు జంకనూ లేదు. తాను అనుకున్న దారిలోనే, భావించిన రీతిలోనే ముందడుగు వేసి, అందరితోనూ శభాష్ అనిపించుకున్నారు. కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రచార సాధనాలే ప్రాథమిక బాధ్యతలు విస్మరించి వ్యవహరించాయి. వాస్తవాలు తెలుసుకోకుండా, నిర్ధారణ చేసుకోకుండా అవాకులూ, చవాకులూ రాశాయి. ఎంతమంది ఎంతగా వెనక్కి లాగినా, ఆమె అడుగు మాత్రం ముందుకే! అంతటి ధీరత్వం కలిగిన సాహసికురాలు కనుకే, సకల సమాజానికీ వేగుచుక్కగా మారారు. సంగతీ సందర్భాలు తెలుసుకోకుండా ఇష్టానుసారం చెడు రాతలు రాసిన పత్రిక నిర్వాహకుడికి చివరికి కారాగారశిక్ష పడింది.

కాదంబిని బోస్, గంగూలీ జీవితచరిత్ర ఆధారంగా బెంగాలీ చిన్ని తెర ప్రత్యేక ధారావాహిక ప్రసారం చేసింది. రెండేళ్ళ నాడు ప్రారంభమైన ఆ సీరియల్ అపార ప్రేక్షకాదరణ పొందింది. ఒకప్పుడు విమర్శలొచ్చాయని వెరిచి ఉండే, అంతటితోనే తన కృషి ఆపేసి ఉంటే, ఆ లేడీ డాక్టర్ వైనం వేరుగా ఉండేది. కానీ అక్కడున్నది కాదంబిని! నడవటం, నడిపించటం బాగా తెలిసి ఉన్న ఆ నిపుణురాలు సేవామార్గంలోనే ధీమాగా నడిచారు. తన వెంట మరెందరినో నడిపించి యశస్వినిగా నిలిచి గెలిచారు.

**సామాజిక సేవావాహిని**

వ్యక్తి, వృత్తిగత జీవితాల్లో కాదంబిని శిఖర సమానురాలు. కుటుంబ బాధ్యతలు, సామాజిక విధులు రెండింటినీ సమన్వయం చేసుకుని జయప్రదం కాగలిగారు. ఆమె సంతానంలో ఒకరు (జ్యోతిర్మయి) భారత స్వాతంత్ర్య ఉద్యమ కారిణి, మరొకరు (ప్రభాత్‌చంద్ర) పాత్రికేయులు. విజయానికి మారుపేరుగా రూపొందిన కాదంబినిని అమెరికన్ చరిత్రకారుడు డేవిడ్ కాఫ్ 'విమోచనోద్యమ సేనాని'గా ప్రశంసించారు. అలా విదేశీయుల కితాబులను సైతం అందుకున్న ఆమె, తనను తాను సామాజిక సేవకురాలిగానే ప్రస్తావించుకున్నారు.

భూషణలకు పొంగలేదు, దూషణలకు కుంగలేదు. తిరస్కారాలు ఎదురైనా ఏనాడూ తన మార్గం వీడలేదు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో ఒక స్త్రీగా ఆమె చదువుకుని, వైద్యవృత్తి చేపట్టి, ఊరూవాడా సేవలందించారంటే... చేతులు జోడించి నమస్కరించకుండా ఉండగలమా? ఆ ప్రశాంత వదనం, సంభాషణ నైపుణ్యం ఎవరినైనా ఇట్టే ఆకట్టుకుని అనంత గౌరవాదరాలు సంతరించిపెట్టేవి. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు కొనసాగుతున్న ఈ తరుణంలో డాక్టర్ కాదంబిని స్మరణం ప్రతి ఒక్కరి కర్తవ్యం. మనందరికీ ఎంతైనా సగర్వ కారణం. వైద్యవృత్తి అత్యంత పవిత్రం. తొలి వైద్యురాలిగా ఆమె నిర్వహించిన పాత్ర నిస్సందేహంగా చరిత్రాత్మకం. మహిళా లోక కీర్తి కిరీటం కాదంబినీ బోస్ గంగూలీ. ★



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

పని నుంచి తిరిగి వస్తుంటే అన్నాడు గారంగి లింగాలు, 'రామన్న! చాలా కతలు చెప్పావు. మొట్టాడం వీరయ్య దొర గురించి చెప్పలేదేం?' అంత శ్రమ చేసి వస్తున్నా, డస్సిపోయి ఉన్నా కూడా కత కోసం లింగాలు అడగడం రామన్న కళ్లలో నీళ్లు తెప్పించింది. 'ఆయన కత ఎందుకు వదిలేస్తాను. అంతా సొంతూళ్లకి వెళ్లే యావలో ఉన్నారు! వినాలని ఉండాలి కదా!' అన్నాడు రామన్న. 'అబ్బే, అలా అనుకోవద్దు. ఇంక మిగిలింది ఈ ఒక్కరాత్రే! ఆ కత కూడా చెప్పు. అంతా వస్తాం.' హామీ ఇచ్చాడు లింగాలు. అన్నం తిన్న తరువాత అంతా అక్కడికి చేరుకున్నారు. రోజూ వచ్చే వాళ్ల కంటే ఇద్దరో ముగ్గురో ఎక్కువే కనిపించారు. నలుగురో ఐదుగురో ఆడవాళ్లు కూడా వచ్చారు. నెగళ్లు రాజుకొంటున్నాయి. చివరిరోజని కొంచెం జాగు చేశారు, వెలిగించడం. చలికి చివరి రోజేమిటి? అంతకంతకీ తన ఉనికిని చాటడడం మొదలెట్టింది. కట్టెలలో నిప్పు పడింది. పొగ గాలివాటుగా పోతోంది. బాగా అలసి పోయి ఉన్నాడు రామన్న. కాళ్లు గుంజుతున్నాయి. కళ్లు లోతుకుపోయాయి. సలుపుతున్న చేతి వేళ్లని సుతారంగా ఒత్తుకుంటున్నాడు. నూతిలో నుంచి వస్తున్నట్టున్నాయి మాటలు. 'గూడెం పాతవీధి ముఠాకీ తెల్లోళ్ల పోలీసోళ్లకీ ఎప్పుడూ చుక్కెదురే. అసలు తలొంచలేదు. ఈ కొండలకే గుండెకాయ గూడెం ముఠా. ముఠాదారులని కోతుల్లా ఆడించాలని చూసిన తెల్లతోలంటే మొదటి నుంచి చీదరించుకుంటున్న ముఠా ఇదే. తగ్గి వీరయ్యదొర గురించి చెప్పుకున్నాం. ఆ తర్వాత వచ్చాడు మొట్టాడం శొబిలం దొర. ఆయనా తెల్లోళ్ల మీద కత్తి కట్టాడు. ముఠాదారు పదవిలో ఉన్నోళ్లు తిరుగుబాటుదారులకీ, పితూరీదారులకీ ఆసరా ఇవ్వకూడదని అదే పనిగా చాటించేది సర్కారు. ఆ ఆజ్ఞను ధిక్కరించాడు గొబిలం. ఆయన కాలంలోను ఒక తిరుగుబాటు జరిగింది. ఆ తిరుగుబాటులో ఉన్నోళ్లని ఈయనే ఓ కాపు కాశాడు. సాకు కోసం చూస్తున్న పోలీసోళ్లు గొబిలం దొరని అరెస్టు చేసి వాల్తేరు జైలుకు పంపించారు. ఈ మధ్యలో ఇంకొకటి జరిగింది. శివసారుల తిరుగుబాటుకు ఆసరా ఇచ్చినందుకు లంబసింగి ముఠాదారుడిని మన్యం నుంచి వెలేసింది సర్కారు. అప్పుడే చంద్రయ్య పితూరీలో పన్డేసిన ఒకాయన లంబసింగి ముఠాదారుకి పితూరీ ఎలా లేవదీయాలో చెప్పాడు. లంబసింగి ముఠాదారు రెండు వందల మందిని కలుపుకున్నాడు. నేరుగా పోయి కృష్ణదేవిపేట పోలీస్టేషన్ కొట్టేశాడు. కకావికలైపోయారు పోలీసోళ్లు. తరిమి తరిమి కొట్టి ఐదుగురు కానిస్టేబుళ్లను చంపేసింది ఆ దండు. ఆయుధాలు, మందుగుండు దోచుకుని స్టేషన్‌ని తగులబెట్టారు. అక్కడ నుంచి వాళ్లెవరూ మళ్లీ కనిపించలేదు. నెలరోజులైనా ఎవరి ఆచూకీ దొరకలేదు. అంతా కొండలలో దాగారు. మళ్లీ శాపం. హఠాత్తుగా పితూరీ నాయకుడు చచ్చిపోయాడు. ఇంకో ముఠాదారు పితూరీదారులందరి ఆచూకీ పోలీసులకి చెప్పేశాడు. ఆ పితూరీ అలా చల్లారి పోయింది. మళ్లీ గూడెం పాతవీధి ముఠా దగ్గరకి వద్దాం. అసలే తెలోళ్లంటే అసహ్యించుకునే ఆ ముఠాలో తిరుగుబాటు రాకుండా గొబిలం దొరని పోలీసులు పట్టుకుపోయిన తర్వాత ఆయన కొడుకు, చిన్నోడు, అతడినే ముఠాదారుని చేశారు. ఆయనే మొట్టాడం వీరయ్యదొర. తండ్రిని బంధించి, కొడుకును గద్దెనెక్కించే కుతంత్రం నడుపుతూ ఉంటారు తెల్లోళ్లు. ఎందుకు? తిరుగుబాటు రాకుండా. ఇక్కడ కూడా అదే వరస. కానీ పులి కడుపున పులే పుడతదన్న నిజాన్ని చాటినోడు వీరయ్య దొర. ఊహ తెలిసిన తరువాత మొట్టాడం వీరయ్య దొర కూడా అయ్యబాటలో ప్రయాణం కట్టాడు. ముఠాదారులు తిరుగుబాట్లకు ఆసరాగా ఉండకుండా, పితూరీలలోకిపోకుండా ఆయుధాలన్నీ తీసేసుకున్నారు పోలీసులు. అంతేనా, ఆ పేరుతో ముఠాదారుల వంశపారంపర్యపు హక్కులో కూడా జోక్యం మొదలైంది. ముఠాలని వాళ్ల చేతుల్లో పెట్టుకుని, పదవుల్లోంచి గెంటేసిన ముఠాదారులకి సంవత్సరానికి ఇంత అని భరణం ఇవ్వడం మొదలైంది. అది కూడా ఎక్కువకాలం ఇవ్వలేదు. ముఠాదారుల కాడ చిల్లిగవ్వ లేకుండా అయిపోయింది. అందుకే గోదారి లోయలో లాగరాయి దగ్గరే పోలీసుల మీద, అటవీ అధికారుల మీద మళ్లీ తిరుగుబాట్లు మొదలైనాయి. ఈ తిరుగుబాటుదార్లకి వీరయ్యదొర ఆసరాగా ఉన్నాడని బయట పడిపోయింది. వీరయ్య దొరని కూడా పదవి నుంచి తీసేశారు. విజయనగరం తీసుకుపోయి బంధిం





18

# లంబసింగి రోడ్లు

డా॥ గోపరాజు నారాయణరావు

చారు. విజయనగరంనుంచి తప్పించుకుని మన్యంలో కుటుంబం దగ్గరకు వచ్చాడు. మళ్లీ అరెస్టు చేసి, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్లో పెట్టారు. ఇప్పుడు అక్కడే ఉన్నాడాయన. అసలే ముదిమి. ఎన్ని బాధలు పడతన్నాడో అక్కడ! వీరయ్య దొరగార్ని విజీనగరం పంపేసినా లాగరాయి కాడ గొడవలు ఆగలేదు. లాగరాయి–కొండపల్లి దగ్గర వేరే వాళ్లు కూడా పితూరీలు లేవదీశారు. అక్కడ కూడా పోలీసులు, అటవీ అధికారుల బాధలు ఎక్కువైపోయాయి. ఏ తిరుగుబాటు చూడండి! పోలీసుల మీద కడుపు మంటతోనే. పోలీసోళ్లు పెట్టే బాధల గురించి ఎవరికి చెప్పాలి? ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి. ఇంక చేసేదేముంది? కొందరు కోయలు, ఓజులు (కమ్మరులు) ఆయుధాలు పట్టుకుని దాడులు మొదలుపెట్టారు. వీళ్లందరూ కొండపల్లి, లాగరాయి ప్రాంతాల వాళ్లే. వీళ్లు కూడా పోలీస్‌స్టేషన్లు కొట్టాలనే చూసేవారు. సంవత్సరంపాటు ఆ చుట్టుపక్కల ఎక్కడో ఒకచోట పోలీస్‌స్టేషన్లు తగలబడుతూనే ఉన్నాయి. చివరికి పోలీసులు వీళ్లని ఉత్తరానికి తరిమివేశారు. ఇంక మిగిలినోడు గరిమల్ల మంగడు. ఈయన కృష్ణదేవిపేటలో గొడవలు లేవదీశాడు. మూడు పంటలకి ముందే, గుర్తు లేదా! లాగరాయి అల్లర్లను చూసి మంగడు పితూరీ లేవదీశాడు. ఎక్కువకాలం నడవలేదు. పోలీసులు కృష్ణదేవిపేటలోనే మంగణ్ణి పట్టుకుని కాల్చేశారు.' అంటూ ముగించాడు రామన్న. రెండు నిమిషాల మౌనం. 'ఈ కతలన్నీ మాకు ఎందుకు చెప్పావ్!' దాదాపు ఏడుస్తూ అడిగాడు లింగాలు. వాళ్లందరి వీరత్వం తలుచుకుంటూ, ఇప్పుడు కొండవాళ్ల దైన్యాన్ని ప్రత్యక్షంగా చూస్తుంటే దుఃఖం తన్నుకొస్తోంది. 'ఆ కత ఇప్పుడు నా కోసం మళ్లీ జరగదు. నేను ఆ కతలోకి వెళ్లలేను. ఎందుకు మరి!' మళ్లీ అతడే అన్నాడు.

జవాబిచ్చాడు రామన్న. 'ఇలాంటి దుఃఖం మన గుండెల్లో కొండగాలిలా వీస్తూనే ఉండాలనే చెప్పాను. కలవర పెట్టాలనే చెప్పాను.' మళ్లీ తనే తాపీగా అన్నాడు. 'ఆ కతలు చెప్పుకుంటే పెతర్లు (పూర్వీకుల ఆత్మలు) ఇక్కడే తిరుగుతాయి. పెతర్ల గురించి చెప్పుకుంటే నెత్తురు ఉప్పొంగుతాది. ఉప్పొంగాలి. పెతర్ల గురించి మరిచిపోతే, నెత్తురు ఉప్పొంగడం మరిచిపోతే బానిసల్లా బతకడానికి అలవాటు పడిపోతాం!' నెగళ్లు నిశ్చలంగా మండుతున్నాయి.

* * *

'మూగయ్యా! పేనం బాగా లేదంటన్నావ్, నిన్నటి నుంచి! ఇంకా పడుకోలేదేం! అన్నట్టు కిష్టయ్య గొంగడి ఇస్తాడని చెప్పావ్. తెచ్చుకోలేదా? మళ్లీ ఆ గోనె గుడ్డలే కప్పుకున్నావేం? ఈ రోజైనా ముసుగెట్టి హాయిగా పడుకో!' అన్నాడు, కంటందొర, గుక్క తిప్పుకోకుండా. రామన్న కథ విని ఎవరికి వారు వెళ్లిపోయారు. మూగయ్య ఒక్కడే ఆ నెగడు దగ్గర మిగిలాడు. అన్ని నెగళ్లు చురచుర మండుతున్నాయి. మూగయ్య కూర్చున్న చోటికే వచ్చాడు శనోరం ఊరు యువకుడు, కంటందొర.

రాత్రికి కాపలా. రేపు ఉదయం బియ్యం, కూలి డబ్బులు తీసుకుని సొంతూళ్లకి వెళ్లిపోతామన్న సంగతి అక్కడున్న చాలా మందికి ఆనందాన్నిస్తోంది. మూగయ్య మాత్రం దిగాలుగానే ఉన్నాడు. 'ఇప్పటి నుంచీ దిగులెందుకు మూగయ్యా! డబ్బులు, బియ్యం వచ్చినన్ని వస్తాయి. లేకపోతే లేదు. మనకి అలవాటే కదా! మాట్లాడవేం! కిష్టయ్య ఇచ్చాడా? లేదా?' అన్నాడు జాలిగా. ఏమీ మాట్లాడకుండా ఆ మంటకేసే చూస్తూ రెండు చేతులూ చలి కాచుకుంటు న్నాడు మూగయ్య. 'ఏంటి మాట్లాడవు? ఇచ్చాడా లేదా గొంగడి!' 'ఇచ్చాడ్రా!' మౌనం వీడి, నిమిషం తరువాత అన్నాడు మూగయ్య, బాగా జలుబు చేసిన గొంతుతో, 'మరి కప్పుకో. ఇన్ని రోజులు చలితో ఎంత బాధపడ్డావో నాకు తెలుసు. మరి కప్పుకో' అన్నాడు కంటం. ఒక వెర్రి నవ్వు నవ్వి 'నేను కప్పుకునే ఉన్నాన్రా!' అన్నాడు మూగయ్య. 'మరి కంపు కొడతన్న ఈ గోనెగుడ్డలెందుకు పైన?' అంటూ దగ్గరగా వచ్చి లాగాడు కంటందొర. ఆ రెండు నేల మీద పడిపోయాయి. నిజమే! భుజం నిండా ఉంది గొంగడి. దాన్ని చూసి విస్తుపోయాడు కంటందొర. ఎక్కడ చూసినా తాటికాయలంత రంధ్రాలు. మొత్తం కొట్టేశాయి ఎలుకలు.

మూగయ్య ముఖం చూడ్డానికి ధైర్యం చాల్లేదు కంటం దొరకి. కిందకి వంగాడు మూగయ్య గోనె గుడ్డల కోసం. అతడి కళ్ల నుంచి రెండు కన్నీటి బొట్లు తళుక్కుమంటూ రాలిపడడం ఆ నెగడు వెలుగులో కనిపించింది.

* * *

'ఆ డబ్బులు ఇస్తాడంటావా?'

గూడులోనే చాప మీద పడుకుని ఉన్నాడు ఆమె మొగుడు పిట్టల చిన్నయ్య. అతడి పక్కనే కూర్చుని ఉంది అతడి భార్య కొండమ్మ. కళ్లు ఒక్కసారి తెరిచి, గూడు ఎదురుగా ఉన్న చురచుర మండుతున్న నెగడు కేసి చూసి, మళ్లీ మత్తుగా మూసుకుంటూ అన్నాడు

'దేవుడికి తెలియాలి.' రోడ్డు పని మొదలవుతోందంటే ఎంత దిగులో, ముగుస్తున్నదన్నా అంతే దిగులు. ఆ దిగులు వెనుక ఎన్నో అనుభవాలు మరి! చింతపల్లి రోడ్డు పని పూర్తయ్యాక రాజుపాకలులో ఎదురైన అనుభవం ఇప్పటికీ కొండమ్మ కళ్ల ముందు కదులుతూనే ఉంది. కొన్ని నెలలు అవుతున్నా, నిన్న మొన్నే జరిగినట్టుంది. రాళ్లపాలెం నుంచి వెళ్లి ఆరు వారాల పాటు పనిచేశారు మొగుడు పెళ్లాం కూడా. మూడేసి వారాల వంతున రెండుసార్లు వచ్చారు. అక్కడి రోడ్డు పనికి వచ్చిన దాదాపు అందరూ అంతే. నడి వేసవిలో పని. అయినా చేశారు. కొండమ్మకు కూలి మాత్రం దక్కలేదు. సరికదా, దొంగతనం అంటగట్టాడు సంతానం. అక్కడనే ఏమిటి, రోడ్డు పని జరిగిన ప్రతిచోటా ఇదే తంతు. ఒకసారి కొండమ్మ, ఇంకోసారి రాజమ్మ, కాకపోతే చింతమ్మ, రంపులమ్మ.. ఆ పని పూర్తి కాలేదనీ, ఈ పనిలో లోపం ఉందనీ పూటన్నర పాటు అదనంగా ఉంచే శాడు బాస్టియన్ అప్పుడు. చివరికి వదిలి పెట్టాడు. ఇలాగే, నెగళ్లు వేసుకుని ఉన్నారు అక్కడ. ఆ రాత్రి హాయిగా తిని పడుకుని పొద్దుటే వచ్చేయ్యమన్నాడు మేస్త్రీ రామమూర్తి మునసబు ఇంటికి.

బాస్టియన్ నులక మంచం మీద కూర్చున్నాడు. సంతానం పిళ్లై మస్తర్లు పట్టుకుని అరుగు మీద కూర్చు న్నాడు. గిరిజనులంతా మునసబు ఇంటి ముందు ఖాళీ స్థలంలో గొంతుక్కూర్చుని ఉన్నారు. దాదాపు నూట యాభయ్ మంది. కొద్దిసేపు లెక్కలు చూడడం, మధ్యలో లేచి వెళ్లి బాస్టియన్ చెవిలో ఏదో ఊదడం. అలా నాలుగుసార్లు అయ్యాక అప్పుడు పిలవడం మొదలుపెట్టాడు పేర్లు. "గారంగి లింగాలు' నెమ్మదిగా చదివాడు. 'గారంగి లింగాలు' కోర్టులో అమీనాలా గట్టిగా అరిచాడు అక్కడ మేస్త్రీ రామ మూర్తి. లింగాలు అన్ని రోజులూ రాళ్లు మోసే పనే చేశాడు. తవ్విన మార్గంలో బయటపడిన రకరకాల పరిమాణంలో రాళ్లని తట్టల్లో పట్టుకెళ్లి ఎక్కడో పోసి రావడం. 'లింగాలు! నీకు పని అబ్బలేదురా! నీ మొత్తం కూలీ నాలుగు రూపాయలు. నీకు నాలుగు కుంచాల బియ్యం కొలిచాం, పనిలోకి వచ్చిన రోజు. ఇంక రెండు రూపాయలు కూలి ఇవ్వాలి. అది మాత్రం నీకు ఇవ్వద్దన్నారు దొరవారు. ఇప్పుడు కుంచెడు బియ్యం తీస్కుపో. లంబసింగి రావాలి. అక్కడ పని మెరుగ్గా ఉంటే ఆ డబ్బులు గురించి ఆలోచిద్దాం!' అన్నాడు రామమూర్తి. 'మేస్త్రీ! ఒక్క రూపాయి..' దీనంగా అడిగాడు లింగాలు. 'నోర్మూసు కుని పో' మెడ పట్టి గెంటినంత పని చేశాడు మేస్తి. అప్పటికే ఇంకో పేరు పిలుస్తున్నాడు పిళ్లై 'కారంగి నాగులు, మర్రిపాలెం'

'ఒరే! కారంగి నాగులూ...' గట్టి అరిచాడు మేస్తి. లేచి వెళ్లాడు నాగులు. పని మొదలెట్టినప్పుడు బియ్యం ఎంత కొలిచాం?' అడిగాడు పిళ్లై. 'నాకేటి తెలుసు

బాస్టియన్ నులక మంచం మీద కూర్చున్నాడు. సంతానం పిళ్లై మస్తర్లు పట్టుకుని అరుగు మీద కూర్చు న్నాడు. గిరిజనులంతా మునసబు ఇంటి ముందు ఖాళీ స్థలంలో గొంతుక్కూర్చుని ఉన్నారు. దాదాపు నూట యాభయ్ మంది. కొద్దిసేపు లెక్కలు చూడడం, మధ్యలో లేచి వెళ్లి బాస్టియన్ చెవిలో ఏదో ఊదడం. అలా నాలుగుసార్లు అయ్యాక అప్పుడు పిలవడం మొదలుపెట్టాడు పేర్లు.

దొరా!' అన్నాడు నాగులు. 'కొలిచాం కదా! నువ్వు పట్టుకెళ్లావ్ కదా!' అన్నాడు కలం గాల్లో ఊపుతూ. 'ఔను దొరా, కొలిసారు' చెప్పాడు నాగులు. ' నీకు వారం రోజుల కూలి ఇవ్వాలి. ఇక్కడ రాసుకున్నాం. వచ్చేసారి పనికొచ్చి నప్పుడు సర్దుతారు దొరవారు. బియ్యం తీసుకుని వెళ్లిపో !' తరువాత కిష్టయ్య కేసి చూస్తూ అన్నాడు పిళ్లై. 'రెండు కుంచాలు..' కళ్లలో నీళ్లు సుడులు తిరిగాయి నాగులికి. ఏదో చెప్ప బోయాడు. అప్పటికే పిళ్లై నోటి నుంచి ఇంకో పేరు వచ్చేసింది, 'మటం యండయ్య.' మేస్త్రీ గట్టిగా పిలిచే లోపునే లేచి వెళ్లాడు యండయ్య. 'నువ్వు కొండ కంబేరు రోడ్డు పనిలో ఉన్నావు కదా!' అడిగాడు పిళ్లై. 'ఔను దొర.' భయం భయంగా చెప్పాడు యండయ్య. 'అప్పుడు నాలుగు రూపాయలు ఇవ్వాలి. అందులోవి ఇదిగో ఈ రెండు, ఇప్పుడు చేసిందానికి ఒక రూపాయి. పట్టుకుని వెళ్లు. నీకు ఇంకా మూడు రూపాయలు వస్తాయి. పద్దు రాసుకున్నాం! రెండు కుంచాల బియ్యం కొలుస్తాడు కిష్టయ్య.' అతడు పట్టిన దోసిలిలో మూడు నాణేలు పడ్డాయి. నిజానికి తనకి అసలు ఎంత రావాలో, ఎంతిచ్చారో, ఇప్పుడు చేతిలో ఎంత పడేశారో లెక్క పెట్టుకోవడం యండయ్యకి తెలియదు. చేతిలో పడిన నాణేలని చూసుకుని బ్రహ్మానంద పడిపోయాడు. అంతా ఈర్ష్యగా చూశారు అతడి కేసి. ఎవరెవరివో పేర్లు పిలుస్తున్నారు. ఏవో చెబుతున్నారు. ఇస్తే రెండో మూడో రూపాయలు ఇస్తున్నారు. లేకపోతే లేదు. ఒక కుంచం బియ్యం కొలిచేసరికి ఇదే పదివేలు అనుకుని తృప్తి పడుతున్నారు. మళ్లీ కాగితాలు వెనక్కీ ముందుకీ తిప్పుతూ కాలక్షేపం చేసి, అరగంట తరువాత పిలిచాడు పిళ్లై. 'కొండమ్మ!', 'పిట్టల చిన్నిగాడి పెళ్లాం, కొండమ్మ' గట్టిగా అరిచాడు మేస్త్రీ. 'దండాలు. మొన్న పనిలో తొమ్మిదణాలు రావాలి బాబూ!' అంది వినయంగా. 'ఏమే, మాకు తెలీదా! నోర్మూస్కో! నాల్రోజులు కూలి చేసేటప్పటికే లెక్క తెలిసిపోయిందీళ్లకి!' వ్యంగ్యంగా అన్నాడు మేస్త్రీ. ఆ తొమ్మిదణాలు, ఇప్పుడు ఇవ్వవలసిన ఇంకో తొమ్మిది అణాలు– అబ్బో చాలా పెద్ద మొత్తం. ఎలా ఎగొట్టాల అని చూస్తున్నాడు పిళ్లై. ఆమె అలా అడగడం కలసి వచ్చింది. 'ఏమే, నువ్వు చింతపల్లి పనిలో పారొకటి తిరిగి ఇవ్వలేదని కిష్టయ్య చెప్పాడు. ఆ బకాయి ఒకటుంది కదా! అంటే పార డబ్బులు నువ్వే ఇవ్వాలి!' అన్నాడు. కళ్లల్లో నీళ్లు తిరిగాయి కొండమ్మకి. దాదాపు ఏడుస్తూ అంది, 'సత్తె పెమానం. నాకేటీ తెల్దు దొరా! కిష్టయ్యని అడగండి. ఆఖార్రోజున కడిగి మరీ ఇచ్చేశాను..' అంది.

'మరి కిష్టయ్య గాడు రాలేదు. ఎలాగూ లంబసింగి పనికి వస్తావ్ కదా! అక్కడ తీస్కో మొత్తం. బియ్యం మూడు కుంచాలు కొలిపించుకో ! ఇప్పుడు ఈ రూపాయి తీస్కో, వెళ్లిపో!' అన్నాడు పిళ్లై. అడుగు పడలేదామెకి. మ్రాన్పడి పోయింది. 'పొమ్మంటే పోవేమే!' గట్టిగా అరిచాడు బాస్టియన్. ఉలిక్కిపడి వచ్చేసిందామె. పిట్టల చిన్నయ్యకీ అంతే. ఒక రూపాయి చేతిలో పెట్టి వెళ్లమన్నారు. రెండు కుంచాల బియ్యం ఇచ్చారు. మధ్యాహ్నం పదకొండు గంటల వేళకి చెల్లింపులు పూర్తయ్యాయి. యండయ్య లాంటి ఒకరిద్దరు అమాయకుల ముఖంలో తప్ప మిగిలిన వాళ్ల ముఖాల నిండా బాధ ఇంతకాలం కష్టాలు కలసి పంచుకున్నా, కలసి దెబ్బలు తిన్నా, కలసి కన్నీళ్లు కార్చినా ఆ క్షణంలో ఒక రూపాయి తీసుకున్న వాడికి రెండు రూపాయి తీసుకున్నవాడు పరమ శత్రువులా కనిపించాడు. మూడు రూపాయలు చేతిలో పడినవాడు ఆ ఇద్దరికి శ్రతువులా కనిపిస్తున్నాడు. అసలేమీ తీసుకోని వాళ్లకి కడుపు మండిపోతూ ఉండడంతో వాళ్ల మీద వాళ్లకే కోపంగా ఉంది. అదే అక్కడ దారుణమైన నిశ్శబ్దాన్ని రాసి పోసింది. ఆ ఎండలో ఎవరికి వాళ్లు కాళ్లు ఈడ్చుకుంటూ తలా ఒక దిక్కుకూ వెళ్లిపోయారు. నిన్న రాత్రి వరకు ఒకరి మీద ఒకరికి ఉన్న ఆప్యాయత, ప్రేమ ఏమైపోయాయో! ఎవరి దగ్గర ఎవరూ వీడ్కోలు తీసుకోవడం లేదు. చాలామంది కళ్లల్లో తడి. ఏడుపుకి సిద్ధంగా కొందరి ముఖాలు..అణుచుకున్న కసితో ఎరుపెక్కిన ముఖాలు. బద్దలవడానికి సిద్ధంగా ఆవేదన, అందరి గుండెలలోను బాధ... వణుకుతున్న పెదవులు... 'తొమ్మిదణాల గురించి ఇంకా ఆలోచించకే. తొంగో. ఇంటికి పోతన్నాం. అందుకు సంతోషించు.' అన్నాడు పిట్టల చిన్నిగాడు, గూడులో కూర్చుని తదేకంగా ఆలోచిస్తున్న భార్యతో. రేపు రోడ్డు పనీ, బాస్టియన్ బూతులూ, కిష్టయ్య దాష్టీకం ఉండవన్న ఊహకి కాబోలు ఆమెకి గాఢంగా నిద్రపట్టేసింది.

**(వచ్చేవారం ముగింపు)**



# సేవికా సమితి సేవా తత్పరత

దేశ విభజన జరుగుతుందని నిర్ణయం కావడంతో రాష్ట్ర సేవికాసమితి సింధ్ శాఖ కార్యకర్త జేఠీ దేవాని, సింధ్‌లోని పరిస్థితులను వివరిస్తూ సమితి ప్రముఖ సంచాలిక్ వందనీయ లక్ష్మీబాయి కేల్కర్ (మౌసీజీ)కి లేఖ రాశారు. సింధ్‌కు వచ్చి సేవికలకు మార్గదర్శనం చేయవలసిందిగా ఆ లేఖలో కోరారు. హృదయాన్ని కదిలించే ఆ లేఖను చదివిన మౌసీజీ, విపత్కర పరిస్థితి ఉన్నప్పటికి కరాచీ వెళ్లి సేవికలను కలవాలని నిశ్చయించారు. తమ సహాయకురాలు వేణూతాయితో కలసి ఆగస్ట్ 13న విమానంలో కరాచీ వెళ్లడానికి ఏర్పాట్లు చేయండని చెప్పారు. తమ కుమారుడిని వెంట తీసుకొని వెళ్లాలనుకున్నారు. అయితే ఆ మరునాడు (ఆగస్ట్ 14) పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం కావడం వలన ఎంత ప్రయత్నించినా రెండే టికెట్లు లభించాయి. అందువలన మౌసీజీ, వేణూతాయి ఇద్దరే ముంబై నుండి కరాచీకి బయలుదేరారు. విమానంలో వీళ్లిద్దరు తప్ప మిగతా ప్రయాణికులంతా ముస్లిం పురుషులే. అప్పుడు 'మౌసీజీ, మనం ఎలాంటి పరిస్థితిలో బయలుదేరామో! మీకు భయమనిపించడం లేదా?' అని వేణూతాయి అడిగగా, 'సేవికకు భయ మెందుకు? ఒకవేళ పరిస్థితి విషమిస్తే రక్షణ కోసం దీనిని నేను దగ్గర పెట్టుకున్నాను' అని వస్త్రంలో దాచిన చిన్న కత్తిని (చురిక)ను చూపించారు మౌసీజీ. ప్రయాణ సమయంలో 'పాకిస్తాన్ జిందాబాద్' అనే నినాదాలు ఇస్తూనే ఉన్నారు. కరాచీ చేరేసరికి ఈ ఉత్సాహం మరీ ఎక్కువైంది. కరాచీ నగరంలో ఎక్కడా చూచినా ఉత్సాహ వాతావరణం ఉంది. నగరంలోని ప్రధాన కూడళ్లలోని హిందూ నాయకుల విగ్రహాలను ముక్కలు ముక్కలుగా పగులగొడ్తున్నారు. నగరంలోని మార్గాల పేర్లను తొలగించి ముస్లింనాయకుల పేర్లతో బోర్డులు పెడుతున్నారు. నగరంలోని హిందువుల మీద జరుగుతూన్న దాడులను, అత్యాచారాల దృశ్యాలను మౌసీజీ, వేణూతాయి ప్రత్యక్షంగా చూశారు.

ఆగస్ట్ 14 రాత్రి ఒక సేవిక ఇంట్లో సింధ్ శాఖ సేవికలందరూ సమావేశమయ్యేలా ఏర్పాట్లు జరిగాయి. భయానకమైన పరిస్థితిలోనూ ఒక్క పిలుపుతో తమ నాయకురాలు సింధ్ వచ్చినందుకు సేవికలందరూ చాలా సంతోషించారు. ఆ రాత్రి 12 గంటలకు పాకిస్తాన్ స్వాతంత్ర్య ఉద్ఘోష నగరమంతా ప్రతిధ్వనిస్తోంది. ఇక్కడ రాష్ట్రభక్త సేవికలు తమ ప్రముఖ సంచాలిక్ ఉపస్థితిలో భగవాధ్వజాన్ని సాక్షిగా స్వీకరించి తమ రక్తాన్ని ధ్వజానికి సమర్పించి ప్రతిజ్ఞ చేస్తున్నారు. ప్రతిజ్ఞ తర్వాత మౌసీజీ అక్కడ హాజరైన 1200మంది సేవికలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'ధైర్యంతో పనిచేయండి, పిరికితనం దగ్గరకు రానీయకండి. సంస్థను విశ్వసించండి. మనమీద మనకు విశ్వాసం ఉండాలి. మన మానాన్ని మనమే కాపాడుకోవాలి' అని ఉద్బోధించారు. సేవికలంతా, మౌసీజీ ఉపదేశాలను ఆచరణలో పెడతామని, చివరి శ్వాసవరకు ఈ భూమికి సేవచేస్తామని చెప్పారు.


సేవికలతో పాటుగా అనేకమంది సేవికాసమితి శ్రేయోభిలాషులు, సంరక్షకులు కూడా మౌసీజీని కలవడానికి వచ్చారు. 'ఏదైనా ప్రతికూల పరిస్థితి ఏర్పడితే మా అమ్మాయిలను ఎక్కడికి పంపించాలి?' అని వచ్చిన పెద్దలు ప్రశ్నించగా, 'మీ మనసులోనికి ఈ ప్రశ్న ఎందుకు వచ్చింది? భారతదేశంలోని ప్రతీ సేవిక ఇల్లు మీ కోసం తెరుచుకొని ఉంది' అని మౌసీజీ సమాధానమిచ్చారు. ఆమె ఇచ్చిన భరోసాతో వారందరి కళ్లల్లో ఆనందబాష్పాలు తొణికిసలాడాయి. ఆ తర్వాత అలాంటి సందర్భం వచ్చినపుడు మౌసీజీ ఇచ్చిన మాట ఋజువైంది.

ఆగస్ట్ 17న మౌసీజీ కరాచీ నుంచి ముంబై చేరుకున్నారు. వెంటనే పోద్దార్ కళాశాల మైదానంలో ముంబై సేవికా సమితి సేవికల సమావేశం ఏర్పాటైంది. దాదాపు వేయిమంది సేవికలు పాల్గొన్న ఈ సమావేశంలో మౌసీజీ తన ఉపన్యాసంలో కరాచీలోని హృదయ విదారక పరిస్థితిని వివరించారు. రాబోయే పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజెప్పారు. పాకిస్తాన్ నుంచి వచ్చే సోదర– సోదరీమణుల సహాయం కోసం తయారుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈలోపు పాకిస్తాన్ నుంచి హృదయ విదారక వార్తలు రావడం ప్రారంభమయ్యాయి.

వందల సంవత్సరాల నుండి నివసిస్తున్న భూమిని, హృదయపూర్వకంగా ప్రేమించే భూమిని, తల్లిగా భావించే భూమిని, ఎంతో కష్టపడి సంపాదించుకున్న సంపదనంతా వదిలిపెట్టి పోవలసిన పరిస్థితి హిందువులకు ఏర్పడింది. ముస్లిం గుండాల వల్ల దోపిడీలు, అవమానాల పాలైన హిందువులు భారత్‌కు రావడం ప్రారంభించారు. కరాచీ సేవికా సమితి శ్రేయోభిలాషులు 'మమ్మలను మేము రక్షించుకుంటాం. కాని మా అమ్మాయిలను మీరే కాపాడాలి' అని మౌసీజీని వేడు కున్నారు. మౌసీజీ వెంటనే 'మీ అమ్మాయిలను పంపించండి, వారి బాధ్యత మాదే' అని హామీ ఇచ్చారు.

1947 డిసెంబర్ చివరలో కరాచీ నుండి బయలుదేరిన ఒక ఓడలో దాదాపు వందమంది అమ్మాయిలు ముంబైలో దిగారు. ఒక్కొక్క ఇంటిలో ఇద్దరు, ముగ్గురు సేవికలను ఉంచేందుకు ఏర్పాటు చేశారు. వారు ఒక సంవత్సరం వరకు తమ దగ్గరి బంధువుల ఇంట్లో ఉన్న అనుభూతితో వున్నారు. అదేవిధంగా మరిన్ని జట్లు రావడంతో వారికి కూడా ఏర్పాట్లు చేశారు. నెమ్మది నెమ్మదిగా అమ్మాయిల శ్రేయోభిలాషులు భారత్ వచ్చి, ఎక్కడో ఒకచోట స్థిరంగా వుండాలని నిశ్చయించుకొని తమ అమ్మాయిలను తీసుకొనిపోయారు. ఎవరితోను ఎలాంటి పరిచయం లేనప్పటికి తమ కూతుళ్లను నిశ్చింతగా పంపించడమనేది సామాన్య విషయం కాదు. కాని ఇది మౌసీజీ పట్ల, సేవికాసమితి సంస్థ పట్ల గల వారికున్న విశ్వాసమే వాళ్లను ఇంత దూరం తీసుకొని వచ్చింది.

– ఆచార్య చిలుకమారి సంజీవ



ఆగస్ట్ 17న మౌసీజి కరాచీ నుంచి ముంబై చేరుకున్నారు. వెంటనే పోద్దార్ కళాశాల మైదానంలో ముంబై సేవికాసమితి సేవికల సమావేశం ఏర్పాటైంది. దాదాపు వేయిమంది సేవికలు పాల్గొన్న ఈ సమావేశంలో మౌసీజి తన ఉపన్యాసంలో కరాచీలోని హృదయ విదారక పరిస్థితిని వివరించారు.

ఆగస్ట్ 19 శ్రీకృష్ణాష్టమి

రామకృష్ణావతారాలు శ్రీమహావిష్ణువు పరిపూర్ణ అవతారాలని విశ్వాసం. మరీ ముఖ్యంగా కృష్ణావతారం సహజావతారం.'కృష్ణస్తు భగవాన్ స్వయమ్' (శ్రీకృష్ణుడు భగవంతుడు)అని మహర్షులు కీర్తించారు. హరివంశ,భాగవత విష్ణు పురాణాలలో శ్రీకృష్ణ చరితం విపులంగా ఉంది. నరుడిగా పుట్టి చరించిన నారాయణుడు. నరులలో ఉత్తముడు, పురుషోత్తముడు. జీవితంలోని వివిధ దశలలోని చేష్టలు, చర్యలు, ధర్మరక్షణ యత్నాలు ఇలా...ఏ అంశాన్ని తీసుకున్నా అవి మానవాళికి దిశా నిర్దేశంగానే ఉంటాయి. రాజనీతి దృష్టితో తొలిసారిగా కేంద్ర పరిపాలనా విధానం తెచ్చి, సమైక్యతకు పాదుగొలిపాడని చరిత్రకారులు పేర్కొన్నారు. 'భగవద్గీత' ఆయన ప్రసాదించిన అద్భుత గ్రంథరాజం. అదే లేకపోయి ఉంటే ప్రపంచ వాఙ్మయం పరిపూర్ణమయ్యేది కాదని జ్ఞానులు, మేధావులు శ్లాఘించారు. భారతీయ భాషలలో కృష్ణునిపై ఉన్నంత సాహిత్యం మరే ఇతరులకు లేదని విజ్ఞులు చెబుతారు.

# ఆనందస్వరూపుడు...

'వస్తూని కోటి శస్సంతు పావనాని మహీతలే!/ నతాని తత్తులాం యాంతి కృష్ణ నామానుకీర్తనే!! (ధరాతలంపైగల పవిత్ర వస్తువులన్నింటిని కలిపినా శ్రీకృష్ణనామ సంకీర్తనకు సాటిరావు' అని శ్రీకూర్మ పురాణం పేర్కొంటోంది. గరుత్మంతుడిని చూసిన పాములు పారిపోయినట్లు శ్రీకృష్ణ కీర్తన ఆలాపనతో సమస్త పాపాలు పరిహారమవుతాయని ***(తత్కీర్తన ధ్వనింశ్రుత్వా సర్వాణి పాతకానిచ/దూరాదేవ పలాయంతే వైనతేయ మివోరగాః)*** 'నారద పాంచారాత్రం' తెలుపుతోంది. 'కృష్ణ' అంటే కష్టాలను (క్లేశాలను) పోగొట్టేవాడు అని తాత్త్వికులు అర్థం చెబుతారు. కలియుగంలో సంకీర్తనమే ప్రధాన మన్నట్లుగా, కృష్ణ నామస్మరణతో కష్టాలు దూరమవు తాయట. (అందుకేనేమో ఆపదలు వాటిల్లినప్పుడు జనులు 'కృష్ణ, కృష్ణా..' అని తలుస్తుంటారు). ఆ దివ్య నామకరణం చేసినవాడు గర్గ మహర్షి. 'ఓం గర్గారోపిత నామాంకితాయ నమః' అనీ పూజలు అందుకుంటున్నాడు.



*'కృష్ణ కృష్ణేతి కృష్ణేతి యో మాం స్మరతి నిత్యశః జలం హిత్వా యథా పద్మం నరకా దుద్ధరామ్యహమ్'* (నిత్యం కృష్ణ కృష్ణా! అని జపిస్తే నీటిలో ఉన్నా తడి, బురద అంటని పద్మంలా నరకలోక బాధలు లేకుండా పోతాయట. (నారసింహ పురాణం )

'ఎంతమాత్రమున ఎవరు తలచిన అంతమాత్రమే నీవు' అని అన్నమాచార్య తిరుమ లేశుని నుతించినట్లు, ఎవరికి కావలసిన రూపంలో వారికి కనిపించడం, వారివారి భావనలకు అనుగు ణంగా వ్యవహరిస్తూ అనందపరచడం శ్రీకృష్ణుడి తత్త్వం. శ్రీరాముడు సహా పలు రామాయణ పాత్రలు 'లక్ష్మణుడి నవ్వు'ను (లక్ష్మణ దేవరనవ్వు) ఎవరికి వారు ఆత్మన్యూనతా భావంతో అన్వయించుకున్నారని జానపదులు పాడుకున్నట్లు, కన్నయ్యను మహాభారత ప్రముఖ పాత్రలు పలు రకాలుగా భావించాయి. దుర్యోధనుడి దృష్టిలో, శ్రీకృష్ణుడు మాటలతో మభ్యపెట్టే మాయగాడు. 'శ్రీకృష్ణుడిని మించిన బలం, బలగం మరొకటి లేద'ని అర్జునుడి విశ్వాసం. నమ్మిన వారికి కొంగు బంగారమని ద్రౌపది భక్తి, 'నిజమైన స్నేహశీలి' అని సుధాముడి మన్నన. 'కృష్ణ దర్శనం కోసం కష్టాలైనా కోరుకోవచ్చ'ని కుంతి అభిమానం. సమర్థ శిష్యుడని సాందీపుడి వాత్సల్యం, పూర్వజన్మ సుకృతం కొద్దీ ఆయనకు అగ్రజుడిని కాగలిగానని ఆదిశేషువు అంశజుడు బలరాముని భావన... ఇలా ఎవరి దృష్టి కోణం వారిది. మానవుడిగా ఉంటూ దైవ లీలలు ప్రదర్శించిన ఆయనను పురాణాలు 'లీలామానుష విగ్రహుడు' అని కీర్తించాయి.

అవతరించినది మొదలు మహానిర్యాణం వరకు మానావమానాలను ఎదుర్కొన్నాడు. 'వెన్నా మన్ను సమముగ తిన్న' ఆయన వాటన్నిటిని తేలిగ్గా తీసుకున్నాడు. అయిన వారిని, ఆపన్నులను అనేక విధాలుగా కనికరించాడు, కటాక్షించాడు. బహువిధ లీలలు ప్రదర్శించాడు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాడు. 'అడుగడుగున గండాలెన్నో ఎదిరీది నిలిచాడు'. ప్రేమను పంచుతూనే ధర్మ సంస్థాపన చేశాడు. రాజకీయ దురంధరుడు. శత్రువులను నిష్కంటకం చేసేందుకు అవసరమైతే చతుర్విధ ఉపాయాలను పాటించాలన్నాడు. పూతన జీవితాపహరణం నుంచి పాండవుల పట్టాభిషేకం వరకు ప్రణాళిక రూపొం దించిన రాజనీతిజ్ఞుడు. ఎక్కడా ఆయన లెక్క తప్పలేదు. ఒకవేళ ఆ పరిస్థితే ఎదురైతే 'చక్రం' అడ్డువేయకమానడు.

నెగ్గాలనే సంకల్పం ఉన్నా ఒక్కొక్కసారి కాలం కలసి రానప్పుడు తగ్గడంతో చిన్నతనం లేదని, కదనంలో ప్రత్యర్థు లను ఎదుర్కొనేందుకు ఆయుధం పట్టనవసరం లేదని, బుద్ధిబలంతో సమస్యను చక్కపెట్టవచ్చని నిరూపించాడు. కాలయవన, జరాసంధులతో పోరు అందుకు ఉదాహరణ. కాలయవనుడు మ్లేచ్ఛ వీరులతో కూడిన భారీ బలగంతో మధురను ముట్టడించేందుకు యత్నించగా, విశ్వకర్మ సహకారంతో యశోదానందనుడు సముద్రం మధ్యలో 12 యోజనాల పొడవు, వెడల్పు గల ద్వారకాపురిని నిర్మిం చాడు. మధురానగరివాసులను అక్కడిక చేర్చి, నిరాయు ధుడిగా వెళ్లి ఒకగుహలో ముచుకుంద ముని సాయంతో కాలయవనుడిని కడతేర్చాడు. జరాసంధుడితో అలుపెరుగక పదిహేడుసార్లు పోరాడాడు. జరాసంధుడు బలహీనపడిన ప్రతిసారి పారిపోయి బలం పుంజుకుని తిరిగి వచ్చేవాడు. అయినా వాసుదేవుడికి రణం చేయక తప్పలేదు. భీముడి చేతిలోనే జరాసంధ వధ రాసి ఉన్నందున ఆతడినే సాధనంగా అర్ధరాత్రి మట్టు పెట్టించాడు.

పుట్టిన క్షణం నుంచి అవతార పరిసమాప్తి వరకు అనేకానేక సందర్భాలలో దేవుడనని నిరూపిస్తూనే ఉన్నాడు. అదే సమయంలో సామాన్యుల మాదిరిగా కష్టనష్టాలను ఎదుర్కొన్నాడు. అయితే, స్థితప్రజ్ఞత, వ్యక్తిత్వమే గోపాలకు డిని గోవిందుని చేశాయి. రాజసూయ సభలో అగ్ర తాంబూలం అందుకున్నా, అవమానాలు ఎదుర్కొన్నా, కళ్లెదుటే ద్వారక సాగర గర్భంలో కలిసి పోతున్నా అదే స్థితప్రజ్ఞత. 'నేటికి ఏడవ రోజున సముద్రుడు ద్వారకను ముంచేస్తాడు. మునుల శాపం కారణంగా ముసలం పుడు తుంది. అది యదుక్షయానికి కారణమవుతుంది. పతివ్రతా శిరోమణ గాంధారి శాపం ఉండనే ఉంది. యుగసంధి ఆసన్నమైంది. కలియుగం ఆరంభమవుతుంది' అని ఉద్ధవునికి బోధిస్తాడు. అన్న బలరాముడిని మహాప్రస్థానానికి

సిద్ధం చేశాడు. తాను అడవిలో విశ్రమించిన వేళ బోయ వాడి శరాఘాతంతో వైకుంఠపద ప్రాప్తుడయ్యాడు.

**ద్విముఖవేత్త**

భారత, భాగవత కృష్ణతత్వాలలో సూక్ష్మ/సున్నిత భేదం గోచరిస్తుంది. భారతంలోని శ్రీకృష్ణుడు మేధావి, రాజనీతి దురంధరుడు, వ్యూహకర్త, దార్శనికుడు. భాగవతంలో 'లీలా' కృష్ణుడు. సున్నిత స్వభావి. సాధారణ పిల్లాడిలా మన్నుతిని అదలించబోయిన అమాయక అమ్మకు నోటిలో అనంత విశ్వాన్ని చూపాడు. ఆలమందలను కాస్తూ లేగదూడలతో ఆడుకున్నాడు. మంచి మిత్రుడు. జతగాళ్లతో చల్దులారగించాడు. చెట్లు, కొండలు, గుట్టలు ఎక్కి ఆడుకున్నాడు. గోపీజన వల్లభుడు. చీరలు ఎత్తుకెళ్లిన చిలిపి వాడు,వస్త్రదానంతో శీలం కాపాడిన ఆత్మబంధువు..

**ఆనంద స్వరూపుడు**

అందరికి ఆనందం కలిగించేవాడు. సుందరవదనుడు. 'బృందా వనం అందరిదీ గోవిందుడు అందరివాడు' అనిపించుకున్న ఆనంద స్వరూపుడు. యశోదమ్మ

# స్థితప్రజ్ఞుడు

ముద్దుమురిపాలలో వెన్నముద్దలా కరిగిపోయిన వాడే వివిధ సందర్భాలలో విరాట్ స్వరూపాన్ని ప్రదర్శించాడు. పసిపాపడిగానే తల్లికి నోటిలో భువన భాండాలు చూపాడు.

ఇద్దరు తల్లుల ముద్దుల తనయుడు. ఒకరు (దేవకి) కన్నారు. ఒకరు (యశోద) పెంచారు. ***'ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు/తిద్దరాని మహిమల దేవకీ సుతుడు'*** అని అన్నమాచార్య కీర్తించారు. శ్రీకృష్ణ, తిరుమ లేశుల మధ్య అభేదం చూపుతూ నిత్యం ***'ఓం దేవకీ గర్భసంజాతాయ నమః, ఓం యశోదేక్షణ లాలితాయ నమః'*** అని అర్చనలు అందుకుంటున్నాడు. 'అధరం మధురం వదనం మధురం, నయనం మధురం, హసితం మధురం, హృదయం మధురం గమనం మధురం, మధురాధిపతే అఖిలం మధురం' అని వల్లభాచార్యులు 'మధురాష్టకం'లో శ్లాఘించారు.

**అవతారతత్వాన్ని విస్మరించి....**


శ్రీకృష్ణుడితోపాటు అవతార పురుషులను,హిందూ దేవుళ్లను వ్యాఖ్యానించడం కొందరికి పరిపాటైపోయింది. పురాణాలు, దేవుళ్ల అస్తిత్వాన్ని ప్రశ్నిస్తూ, వివిధ సందర్భాలలో కించపరిచేలా వ్యాఖ్యానించడం విజ్ఞులను కలవరపరుస్తోంది. 'భాగవతమందు శ్రీకృష్ణుడు వ్యభిచారిగా వర్ణింపబడియున్నాడు. దీనివలన శ్రీకృష్ణుని నిర్మల చరిత్ర కొక కళంకము కలిగినది. దీని మూలముననే వ్యభిచారము నకు శ్రీకృష్ణుడొక సామెతగా లోకులచే వ్యవహరింపబడు చున్నాడు. శ్రీకృష్ణుడు నిందలకుబాలయినట్లు ఏ యితర మహాపురుషుడును గాలేదనవచ్చును. ఇట్లు నిందించిన వారు వారి పరమభక్తులే. భక్తి కొఱకై యా పరమపురుషునిచే చిన్నతనమున దొంగతనం చేయించినారు. వయ సున వ్యభిచారము చేయించి నారు.ఇట్లు వర్ణించుట చేత జనసామాన్యంలో శ్రీకృష్ణుని గౌరవము తగ్గుచు వచ్చెను' అని సంపాదక ప్రముఖుడు సురవరం ప్రతాపరెడ్డి (హిందువుల పండుగలు) దశాబ్దాల క్రితమే ఆవేదన చెందారు. 'ఒకవేళ ఆయనే 'రంగీలా' రాజులా ఉంటే ***'ఎన్నటికిని భగవద్గీతను బోధింప జాలడు. కావున చీటికి మాటికి శ్రీకృష్ణుడిని స్త్రీల గుంపులో నిలిపి పటములు (చిత్రాలు) వ్రాయుట అపచారముగా నుండును'*** అనీ అన్నారు. నిందితులు, నేరస్థులను ఉంచే చోటు (చెరసాల)ను 'శ్రీకృష్ణ జన్మస్థానం'గా వ్యంగీకరించడం పట్ల ఆధ్యాత్మికవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. 'భగవానుడు, ఏ నేరమో చేసి కారాగారానికి వెళ్లలేదు. మేనమామ కంసుడు, సోదరిబావమరిది దేవకీవసు దేవులకు పుట్టబోయే శిశువు ద్వారా తనకు గల ప్రాణభయంతో ఆ దంపతులను ఖైదు చేసినప్పుడు కృష్ణుడు అక్కడ జన్మించడం ఆయన నేరం కాదు. అది అవతార పరమార్థమని పెద్దలు చెబుతారు. 'ధర్మం నశించి,అధర్మం పెచ్చు పెరిగినప్పుడు ధర్మ సంస్థాపన కోసం తనకు తానే సృష్టించుకుంటానని ప్రకటించిన మహనీయుడు అధర్మానికి ఎలా పాల్పడతారన్న వారి ధర్మసందేహం.

**ప్రకృతి ప్రేమికుడు**

శ్రీకృష్ణుడు ప్రకృతి ప్రేమికుడు. ప్రకృతిలో పెరిగాడు. ప్రకృతిని ఆస్వాదించాడు. ప్రకృతిలోనే దైవాన్ని చూశాడు.ఆయన ఆహార్యంలోనూ ప్రకృతి దర్శనమిస్తుంది. తలమీది పింఛం, మెడలోని చెంగల్వ పూదండ, చేతిలోని వేణువు, మొలతాడుకు కొమ్ముబూర. అన్నీ ప్రకృతి ప్రేమచిహ్నాలే. కృష్ణుడిని ప్రేమించడం అంటే ప్రకృతిని ప్రేమించడమే అంటారు ఆధ్యాత్మికవేత్తలు. ఇంద్రాది దేవతల ఆరాధన కంటే కొండలను, చెట్లను పూజించడం మేలన్నాడు. కొండలు ఓషధులను, బతకడానికి పండ్లు, పూలు, గోవులకు గడ్డి, పశుపక్ష్యాదులకు నీడనిస్తాయి. ఇంతకు మించిన దైవం ఏముంటుంది? అని వివరించి గోవర్ధనగిరిని అర్చింపచేశాడు.

**చిన్ని కృష్ణా..!**

శ్రీకృష్ణ చరితంలో ఏ ఘట్టం చూసినా అద్భుతమే! శ్రీకృష్ణనామం ఆనందకరం. అయితే కొందరికి



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్



చిన్నికృష్ణుడంటేనే ఇష్టం. శ్రీకృష్ణుడు అనగానే చేతిలో వెన్నముద్దే గుర్తుకొస్తుంది. ***'చేత వెన్నముద్ద చెంగల్వ పూదండ/బంగారు మొలత్రాడు పట్టు దట్టి/ సందెతాయుతులును సరిమువ్వ గజ్జలు/చిన్ని కృష్ణ! నిన్ను చేరి కొలుతు'*** అన్నట్లు యశోద ఇంటి ముంగిట కేరింతలు కొడుతూ చేతిలోని వెన్నముద్దను ఆరగించే కిట్టయ్యనే ఇష్టపడతారు. అందుకే తన పుట్టినరోజు (శ్రావణ బహుళ అష్టమి) వచ్చిందంటే చాలు.. కన్నయ్య చిన్నారులున్న ప్రతి ఇంటిలోనూ ప్రత్యక్ష మవుతాడు. అమ్మలంతా 'యశోద'లు, చిన్నారులు చిన్నికృష్ణులు అవుతారు. పాఠశాలల్లో కృష్ణ వేషధారణ పోటీలూ నిర్వహిస్తారు. పురాణ పురుషులకు సంబం ధించి ఇలాంటి ఆహార్యం/వేషధారణ శ్రీకృష్ణాష్టమికే ప్రత్యేకం.

శ్రీకృష్ణ పరమాత్ముడు జన్మించిన అష్టమి తిథి జన్మాష్టమిగా ప్రసిద్ధి. ఆ రోజు వేకువజామును నుంచి అర్థరాత్రి వరకు ఆరాధనీయులు నిరాహారంగా ఉంటారు. రాత్రి 12 గంటలకు చంద్రదర్శనం తరువాత చిన్నికృష్ణయ్యను ఆహ్వానిస్తూ, పూజాదికాలు నిర్వహిస్తారు. నైవేద్యం సమర్పించి స్వీకరిస్తారు. ఈ పండుగను సామూహికంగా జరుపుకుంటారు. సాధారణంగా ఆలయాలకు వెళ్లి భజనలు, కోలా టాలు వంటి కార్యక్రమాలలో పాల్గొంటారు. ★

‘మేధోపరంగా మీడియాను, యుద్ధభూమిలో ఆయుధాలను ఉపయోగించుకోండి..’ కొద్ది నెలల క్రితం భారత్‌లో హిజాబ్‌కు మద్దతుగా పోరాడుతున్న వారికి అల్ జవాహరీ ఇచ్చిన పిలుపు.. కర్ణాటకలో ముస్కాన్ అనే యువతి అల్లాహొ అక్బర్ అంటూ హిజాబ్‌తో నిరసన వ్యక్తం చేయడాన్ని ప్రశంసిస్తూ ఏకంగా కవిత కూడా రాశాడు. కశ్మీర్ విషయంలో కూడా తరచూ వ్యాఖ్యలు చేసేవాడు. మన దేశానికి చెందిన దాదాపు 400 మంది అల్‌ఖైదాలో చేరి శిక్షణ పొందుతున్నారని నిఘా నివేదికలు కూడా ఉన్నాయి. అమెరికా సైన్యం అఫ్ఘనిస్తాన్‌లో ఇస్లామిక్ జిహాదీ మూకలకు పెద్దన్న అల్‌ఖైదా చీఫ్ జవాహరీని మట్టుపెట్టడం మన దేశానికి ఉపశమనాన్ని ఇచ్చింది. కానీ జవాహరీ లాంటి ఉగ్రోన్మాదులు నాటిన విష బీజాలు కొనసాగడం ఆందోళనకరం.

# శుభవార్తే.. అయినా

హిజాబ్ విషయంలో దేశమంతా రగడ కొన సాగుతున్న రోజుల్లో మీడియాలో వచ్చిన ఓ వార్త అందరికీ గుర్తుండే ఉండాలి. కర్ణాటకలో ‘అల్లాహు అక్బర్’ అంటూ నినాదాలు చేస్తూ వేగంగా దూసుకు పోతున్న ముస్కాన్ అనే యువతిని అభినందిస్తూ అల్‌ఖైదా చీఫ్ అయిమన్ అల్ జవాహరీ 9 నిమిషాల ఓ వీడియో సందేశం విడుదల చేశాడు. ఆమెను తన సోదరిగా అభివర్ణిస్తూ ముస్కాన్ ధైర్యంపై పొగడ్తలు కురిపించాడు. ‘ది నోబెల్ ఉమెన్ ఆఫ్ ది ఇండియా’ అని ప్రశంసించాడు. ముస్కాన్ వాస్తవాన్ని ముందుకు తెచ్చిందన్నాడు. ఆమె జిహాద్ స్ఫూర్తిని కొనసాగించిందని, ముస్లిం సమాజాన్ని మేల్కొల్పిం దని జవాహరీ ప్రశంసలు గుప్పించాడు. ‘ముస్కాన్ ముస్లింలకు, బహుదైవారాధకులకు నడుమ శత్రుత్వాన్ని బట్టబయలు చేసింది. భారతదేశంలోని మోసపూరిత అన్యమత ప్రజాస్వామ్యాన్ని వెలుగులోకి తెచ్చినందుకు దేవుడు ఆమెకు తగిన ప్రతిఫలం ఇవ్వుగాక’ అని జవాహరీ ఆ వీడియోలో పేర్కొన్నాడు. భారత్‌లోని ముస్లింలపై దమనకాండ కొనసాగు తోందని ఆరోపిస్తూ, దీన్ని తిప్పికొట్టేందుకు దేశం లోని ముస్లింలంతా యుద్ధం చేయాలని పిలుపు నిచ్చాడు. మేధోపరంగా మీడియానూ ఉపయోగించు కోవాలని, ఆయుధాలతోనూ యుద్ధరంగంలోకి దిగాలని పిలుపునిచ్చాడు జవాహరీ..

ముస్కాన్ తనకు ప్రేరణ కలిగించిందని, తాను కవిని కాకున్నా ఆమెపై కవిత్వం కూడా రాశానని చదివి వినిపించాడు జవాహరీ. తన బహుమతిగా ఆ పద్యాన్ని ఆమె స్వీకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. జవాహరీ వీడియోతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. హిజాబ్ వంటి భావోద్వేగ అంశాన్ని అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు ఉపయో గించుకుంటున్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే జవాహరీ ఎవరో తనకు తెలియదని, తమకు ఎవరి సాయం వద్దని, విషయాన్ని ఇంతటితో వదిలేద్దాం అని ముస్కాన్ తండ్రి మొహమ్మద్ హుస్సేన్ ఖాన్ మీడియాకు విన్న వించారు. తమను ప్రశాం తంగా బతకనివ్వాలని కోరారు. ‘ఆ వీడియోలో అతనేదో అరబీలో మాట్లా డాడు. మనమంతా ఈ దేశంలో శాంతియు తంగా జీవిస్తున్నాం. మనలో విభేదాలు సృష్టించే ప్రయత్నమే ఇది’ అన్నారు.



జవాహరీ

**ప్రమాదకర ఉగ్రవాది అల్ జవాహరీ**

రెండు వారాల క్రితం అఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఓ మేడ బాల్కనీలో కూర్చున్న ఓ వృద్ధుని మీదకు డ్రోన్ ద్వారా ప్రయోగించిన క్షిపణులు దూసుకెళ్లాయి.. మరణించింది అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థ అధినేత అల్ జవాహరీ అనే వార్త ప్రపంచ వ్యాప్తంగా కలకలం రేపింది. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న అవకాశాన్ని అమెరికా చక్కగా ఉపయో గించుకుంది. జవాహరీ కోసం 21 ఏళ్లుగా సాగించిన వేటకు ఇలా ముగింపు పలికింది..

అమెరికాలో 2001 సెప్టెంబర్ 11న మారణ హోమానికి కుట్ర రచించడంలో కీలక వ్యక్తి అల్ జవాహరీ. 2,977 మందిని బలిగొన్న దాడులకు బాధ్యుల్లో ముఖ్యుడు. అమెరికన్లే లక్ష్యంగా దశాబ్దాలుగా జరుగుతున్న అనేక దాడులకు సూత్రధారి అతడు. ఆనాటి మారణహోమానికి ప్రధాన సూత్రధారి అయిన ఒసామా బిన్ లాడెన్ ఫొటోల్లో అతడి పక్కనే కళ్లజోడుతో, నవ్వుతూ కనిపించే వ్యక్తే జవాహరీ. ఆ నవ్వు వెనుక అమెరికా సహా అనేక దేశాలపై విద్వేషాగ్ని, పైశాచికం దాగి ఉన్నాయి. లాడెన్‌ను వెతికి వేటాడి పాకిస్తాన్‌లో మట్టుబెట్టింది అమెరికా. లాడెన్ మృతి తర్వాత అల్‌ఖై దాకు జవాహరీ నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు.

అల్ జవాహరీ స్వస్థలం ఈజిప్ట్ రాజధాని కైరో.. 1951 జూన్ 19న పుట్టాడు. చిన్నప్పటి నుంచే ఈజిప్ట్ సహా ఇతర అరబ్ దేశాల్లో ప్రభుత్వాల్ని గద్దె దించి ఇస్లామిక్ పాలన తీసుకురావాలని అనుకునే హింసాయుత భావజాలంతో పెరిగాడు. కళ్ల శస్త్ర చికిత్స నిపుణుడిగా పనిచేశాడు. 1981లో ఈజిప్ట్ అధ్యక్షుడు అన్వర్ సాదత్ హత్య తర్వాత వందల మంది మిలిటెంట్లను జైలులో వేశారు. వారిలో జవాహరీ ఒకడు. అప్పుడే అతడిలోని అతివాద భావజాలం మరింత తీవ్రమైంది. మధ్య, పశ్చిమా సియాలో విస్తృతంగా పర్యటించాడు. అప్పుడే బిన్ లాడెన్‌తో అఫ్ఘనిస్థాన్‌తో స్నేహం కుదిరింది. సోవియట్ దళాల్ని వెళ్లగొట్టేందుకు 21 ఏళ్లుగా అఫ్ఘనిస్థాన్‌కు సాయం చేస్తున్న అరబ్ మిలిటెంట్లనూ కలిశాడు. బిన్ లాడెన్ స్థాపించిన అల్ ఖైదాలో తన మిలిటెంట్ గ్రూప్‌ను విలీనం చేసేశాడు. తన అనుభవం, నైపుణ్యాలతో అల్‌ఖైదా శ్రేణులకు శిక్షణ ఇచ్చాడు. ఫలితంగా అల్‌ఖైదా అనేక దేశాల్లో అనుచరుల్ని పెంచుకుని, దాడులు చేయగలిగింది.

# అప్రమత్తం అనివార్యం



ముస్కాన్ ఖాన్

లాడెన్ హతమైన తర్వాత కూడా అల్‌ఖైదా ఉనికిని కొనసాగించాడు. అఫ్ఘనిస్థాన్–పాకిస్థాన్ సరిహద్దులో అల్‌ఖైదా నాయకత్వాన్ని, స్థావరాన్ని తిరిగి నిర్మించాడు. బాలి, మొంబాసా, రియాద్, జకార్తా, ఇస్తాంబుల్, మాడ్రిడ్, లండన్ సహా అనేక నగరాల్లో ఉగ్రదాడులు చేయించాడు. 2005లో లండన్లో 52 మందిని బలిగొన్న దాడులకు జవాహరీనే సూత్రధారి. ఇటీవలి కాలంలో అల్‌ఖైదాకు తోడుగా ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ కూడా ప్రపంచవ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకుంటూ వస్తోంది.

**జవాహరీ హతం భారత్‌కు ఊరట**

అల్ జవాహరీ మతం అమెరికాతో పాటు భారత్‌కు కూడా అత్యంత ముఖ్యమైన విషయమే. ఉగ్రవాద బాధిత దేశాల్లో మన దేశం మొదటి స్థానంలో ఉండటం కొత్తేమీ కాదు. అమెరికా జవాహరీని మట్టుబెట్టడం మన దేశంలోని అల్‌ఖైదా మద్దతుదారులు, అనుబంధ సంస్థలకు పిడుగుపాటు వంటిదే. మరోవైపు ఇటీవల భారత్‌తో సత్సంబంధాల కోసం ప్రయత్నిస్తున్న తాలిబన్లు కాబూల్‌లో జవాహరీకి ఆశ్రయం కల్పించడం ఆందోళన కలిగించే అంశం. తాలిబన్ల మద్దతుతో ఆల్‌ఖైదా భారత్‌లో తన ఉగ్రవాద కార్యకలాపాలకు పథకాలు రచిస్తోందనే వార్తలున్నాయి. మరోవైపు అఫ్ఘనిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన నేపథ్యంలో అమెరికాను ప్రసన్నం చేసుకునేందుకు జవాహరీ సమాచారాన్ని వ్యూహాత్మకంగా లీక్ చేసి ఉండవచ్చనే అనుమానాలు కూడా ఉన్నాయి.

అల్ జవాహరీ ఉనికి చాలా కాలంగా కనిపించకపోవడంతో అతను మరణించి ఉండొచ్చని అనుమానాలు కూడా వచ్చాయి. అయితే భారత్‌లో హిజాబ్‌కు మద్దతుగా వీడియో విడుదల చేసి తన ఉనికిని చాటుకున్నాడు జవాహరీ. గతంలో కూడా ఆయన మాట్లాడిన వీడియోల్లో భారత్ ప్రస్థావన అక్కడక్కడా వచ్చేది. ముఖ్యంగా కశ్మీర్ అంశంపై చాలాసార్లు మాట్లాడాడు. కొంత కాలంగా ప్రపంచవ్యాప్తంగా యువత జిహాదీ కార్యకలాపాలపై ఆసక్తి చూపడంలేదు. దీంతో భారతీయ ముస్లింలను తమ నెట్‌వర్క్‌లో చేర్చుకునేందుకు అల్‌ఖైదా ప్రయత్నాలు చేస్తోందని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. మన దేశంలో అల్‌ఖైదాకు ప్రాంతీయ శాఖగా ఐక్యూఐఎస్ పని చేస్తోందని, అందులో 400 మంది ఫైటర్లు ఉన్నట్లు ఈ ఏడాది జూన్‌లో విడుదల చేసిన ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది. భారత్‌తో పాటు బంగ్లాదేశ్, మయన్మార్, పాకిస్తాన్‌లకు చెందిన వీరంతా ఘూంజీ, హెల్మాండ్, కాందహార్, నిమ్రుజ్, పక్టికా, జబుల్ ప్రావిన్స్‌లలో శిక్షణ పొందుతున్నట్లు ఆ నివేదిక తెలిపింది.

**అప్రమత్తంగా ఉండాల్సిందే**

అల్ జవాహరీ అంతమైన వార్త భారత్‌కు మంచిదే అయినా, ప్రస్తుతం తాలిబన్లతో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా వైదొలగి, తాలిబన్లులు పాలనా పగ్గాలు చేపట్టాక భారత ప్రభుత్వం మన పౌరులు, అధికారులను దాదాపుగా వెనక్కి తీసుకొచ్చింది. తాలిబన్లు ఇతర ఉగ్రవాద మూకలకు ఇంకా ఆశ్రయం కొనసాగిస్తున్నారనే జవాహరీ ఉదంతం చెబుతోంది. ఈ నేపథ్యంలో భారత్ మానవతా సాయం కొనసాగిస్తూనే అఫ్ఘాన్ భూభాగం నుంచి నడుస్తున్న ఉగ్రవాద కార్యకలాపాలపై కన్నేసి ఉంచాలి. 1990లలో అల్ ఖైదా నేతలకు ఆశ్రయమిచ్చి, సెప్టెంబర్ 11 దాడులకు ప్రణాళికలు రచించేందుకు సాయం చేసింది అఫ్ఘనిస్తాన్లో అప్పటి తాలిబన్ల ప్రభుత్వమేనని మరిచిపోరాదు. ఇప్పుడు అదే తరహాలో అతివాద సంస్థలకు అఫ్ఘనిస్తానో తాలిబన్లు ఆశ్రయమిస్తున్నారా అనేది అమెరికా సహా అనేక దేశాల ఆందోళన.

మరోవైపు జవాహరీ మరణించినట్లు తమ దగ్గర ఆధారాలు లేవని అఫ్ఘనిస్తాన్ చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. ఆయన మృతి చెందినట్లు వచ్చిన వార్తపై దర్యాప్తు జరుపుతామని చెబుతున్నారు. అతన్ని హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు బైడెన్ స్వయంగా ప్రకటించినా తాలిబన్లు ఇలా చెప్పడం వెనుక కారాణాలు ఏమై ఉండొచ్చో ఊహించడం కష్టమేదీ కాదు. ఏదేమైనప్పటికీ అఫ్ఘనిస్తాన్‌లో జవాహరీ ఉనికి కనిపించడంతో తాలిబన్లు తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారనేది సుస్పష్టం. కాందహార్ విమానం హైజాక్ ఉదంతంలో తాలిబన్ల పాత్ర, భారత్ మీద వారి ఆలోచన విధానం ఏమిటో తెలిపోయింది.

జవాహరీ వారసుడు ఎవరన్న దానిపైనే అల్ ఖైదా భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. అమెరికా, ఇతర దేశాలు అనేక ఏళ్లుగా చేస్తున్న దాడులతో ఇప్పటికే ఆ ఉగ్రమూక చాలావరకు దెబ్బతింది. అల్ ఖైదా మనుగడ కష్టమేనన్నది నిపుణుల అభిప్రాయం. జవాహరీ హతమవడంతో తదుపరి అధినేతగా బాధ్యతలు చేపట్టబోయేదెవరన్న ప్రశ్న ఆసక్తి రేకెత్తిస్తోంది. అల్‌ఖైదాలో అగ్ర నేతలుగా ఉన్న సైఫ్ అల్ అదెల్, అబ్దుల్ రెహ్మాన్ అల్ మఘ్రేబీ, యాజిద్ మెబ్రాక్, అల్ షబాబ్ సంస్థకు చెందిన అహ్మద్ దిరియేల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరిలో సైఫ్ అల్ అదెల్ ముందు వరుసలో ఉన్నాడు. 1998లో దారుస్సలాం, టాంజానియా, నైరోబీ, కెన్యాల్లో అమెరికా రాయబార కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపినవారిలో సైఫ్ ఒకడు. నాటి దాడుల్లో దాదాపు 250 మంది దుర్మరణం పాలయ్యారు. సైఫ్ తలపై అమెరికా కోటి డాలర్ల రివార్డు ప్రకటించింది. సైఫ్ అల్‌ఖైదాకు కొత్త అధినేతగా వచ్చినా, ఇప్పట్లో ఆ సంస్థ పెద్దగా పుంజుకునే ఆనవాళ్లు కనిపించడం లేదు. అయినా మన దేశం అప్రమత్తంగా ఉండక తప్పదు..

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

**అల్ జవాహరీ అంతమైన వార్త భారత్‌కు మంచిదే అయినా, ప్రస్తుతం తాలిబన్లతో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి అమెరికా వైదొలగి, తాలిబన్లులు పాలనా పగ్గాలు చేపట్టాక భారత ప్రభుత్వం మన పౌరులు, అధికారులను దాదాపుగా వెనక్కి తీసుకొచ్చింది. తాలిబన్లు ఇతర ఉగ్రవాద మూకలకు ఇంకా ఆశ్రయం కొనసాగిస్తున్నారనే జవాహరీ ఉదంతం చెబుతోంది. ఈ నేపథ్యంలో భారత్ మానవతా సాయం కొనసాగిస్తూనే అఫ్ఘాన్ భూభాగం నుంచి నడుస్తున్న ఉగ్రవాద కార్యకలాపాలపై కన్నేసి ఉంచాలి.**




దేశాన్ని అస్థిర పరచడానికి, విధ్వంసం సృష్టించడానికి, ఒక వర్గం ప్రజల్లో అనైక్యత, విద్వేషభావనను కలిగించడానికి, వారిని రెచ్చగొట్టడానికి కొన్ని ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్న విషయం కొత్తేమీ కాదు. ఇది నిరంతర ప్రక్రియే. కానీ ఇటీవల కాలంలో వాటి కార్యకలాపాలు మరింత తీవ్రమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో మన నిఘా విభాగం, పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. వివిధ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతోంది. దాయాది దేశమైన పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఇంటర్ సర్వీస్ ఇంటలిజెన్స్) ఆధ్వర్యంలో ఉగ్రవాద సంస్థలు పనిచేస్తున్న సంగతి తెలిసిందే. వీటిల్లో ఒకటి ఐఎస్ఐఎస్ (ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా). భారతదేశాన్ని ముక్కలు చేయడమే దీని లక్ష్యం. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ సంస్థ కార్యకలాపాలు ఇటీవల కాలంలో దక్షిణ, పశ్చిమ భారత్‌కు విస్తరించాయి.

# ఉగ్రకుట్రల గుట్టు రట్టు

తాజాగా రాజధాని ఢిల్లీ నగరంలో మొహిసిన్ అహ్మద్ అనే నిందితుడిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అరెస్టు చేసింది. ఇతను బిహార్ రాజధాని పట్నా నివాసి. ఐఎస్ఐఎస్ క్రియాశీల సభ్యుడు. భారత్‌తో పాటు విదేశాల్లోని సానుభూతిపరుల నుంచి ఐఎస్ఐఎస్‌కు నిధులు సేకరించేవాడు. ఈ నిధులను సిరియా తదితర దేశాలకు క్రిప్టో కరెన్సీ రూపంలో పంపేవాడు. ఢిల్లీలోని బాట్లా హౌస్‌లో నివసిస్తున్న ఇతన్ని ఈ నెల 6న వలవేసి పన్నుకున్నారు. ఈ ఘటనతో తెలంగాణ నిఘా విభాగం కూడా అప్రమత్తమైంది. తెలంగాణలోనూ గతంలో ఎన్ఐఏ అనేక మంది ఐఎస్ఐఎస్ సానుభూతిపరులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోని వివిధ షాపింగ్ మాల్స్‌తో పాటు రద్దీ ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించాలని పన్నిన కుట్రలను ఎన్ఐఏ భగ్నం చేసింది. దీంతో మొహిసిన్‌కు ఇక్కడ ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయన్న విషయమై రాష్ట్ర పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఎన్ఐఏ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిసింది. ఈ ఏడాది జూలై మొదటి వారంలో తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉగ్రవాద లింకులను పోలీసులు గుర్తించారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. యువతకు కరాటే శిక్షణ పేరుతో ఒక సంస్థను ఓ వ్యక్తి నడుపుతున్నాడు. దీనిపై పోలీసులు నిఘా ఉంచగా కరాటే ముసుగులో తీవ్రవాద భావజాలాన్ని అక్కడ నూరిపోస్తున్నట్లు వెల్లడైంది. అంతేకాక ఉగ్రవాద కార్యకలాపాలపై శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం అందింది.

కర్ణాటకలో కూడా ఐఎస్ఐఎస్ ఉనికిని గుర్తించారు. రాష్ట్రంలో ముగ్గురిని ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఉత్తర కన్నడ జిల్లా భత్కల్ పట్టణంలో ఆ సంస్థకు చెందిన కార్యకర్త జుఫ్రీ జవాహర్‌ని ఎన్ఐఏ అధికారులు ఆగస్ట్ మొదటి వారంలో అరెస్టుచేశారు. ఇతను నకిలీ ఐడీలను సృష్టించి సమాచారాన్ని ఐఎస్ఐకి చేరవేస్తున్నాడు. అబు హజీర్ అల్బద్రి అనే సంస్థ పేరుతో సమాచారాన్ని దక్షిణాది భాషల్లోకి అనువదించి పంపుతున్నాడు. తుంకూరులో మరో ఇద్దరిని అరెస్టు చేశారు. ఇక్కడ గల యునానీ వైద్య కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న మహారాష్ట్రకు చెందిన విద్యార్థిని అరెస్టు చేశారు. మంగళూరులో దీప్తి మార్లా అలియాస్ మర్యం అనే ఒక ఐఎస్ఐఎస్ కార్యకర్తను అరెస్టు చేశారు. ఈమె అనస్ అబ్దుల్ రహిమాన్ భార్య. ఆమె బావ అయిన ఉల్లాల్‌కు చెందిన ఒమర్ అబ్దుల్ రెహమాన్ సహా ఐఎస్ఐఎస్‌తో సంబంధం ఉన్న నలుగురినీ అరెస్టు చేశారు. మస్తికట్టకు చెందిన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బీఎం ఈదినబ్బ బంధువైన నింతుడిని కూడా అరెస్టు చేశారు. అంతకుముందు మరో 11 మందిని కర్ణాటక పోలీసులు అరెస్ట్ చేశారు. కర్ణాటకతో పాటు మహారాష్ట్ర, బిహార్, గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోని 13 అనుమానిత ప్రదేశాల్లో ఎన్ఐఏ దాడులు చేసింది. ఇండియన్ పీనల్ కోడ్‌లోని 153ఏ, 153 బీ, ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టంలోని

18, 18బీ, 38, 39, 40 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసింది. మధ్యప్రదేశ్‌లోని భోపాల్, సెరెన్, గుజరాత్‌లోని సూరత్, భరూచ్, నవప్రీ, అహమ్మదాబాద్, బిహార్‌లోని అరారియా, మహారాష్ట్రలోని నాందేడ్, కొల్హాపూర్, యూపీలోని దేవబంద్ జిల్లాల్లో దాదులు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులో అరెస్టయిన సాదిక్ బట్చా అనే వ్యక్తిని అరెస్టు చేసిన కేసులో తిరువనంతపురంలో కూడా సోదాలు చేశారు. నిందితులు సాధారణ ప్రజలతో పాటు పోలీసు అధికారులను బెదిరించేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. నిందితులు ఖిలాఫత్ పార్టీ ఆఫ్ ఇండియా, ఖిలాపత్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, మేధావి విద్యార్థులు వంటి సంస్థలను ఏర్పాటుచేసి భారతదేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమాధికారానికి భంగం కలిగించేందుకు కుట్రలు పన్నారు. నిషేధిత ఐఎస్ఐఎస్, దానిష్, అల్‌ఖైదా తదితర ఉగ్రవాద సంస్థలతో నిందితులు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు.

ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు దేశంలో విధ్వంసం సృష్టించడానికి యత్నించడంతో పాటు భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులపైనా దాడులు జరుపుతున్నారు. జూలై 26న దక్షిణ కన్నడ జిల్లా బెల్లారే గ్రామంలో బీజేపీ యువ నాయకుడు ప్రవీణ్ నెట్టూరిని ముగ్గురు వ్యక్తులు దారుణంగా నరికి చంపారు. మోటారు సైకిలుపై వచ్చిన దుండగులు పౌల్ట్రీ దుకాణం నుంచి బయటకు వస్తున్న ప్రవీణ్‌పై మూకుమ్మడిగా దాడి చేసి కర్కశంగా నరికి చంపారు. ఈ కేసుకు సంబంధించి మహ్మద్ షఫిక్, జాకీర్ నవనూర్, సద్దాం, హారిస్ అనే నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. దక్షిణాదిన గల ఏకైక బీజేపీ పాలిత రాష్ట్రం కర్ణాటకలో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. దాడుల పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలగజేసి కమలం పార్టీ పేరుప్రతిష్టలను దెబ్బతీయాలన్నది వారి అసలు లక్ష్యం. అందుకే కర్ణాటకపై వారు దృష్టి సారించారు. పాకిస్తాన్ సరిహద్దు రాష్ట్రమైన జమ్ముకశ్మీరులో ఐఎస్ఐఎస్ కార్యకలాపాలు తీవ్రంగా ఉన్నాయి. తాజాగా కశ్మీర్ లోయలోని అనంతనాగ్ జిల్లాలో ఒక ఉగ్రవాద సానుభూతిపరుడిని అరెస్టు చేశారు. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అనే తేడా లేకుండా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాడులు చేసేందుకు ఉగ్రవాద సంస్థలు కుట్రలు పన్నుతున్నాయి. విద్యకు దూరమైన, పేద యువకులను ప్రలోభపెట్టి, వారిలో ద్వేషభావాన్ని రెచ్చగొట్టి విధ్వంసానికి పురిగొల్పుతున్నాయి. తద్వారా జాతి నిర్మాణంలో భాగస్వామ్య పాత్రను పోషించాల్సిన, ఎంతో భవిష్యత్తు గల అమాయక యువత బలి అవుతోంది.

అంతర్జాతీయంగా అమెరికా తదితర పాశ్చాత్య దేశాలు ఐఎస్ఐఎస్‌పై ఉక్కుపాదం మోపుతున్నాయి. దీంతో దానికి ఊపిరాడటం లేదు. నిఘా, దాడుల కారణంగా కొత్తగా యువకులు దీనిలో చేరేందుకు ఇష్టపడటం లేదు. దీంతో ఐఎస్ఎస్ క్రమంగా బలహీనపడుతోంది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో ఉగ్రవాద సంస్థ అధినేత అల్ జవాహరీని అమెరికా మట్టుబెట్టింది. దీంతో ఐఎస్ఐఎస్ శ్రేణుల్లో నిరాశ, నిరాసక్తత ఏర్పడింది. దీనికితోడు నిధుల కొరత వెంటాడుతోంది. ఫలితంగా కొత్త నియామకాలు, నిధుల సేకరణ వంటి అంశాలపై అగ్ర నాయకత్వం దృష్టి సారించింది. బలహీనమవుతున్న సంస్థను తిరిగి గాడిలో పెట్టి, శ్రేణుల్లో ధైర్యాన్ని నింపేందుకు నాయకత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే భారత్‌పై దృష్టి సారించింది. మన నిఘా వ్యవస్థలు అప్రమత్తంగా ఉండటం, వివిధ విభాగాల మధ్య సమన్వయం కారణంగా దాని ఎత్తులు పారడం లేదు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

**వార్తా విశేషాలు**

# పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం




**నారాయణపేట:** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలోని శ్రీ కేశవ శిశు మందిర్‌లో యశోద ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో సేవాభారతి నిర్మించిన నూతన తరగతి గదుల భవనాన్ని ఆగస్ట్ 7న యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ టి. దేవేందర్‌రావు ప్రారంభించారు. మొదటి అంతస్తులోని తరగతి గదులను ఆర్ఎస్ఎస్ క్షేత్ర (ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక) ప్రచారక్ సుధీర్ షెనామ్ ప్రారంభించారు.

అనంతరం దేవేందర్‌రావు మాట్లాడుతూ 'నేను కూడా దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచే ఈ స్థాయికి వచ్చాను. ఇక్కడ ఉన్న తల్లులను, విద్యార్థులను చూస్తుంటే నాకు మా అమ్మ గుర్తుకొస్తోంది' అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జీవితంలో చదువు చాలా ముఖ్యమైనదని, చదువుతోనే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామని తన అనుభవపూర్వక పాఠాలను విద్యార్థులతో పంచుకున్నారు.

ఈ పాఠశాల గ్రామస్థుల సమష్టి కృషితో 1989లో ఏర్పడిందని, చుట్టుపక్కల మారుమూల గ్రామాల్లోని విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్యను, చక్కని సంస్కారాన్ని అందిస్తూ ముందుకు సాగుతోందని క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ అన్నారు. ఇది కేవలం పాఠశాలగానే కాకుండా ఇక్కడి స్థానికుల ఎదుగుదలకు అవసరమైన సేవా కార్యక్రమాలనూ చేపట్టాలని కోరారు.

పాఠశాల నిర్మాణంలో గ్రామస్థుల సమష్టి కృషి ఉండడం అభినందనీయమని, అందరి చేతులతో స్వయంగా నిర్మించిన పాత పాఠశాల భవనం మందిరంతో సమానమని, ఇందులోని పిల్లలు దైవసమానులని క్షేత్ర ప్రచారక్ సుధీర్ షెనాయ్ అన్నారు. 16 సంవత్సరాల్లోపు మనం పొందిన సంస్కారమే జీవితాంతం మనల్ని ముందుకు నడిపిస్తుంది. సేవాభారతి నిర్వహించే పాఠశాలలో చదువుతో పాటు చక్కని సంస్కారమూ, జాతీయతా భావాలు పెంపొందుతాయి. మారుమూల గ్రామాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య, చక్కని సంస్కారం అందించటానికి కృషి చేస్తున్న పాఠశాల బృందాన్ని, భవన నిర్మాణానికి సహకారం అందించిన దేవేందర్‌రావును సుధీర్ అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి, సేవాభారతి కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పాఠశాల కార్యకారిణి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ శ్రీధర్, ప్రాంత సేవాప్రముఖ్ వాసు, విభాగ్ సంఘచాలక్ శ్రీనివాసరెడ్డి, విభాగ్ ప్రచారక్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. ★

# సాందీపని డ్రైవింగ్ శిక్షణ స్కూల్ ప్రారంభం

**మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ పట్టణం బండమీదిపల్లిలోని సాందీపని ఆవాస ప్రాంగణంలో డ్రైవింగ్ శిక్షణ స్కూల్‌ను ఆగస్టు 7న ఆర్ఎస్ఎస్ క్షేత్ర (ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక) ప్రచారక్ సుధీర్ షెనాయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాందీపని ఆవాస కార్యవర్గం, సేవాభారతి ప్రాంత కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ఎస్ క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్, విభాగ్ సంఘచాలక్ శ్రీనివాసరెడ్డి, ప్రాంత ప్రచారక్ శ్రీధర్, ప్రాంత సేవాప్రముఖ్ వాసు, విభాగ్ ప్రచారక్ శివశంకర్, జిల్లా ప్రచారక్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. ★

కథ

చరిత్ర పుటల్లోంచి నడిచొచ్చిన పురాతన విగ్రహంలా ఉందామె.

దుఃఖభారంతో అడుగు ముందుకు వేయలేకపోతోంది.

ఆరేళ్ల ముని మనవడు అనిరుధ్ ఆసరాతో బయటికి నడిచింది.

'సంపత్ బాబూ అమర్ రహే!' నినాదాలు హోరెత్తుతున్నాయి.

చైనా సరిహద్దు నుంచి సూర్యాపేటకు చేరుకున్న సంపత్ దివ్యపేటికను ఇంటిముందు వేసిన షామియానాలో ఉంచారు. వెంటవచ్చిన సైనికులుచుట్టూ నిలబడ్డారు. సంపత్ భార్య కళ్లల్లో నీరింకిపోయింది. తల్లి ఒళ్లో కూచుని అమాయకంగా తండ్రి భౌతిక కాయం వంక చూస్తున్నాడు అనిరుధ్.

జనం బారులు తీరి నివాళులర్పించారు.

ఎనభై ఆరేళ్ల ఎల్లమ్మ శవపేటికపైకి వంగి, మనవడి మొహంలోకి చూసింది.

ఆమె కళ్లనుంచి రెండు నీటిబొట్లు జారిపడ్డాయి.

ఓ సైనికుడు ఆమెను పక్కకు తీసుకొచ్చి కుర్చీలో కూచోబెట్టాడు.

'అసలేం జరిగింది బిడ్డా?' అదే సైనికుణ్ని అడిగింది.

శ్రీకాకుళానికి చెందిన ఆ సైనికుడు చెప్పటం మొదలుపెట్టాడు.

* * *

లద్దాఖ్. భారత్–చైనా సరిహద్దు. డిస్ప్యూటెడ్ టెరిటరీ.

చైనా సైనికులు భారత భూభాగంలోకి ప్రవేశించి, టెంట్లు వేశారు. భారత సైనికులు హెచ్చరించినా వినలేదు. చూస్తుండగానే మరో మూడొందల మంది చైనా జవాన్లు అక్కడికి చేరుకున్నారు. వాళ్లందరి చేతుల్లో ఇనపరాడ్లు ఉన్నాయి. 1962 నాటి ఒప్పందం ప్రకారం...'స్టాండాఫ్' స్థితిలో ఆయుధాలు ఉపయోగించకూడదన్న స్పృహతో కూడిన వ్యూహాత్మక పన్నాగం అది.

సమాచారం అందుకున్న కల్నల్ సంపత్ కుమార్ వందమంది భారత జవాన్లతో అక్కడికి చేరుకుని, టెంట్లు ఖాళీ చెయ్యాలని హెచ్చరించాడు.

టెంటులోంచి బయటికొచ్చిన చైనా సైనికుడు నిర్లక్ష్యంగా ప్రశ్నించటంతో పాటు కల్నల్ మీద చెయ్యివేసి, వెనక్కి తోశాడు. తూలి పడబోయి, నిలదొక్కుకున్నాడు సంపత్.

భారత్ సైనికుల్లో సహనం బద్దలైంది. టెంటును పీకెయ్యటానికి ప్రయత్నించారు. డ్రాగన్లు ఇనప రాడ్లతో దాడిచేశారు.

ప్రత్యర్థులు ఎక్కువ మంది ఉన్నా భారత వీరులు వెనకడుగు వెయ్యలేదు. రాళ్లతోనే ఎదురుదాడికి దిగారు. చిమ్మచీకట్లో పోరు హోరెత్తింది.

రాళ్లు దొరక్క భారతసైన్యం ముష్టిఘాతాలతోనే సమాధానమివ్వసాగింది.

పరిస్థితుల్ని అంచనా వేస్తూ, సహచరులకు బాసటగా నిలిచాడు సంపత్. తోపులాటలో ఇరు వర్గాలూ గాల్వన్ లోయ అంచుకు చేరుకున్నాయి. దాదాపు పదిహేనుమంది సైనికులు లోయలోకి పడిపోయి, తన కళ్లముందే వీరమరణం పొందటంతో కల్నల్‌లో కోపం కట్టలు తెంచుకుంది.

నష్టనివారణకు ఏదో ఒకటి చేయాలనుకున్నాడు. దూరంగా పడి ఉన్న ఇనపతీగ మెదడులో మెరుపుతీగై మెరిసింది. హెల్మెట్ లైట్ వెలుగులో చుట్టూ చూశాడు.

భారత జవాన్లలో ఎక్కువ మంది లోయ అంచుకు



చేరువలో ఉన్నారు. అభిముఖంగా నిలబడిన చైనా జవాన్లు సావకాశంగా దాడి చేస్తున్నారు.

సింహంలా దూసుకెళ్లిన సంపత్... ఓ సహచరుడి సహకారంతో ఇనప తీగను ఆ చివర్నించి ఈ చివరి వరకు ప్రత్యర్థుల కాళ్లకు తాటించి, బలంగా దాన్ని వెనక్కి లాగాడు. పాతిక ముప్పయ్ మంది చైనా సిపాయిలు బిళ్లపాటుగా లోయలోకి పడిపోయారు.

భారతసైన్యం జూలు విదిలించింది. శత్రు మూకను తరిమికొడుతూ టెంటు దాకా చేరుకుని, దాన్ని ఊడ బీకి తగలబెట్టింది. వెనకడుగు వేసినట్టు నటించిన చైనా బలగాలు ప్రతిదాడిలో భాగంగా సంపత్‌ను ఏకాకిని చేసి, మట్టుబెట్టాయి.

'తెల్లారాక చూస్తే, మనవాళ్లు ఇరవై మంది వీరమరణం పొంది ఉన్నారు. వాళ్లల్లో కల్నల్ సార్ కూడా ఉండటం చూసి, మా గుండెలు తరుక్కు పోయాయి' మరో తెలుగు సైనికుడు చెప్పిన మాటలు ఎల్లమ్మ చెవుల్లో సైరన్లు మోగిస్తున్నాయి.

* * *

సైరన్ల మోత క్రమంగా దగ్గరైంది.

అధికారులూ ప్రజాప్రతినిధులూ పోలీసులూ చేరుకున్నారు.

అంతిమయాత్ర మొదలైంది. వేలాది జనం వెంట నడిచారు.

వెళ్లలేని ఎల్లమ్మ మెల్లగా ఇంట్లోకి నడిచింది. హాల్లోని గోడకు రెండు ఫొటోలు వేలాడుతున్నాయి. ఆమెకు దూరమైన భర్త, కొడుకు. ఇప్పుడా పక్కన మనవడి ఫొటో చేరబోతోంది!

కళ్లకు నీటిపొర అడ్డు పడుతుండగా... ఆమె తన కొడుకు కొమురయ్య ఫొటో మీద చెయ్యి వేసింది.

కొడుకు జ్ఞాపకాలు జానపద గీతాలై గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

దాదాపు పదిహేనేళ్ల క్రితం...

సూర్యాపేటలోని ప్రభుత్వ కళాశాల మైదానం. లక్ష మందికిపైగా జనం. కొమురయ్య వేదికనెక్కి కంఠం విప్పాడు...

*'ఊరుగాసే తల్లి ఉరిమురిమి సూడంగ*
*ఉరిమురిమి సూసే తల్లి బోనమొండింది*
*బోనాల పండుగ నా తెలంగాణ*
*శివసత్తుల ఆట నా తెలంగాణ*
*నాగేటి సాళ్లల్ల నా తెలంగాణ*
*నవ్వేటి బతుకుల్ల నా తెలంగాణ...'*

కొమురయ్య పాట ఊరూరా మార్మోగింది. తనో సాంస్కృతిక సమరయోధుడై జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా విస్తరింపజేస్తాడని కలలు కన్నారు. అవి సాకారం కాకుండానే కనుమరుగయ్యాడు.

కొడుకు జ్ఞాపకాలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, ఆమె నిలబడలేకపోయింది.

కళ్లు తుడుచుకుని, భర్త అంజయ్య ఫొటోను చేతుల్లోకి తీసుకుని, మంచం మీద కూచుంది.

ఆమె స్మృతిపథం సాయుధపోరాటమై రెక్క విప్పింది...

* * *

విసునూరు దేశ్‌ముఖ్ అరాచకం రాజ్య మేలుతున్న కాలం!

పక్కనున్న కడవెండి గ్రామం గుక్కపట్టి ఏడుస్తున్న



పసిగుడ్డులా ఉంది. దేశ్‌ముఖ్ తల్లి కడవెండిలోనే తిష్ఠ వేసి, ప్రజల్ని లూటీ చేసేది. దౌర్జన్యంగా భూములు లాక్కునేది. ఎదురు తిరిగిన వారిని...ఆమె పెంచి పోషించే గూండాలు చిత్రహింసలు పెట్టేవారు.

మరోవైపు రజాకార్లు, పోలీసులు నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడేవారు.

భువనగిరిలో ఆంధ్ర మహాసభ జరిగిన తర్వాత, అక్కడి తీర్మానాల సారాంశం గాలిలో పరిమళమై వ్యాపించి మెల్లగా గ్రామాలకు చేరింది. ప్రజల్లో ప్రతీకార జ్వాలలు రాజుకున్నాయి.

1945 జూలై...

దేశ్‌ముఖ్ మామ కనుసన్నల్లో నలభైమంది గూండాలు కడవెండి గ్రామ నాయకుల్ని మట్టు బెట్టడానికి సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు వందమంది ఎరమరెడ్డి మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రదర్శనగా బయల్దేరారు. గొర్రెల మందను దొడ్డిలో తోలి అప్పుడే ఇంటికివచ్చిన దొడ్డి కొమురయ్య ఊరేగింపులో అగ్రభాగాన నిలిచాడు.

అతని మిత్రుడు పదహారేళ్ల అంజయ్య కూడా జత కలిశాడు.

'విసునూరు దేశ్‌ముఖ్ దౌర్జన్యాలు నశించాలి, గూండాల దాడుల్ని ఎదుర్కొంటాం' అని నినాదాలిస్తూ ఉప్పెనలా ముందుకు సాగారు.

ప్రదర్శన బొద్రాయికి చేరుకునే సరికి మరో రెండొందల మంది వచ్చి చేరారు.

అప్పటికే గడీ ముందు పాఠశాల భవనంలో నక్కి ఉన్న గూండాలు ఎలాంటి హెచ్చరికలు లేకుండా జనసైన్యంపై విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. దొడ్డి కొమురయ్య పొట్టలోకి తుపాకిగుళ్లు దూసుకెళ్లాయి. బయటకు వేలాడుతున్న పేగుల్ని చేతుల్తో పట్టుకొని 'ఆంధ్ర మహాసభకు జై' అంటూ నేలకొరిగాడు. అంజయ్య నేలమీద కూలబడి స్నేహితుడి తలను ఒళ్లోకి తీసుకున్నాడు. జనం వెనక్కి తగ్గలేదు. ముక్త కంఠంతో సింహగర్జన చేశారు. అంజయ్య బాణంలా దూసుకుపోయి, గ్రామస్థులతో కలసి గూండాల మీద విరుచుకుపడ్డాడు. ముష్కరులు తోక ముడిచారు.

దొరసాని మాటువేసి, అంజయ్యను చిత్ర హింసలు పెట్టింది. అతనిలో దుఃఖం పెల్లుబికింది. అది క్రోధంగా మారింది. దోపిడీకి వ్యతిరేకంగా పోరా డాలన్న సంకల్పం దృఢపడింది. నాయకులతో కలసి తిరుగుతూ, గెరిల్లా సమర వ్యూహాలు నేర్చుకుంటూ జీవితాన్ని ఉద్యమంతో ముడివేసుకున్నాడు.

ఆరోజు రాత్రి ఊరవతలి బావి దగ్గర జరిగిన రహస్య సమావేశంలో మొండ్రాయి, రామవరం గ్రామాల్లోని సమస్యలపై చర్చించారు. భూస్వాములైన కడార్ సోదరులు ప్రజల శ్రమను నిలువుదోపిడీ చేస్తుండటాన్ని తీవ్రంగా పరిగణించారు.

రైతులు వెట్టిచేసి పొలాలు దున్ని పెట్టాలి. చాకలి వారు ఉచితంగా బట్టలుతకాలి. ఉత్తరాలు తీసు కెళ్లాలి. కచ్చడాల ముందు పరుగెత్తాలి. మంగలివారు తాటివనం నుంచి కల్లుకుండలు మోసుకురావాలి. పని వాళ్లందరికీ క్షౌరాలు చెయ్యాలి. నెలకోసారి భూస్వాముల గేదెలకు, దున్నపోతులకు కూడా క్షౌరం చెయ్యాలి!

మహిళలు నాట్లు వేయాలి. కలుపు తీయాలి. పసిపిల్లల తల్లులు తమ బిడ్డలకు పాలివ్వటానికి కూడా ఇళ్లకు వెళ్లటానికి లేదు. చేపుకొచ్చిన వారి పాలిండ్లను పిండించి పొలంలోనే పారబోయించే వారి కర్కశత్వం గురించి విని, అంజయ్య ఆవేశంతో ఊగిపోయాడు. పొలాలు సందర్శించి ఆ బాధలకు గురవుతున్న మహిళలకు ధైర్యం చెప్పాలని తీర్మానం చేశారు.

మరుసటి రోజే పదిమంది కుర్రాళ్లతో కలిసి మొండ్రాయిలోని బావి దగ్గర పొలాల్లోకి వెళ్లారు. తలా ఒక మడిలోకి చేరుకున్నారు. అంజయ్య వెళ్లిన పొలంలో పదీపదిహేను మంది మహిళలు, బాలికలు నడుం వంచి పని చేస్తున్నారు. భూస్వామి తొత్తులు నలుగురైదుగురు గట్టుమీద నిలబడి పెత్తనం చలాయిస్తున్నారు. అంజయ్య నిశ్శబ్దంగా అంతా గమనిస్తున్నాడు.

మధ్యాహ్నం మూడు దాటుతుండగా, ఊరివైపు నుంచి ఒకతను ఆ పొలం కాడికి చేరుకున్నాడు. అతని చేతుల్లో ఓ చంటిపాప– ఏడెనిమిది నెలలుంటాయేమో– గుక్క పట్టి ఏడుస్తోంది.

'లచ్చిమీ, మబ్బుల పాలిచ్చి పొలానికచ్చినవ్. బిడ్డ గుక్కపట్టి ఏడుస్తాంది. ఓ పాలిటొచ్చి పాలియ్యే' గట్టు మీద నిలబడి తన భార్యవైపు చూస్తూ పెద్దగా అరిచి చెప్పాడు.

లక్ష్మి తలెత్తి, భర్త చేతుల్లోని బిడ్డను చూసింది. తలతిప్పి, గట్టునున్న రాక్షసుల వంక చూసింది. వాళ్లు కర్రలు చూపిస్తూ, కళ్లతో బెదిరించారు. ఆమె లేవబోయి, ఆగిపోయింది.

చంటిదాని ఏడుపు గాల్లో తేలివచ్చి కూలీల గుండెల్లో ఫిరంగులు పేలుస్తోంది. ఆమె పక్కనే ఉన్న పన్నెండేళ్ల ఎల్లమ్మ పని చేస్తూనే చుట్టూ చూస్తోంది. బాల్యంలోనే తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్న ఎల్లమ్మను తాత సాకుతున్నాడు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండ టంతో కుటుంబ భారాన్ని ఎల్లమ్మే భుజాన వేసు కుంది. పనులకు పోయి, పావలా బేడా కూడ బెడుతోంది.

భర్త కేకలు పెడుతున్నా లక్ష్మి స్పందించక పోవటంతో, ఎల్లమ్మ 'పిల్ల పానం పొయ్యేట్టుంది. ఎల్లక్కా' అంది.

'అల్లు రాచ్చసులే. ఆల్ల సంగతి నీకు దెల్వదా ఏంది?' అంది లక్ష్మి.

చటుక్కున లేచింది ఎల్లమ్మ. గబగబా గట్టుకు చేరుకుని, అతని చేతుల్లోని పాపను తన చేతుల్లోకి తీసుకుని, తల్లి దగ్గరకు తీసుకొచ్చింది. పాముల్లా పాక్కుంటూ వచ్చారు తొత్తులు. వాళ్ల కన్నా ముందే చేరుకుని, పాపను లక్ష్మి పొత్తిళ్లలో ఉంచింది ఎల్లమ్మ.

తల్లి ఆరాటంగా బిడ్డను గుండెలకు హత్తుకుంది.

అమృతధారలు గొంతులోకి జారటంతో పాప ఏడుపు మానింది.

నలుగురు తొత్తులు లక్ష్మిపై దాడి చేయబోయారు. ఎల్లమ్మ అమాంతం తల్లీబిడ్డల మీదికి గొడుగులా వంగింది. నాలుగు కర్రలు అంజమ్మ వీపుమీద దాడి చేశాయి.

నిర్దాక్షిణ్యంగా కొడుతున్నారు. తోటి కూలీలు నిస్సహాయంగా చూస్తున్నారు. ఎల్లమ్మ జాకెట్టు చిరిగి



రక్తం కారుతోంది. అయినా, తల్లీబిడ్డలకు రక్షణ కల్పిస్తూనే ఉంది.

గట్టుకు అవతలి చేలో నిలబడి అంతా చూస్తున్న అంజయ్య ఈలవేసి దళసభ్యుల్ని పిలిచాడు. వాళ్లు చేరుకునే లోపే తను చేలోకి దిగాడు. గూండాల చేతుల్లోని కర్రలు లాక్కున్నాడు. కుడిచేతి పిడికిలి బిగించి, ఒక దుండగుడి దవడ మీద బలం కొద్దీ కొట్టాడు. వాళ్లు ఎల్లమ్మను వదిలేసి అంజయ్య మీద దాడి చేశారు. పరుగెత్తుకు వచ్చిన దళసభ్యులు తొత్తుల తిత్తి తీశారు.

పొలిస్తున్న తల్లి రొమ్ములపై కట్టెతో దాడిచేసిన దుండగుణ్ని అంజయ్య కుళ్లబొడిచాడు. బురదలో పడిపోయిన వాడి తలపై పెద్ద బండరాయి విసిరాడు. అతని ప్రాణం గాల్లో కలిసిపోయింది.

తొత్తులు పారిపోయి భూస్వామికి చెప్పారు. ఆయన రాత్రికి రాత్రే గుర్రంపై వెళ్లి మున్సిఫ్ మేజిస్ట్రేటును, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరును కలిశాడు.

మరుసటిరోజు పొద్దున్నే లారీ నిండా రిజర్వు పోలీసులు, గూండాలు కడవెండి చేరుకున్నారు. ఇంటింటినీ గాలించారు. అంజయ్య ఆచూకీ లభించకపోవటంతో అతని తల్లిని బొడ్రాయి దగ్గరకు లాక్కొచ్చి, హింసించటం మొదలు పెట్టారు. దళసభ్యుడి ద్వారా విషయం తెలుసుకున్న అంజయ్య తనే వచ్చి లొంగిపోయాడు. మొత్తం పన్నెండు మందిని అరెస్టు చేసి, ధర్మాపురం క్యాంపు పోలీసులకు అప్పజెప్పారు.

రాత్రి పదిగంటల వేళ... అంజయ్యను ఓ డేరాలోకి తీసుకెళ్లారు. అక్కడ మకాం వేసి ఉన్న ఎస్సై, సీఐల ఎదుట ధీమాగా నిలబడ్డాడు అంజయ్య. అతని ఆత్మస్థైర్యం... సీఐకి కంపరం కలిగించింది.

'ఏరా, భూస్వాములకే ఎదురెల్తవా?' గద్దించాడు సీఐ.

'మాతనీ, బూమాతనీ గౌరవించనివాడు బూసామెలా అవుతడు?' ఎదురు ప్రశ్నించాడు.

సీఐ సైగతో జవాన్లు అంజయ్యను నేల మీద బోర్లా పడుకోబెట్టారు. ఓ జవాను అతని నడుం మీద కూచుని, అంజయ్య రెండు అరికాళ్లనూ ఎత్తిపట్టుకున్నాడు. ఎస్సై లాఠీతో కొట్టడం మొదలు పెట్టాడు. అంజయ్య పంటిబిగువున బాధను భరిస్తున్నాడు. అరవై డెబ్భైయ్‌సార్లు కొట్టినా సీఐ అహం శాంతించ లేదు. అంజయ్య అరికాళ్లు రక్తంతో తడిసిపోయాయి.

జవాన్లు అతన్ని లాక్కెళ్లి, మరో డేరాలో మిగతా వారితోపాటు పడేశారు.

రెండురోజుల పాటు లేవలేకపోయాడు. పోలీసుల చిత్రహింసలు ఆగలేదు.

భూస్వామి అక్కడికి వచ్చినరోజు... అంజయ్యతో మూత్రం తాగించారు. జవాన్ల వృషణాలను నోటిలో చొప్పించారు. పాకీదొడ్డిని శుభ్రం చేయించారు.

జవాన్లు దయదలచి పెట్టిన జొన్నసంకటితోనే ప్రాణం నిలుపుకొన్నాడు అంజయ్య.

కళ్లు పీక్కుపోయాయి. గడ్డం పెరిగింది. బట్టలు మైలపడ్డాయి. శవంలా తయారయ్యాడు.

ఆంధ్రమహాసభ సభ్యుల కృషి ఫలించింది.

అరెస్టయిన వారంతా పద్దెనిమిది రోజుల ఆ నరకం నుంచి బయటపడి, ఇంటిబాట పట్టారు.

అంజయ్య ఇంటికి చేరుకునేసరికి తల్లి మట్టిలో కలిసిపోయింది.

నిస్త్రాణగా నులకమంచంపై వాలిపోయాడు.

ఈ విషయం గ్రామాలన్నింటా పాకి, ఎల్లమ్మ చెవికి చేరింది.

ఆరోజు సాయంత్రానికి అంజయ్య ఇంటికి చేరుకుంది ఎల్లమ్మ. వెంట తెచ్చిన జొన్నన్నంలో పచ్చడి కలిపి అతనికి తినిపించింది. అన్నీ తానై సేవలు చేసింది. అంజయ్య క్రమంగా కోలుకున్నాడు.

కొమురయ్య పేరు పెట్టుకున్నాడు.

ఉపాధి నిమిత్తం అక్కడా ఇక్కడా తిరిగి చివరికి సూర్యాపేటలో స్థిరపడ్డాడు.

'పదిమంది కోసం బతకటమే పవిత్ర కార్యంరా' అని కొడుక్కి ఎప్పుడూ చెబుతుండేవాడు.

పాతికేళ్ల క్రితం అంజయ్య అనారోగ్యంతో మరణించిన నాటినుంచీ సంసారానికి ఎల్లమ్మే పెద్ద దిక్కయింది. కొమురయ్య, కోడలు రోడ్డు ప్రమాదంలో మరణించటంతో ఎల్లమ్మ కుంగిపోయింది.

మనవడు సంపత్ ఆమెను ఊరడించాడు. ధైర్యం చెప్పాడు. దేశం కోసం పాటు పడేందుకు సైనికుడిగా బాధ్యతలు స్వీకరించి, ఆమెకు నూతన జవసత్వాలు కల్గించాడు.

ఇప్పుడా మనవడు కూడా చైనా సరిహద్దుల్లో...

* * *

పురాతన శాఖ తవ్వకాల్లో బయల్పడిన

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా... నిజాం సంస్థానపు నిర్బంధం నుంచీ రజాకార్ల రక్కసిగోళ్ల నుంచీ ఆ ప్రాంతానికి విముక్తి లభించలేదు. పోలీసు చర్య తర్వాత కూడా స్వేచ్ఛ దొరకలేదు. బిగించిన పిడికిలి సడలించకుండా గ్రామాలకు గ్రామాలు ఉవ్వెత్తున ఉద్యమంలో భాగమై నిరంకుశ పోకడల్ని మట్టుబెట్టాయి. మిలటరీ–పోలీసు బలగాల కుయుక్తుల్ని నిర్వీర్యం చేశాయి.



ఊళ్లో వ్యాపించిన వదంతులను లక్ష్యపెట్టకుండా ఎల్లమ్మ అతనింట్లోనే ఉండిపోయింది.

సాయుధ పోరాటానికి పార్టీ ఇచ్చిన పిలుపు నందుకుని, రెండు నెలల తర్వాత మళ్లీ పోరుబాట పట్టాడు అంజయ్య. ఎల్లమ్మ కడవెండిలోనే ఉండి, మహిళా గెరిల్లా పోరాటంలో భాగం పంచుకుంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా... నిజాం సంస్థానపు నిర్బంధం నుంచీ, రజాకార్ల రక్కసిగోళ్ల నుంచీ ఆ ప్రాంతానికి విముక్తి లభించలేదు. పోలీసు చర్య తర్వాత కూడా స్వేచ్ఛ దొరకలేదు.

బిగించిన పిడికిలి సడలించకుండా గ్రామాలకు గ్రామాలు ఉవ్వెత్తున ఉద్యమంలో భాగమై నిరంకుశ పోకడల్ని మట్టుబెట్టాయి.

మిలిటరీ–పోలీసు బలగాల కుయుక్తుల్ని నిర్వీర్యం చేశాయి.

నాలుగు వేలమంది వీరుల ప్రాణత్యాగం అనంతరం... తెలంగాణలో తలెత్తి తిరగగల నూతన మానవుడు ఉదయించాడు. నాలుగేళ్ల తర్వాత అంజయ్య ఎల్లమ్మ మెడలో తాళి కట్టాడు. రెండేళ్ల తర్వాత పుట్టిన కొడుక్కి తన మిత్రుడి జ్ఞాపకార్థం

శిలాశాసనంలా కూచొని ఉంది ఎల్లమ్మ.

సూర్యాపేట నుంచి హైదరాబాదు నగరానికి చేరిందామె.

ఒకప్పుడు రజాకార్లపై నిప్పులు కురిపించిన ఆమె కళ్లల్లోని కాంతి క్రమంగా కొడిగడుతోంది.

'అవ్వా' అంటూ వచ్చి, ఒళ్లో కూచున్నాడు అనిరుధ్.

బాబు వెనకే వచ్చిన సంపత్ భార్య 'నేను ఆఫీసు కెళ్తున్న. బాబు జాగ్రత్త. ఏమన్న ఉంటే ఫోన్‌జెయ్యి' అని చెప్పి వెళ్లిపోయింది.


అనిరుధ్ తన చేతుల్లో ఉన్న చాక్లెట్లలోంచి ఒకదాని రేపర్ తీసి, అవ్వ నోట్లో పెట్టాడు.

ఆమె పెద్దగా నవ్వి, బోసినోటితో చప్పరించటం మొదలుపెట్టింది.

'మనమడా, నువ్వు పెద్దయినంక ఏంగావాలను కుంటున్నవ్?' సరదాగా అడిగిందామె.

అనిరుధ్ గలగలా నవ్వి, అంతలోనే సీరియస్‌గా మారి, కళ్లు తిప్పుతూ సమాధానం చెప్పాడు.

ఆ సమాధానం విన్న ఎల్లమ్మ కళ్లల్లో... మళ్లీ సూర్యోదయమైంది! ★



రాజగోపాల్ రెడ్డి

రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంటోంది. ఎన్నికలకు ఇంకా యేడాదిన్నర సమయం ఉండగానే వలసల పర్వం జోరందుకుంది. ఇది అధికార టీఆర్ఎస్‌కు తలనొప్పిగా పరిణమించింది. కాంగ్రెస్ పార్టీలోనూ ప్రకంపనలు పుట్టిస్తోంది. కానీ ఈ పరిణామం భారతీయ జనతా పార్టీలో మాత్రం కొత్త ఉత్సాహం నింపుతోంది. బీజేపీ జాతీయ అధిష్టానం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించడం, దక్షిణాదిలో పాతుకుపోయేందుకు అడ్డాగా తెలంగాణను గుర్తించడం, జాతీయ స్థాయి ముఖ్యనేతలు తరచూ పర్యటించడం, రాష్ట్ర పార్టీకి పూర్తిస్థాయి స్వేచ్ఛను ఇవ్వడం, ఎప్పటికప్పుడు పరిస్థితులను విశ్లేషించడం, పార్టీలో చేరికల కోసమే ప్రత్యేకంగా కమిటీని నియమించి సమీక్షిస్తుండటం వంటి పరిణామాలు రాష్ట్రంలో ఆ పార్టీకి అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఫలితంగా రాష్ట్ర స్థాయి కేడర్ నుంచి మొదలుకొని క్షేత్రస్థాయి కార్యకర్తల గణం దాకా సంతోషంలో మునిగిపోతున్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా రెట్టింపు ఉత్సాహంతో దూసుకెళ్తున్నారు.

# బీజేపీలోకి భారీగా టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో

బీజేపీ అధిష్టానం గత కొన్నేళ్లుగా తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది. తీసుకునే ప్రతి నిర్ణయం, రాష్ట్ర కేడర్‌కు ఇచ్చే ప్రతి ఆదేశం ఆ దిశగానే ఉండేలా చూస్తోంది. ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్రాన్ని తామే సాధించామని, ఆ క్రెడిట్‌ను ఏకపక్షంగా అనుభవిస్తోన్న, ప్రజల్లోకి నాటుకు పోయేలా చేసిన తెలంగాణ రాష్ట్ర సమితిని టార్గెట్ చేసింది. పక్కా ప్రణాళికతో, కార్యాచరణను అమలు చేస్తోంది. రాజకీయ చతురుడిగా పేర్గాంచిన కేసీఆర్‌కే బీజేపీ వ్యూహాలు చెమటలు పట్టిస్తున్నాయి. ఎక్కడ, ఏ స్థాయిలో, టీఆర్ఎస్‌ను ఎలా దెబ్బకొట్టాలో అంచనాలు వేసి మరీ వ్యూహాలు రచిస్తున్నారు. మొత్తానికి 2023 ఎన్నికల్లో ప్రగతి భవన్‌లో కాషాయ జెండా ఎగురవేయడమే ఆశయంగా ముందుకెళ్తున్నారు.

ఈ క్రమంలోనే బీజేపీ ఘర్ వాపసీ, ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోంది. రాజకీయాల్లో సహజంగా మారిపోయిన వలసల వ్యవహారాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటోంది. ప్రధానంగా టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో అసంతృప్తిగా ఉన్నవాళ్లు, తమ అనుభవానికి, పార్టీకి చేసిన సేవకు గుర్తింపు లభించక ఆవేదన చెందుతున్న వాళ్లు, ఇతర పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నవాళ్ల గురించి ఆరా తీస్తోంది. ప్రత్యేకంగా వాళ్లతో సంప్రదింపులు జరిపి బీజేపీ కండువా కప్పేందుకు ప్రయత్నిస్తోంది. అంతేకాదు, ఆ రెండు పార్టీల్లో పొమ్మనలేక పొగబెడుతున్న పరిణామాలను కూడా నిశితంగా పరిశీలిస్తోంది. వాళ్లను కూడా బీజేపీలోకి చేర్చుకునేందుకు కార్యాచరణను రూపొందించుకుంది. ప్రస్తుతం తెలంగాణలో వలసల రాజకీయం ఏ స్థాయిలో ఉందంటే బీజేపీ, కాంగ్రెస్‌లు ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి వచ్చేవాళ్లను ఒప్పించేందుకే ప్రత్యేకంగా కమిటీలు వేశాయి. సీఎం కేసీఆర్‌ను ఓడించడమే తన జీవిత లక్ష్యమంటున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కే బీజేపీ చేరికల కమిటీ బాధ్యతలు అప్పగించింది. పార్టీ పెద్దల డైరెక్షన్‌లోనే ఆపరేషన్ ఆకర్ష్ కొనసాగిస్తున్నారు ఈటల. కాంగ్రెస్ పార్టీ ఆ బాధ్యతలను సీనియర్ నేత జానారెడ్డి భుజస్కంధాలపై వేసింది. అయితే, బీజేపీ చేరికల కమిటీ వ్యవహరిస్తున్నంత చురుగ్గా.. కాంగ్రెస్ కమిటీ పనిచేయడం లేదన్నది జరుగుతున్న పరిణామాలు చూస్తే అర్థమవుతోంది.

ఆగస్టులో తమ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని బండి సంజయ్, ఈటల రాజేందర్ కొంతకాలంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీకి వెళ్లిన ఈటల, మాజీ మంత్రి డీకే అరుణ బీజేపీ పెద్దలను కలిశారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరబోయే జాబితాను రూపొందించిన ఈటల.. దానిని హైకమాండ్‌కు సమర్పించారు. చేరికలను ఎలా కొనసాగించాలన్న అంశంపై అమిత్‌షాతో చర్చించారు. ఆ జాబితాలోని పేర్లు తెలంగాణ రాజకీయాల్లో షికార్లు చేశాయి. వారిలో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గానికి చెందిన ఓ టీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్యే; ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మాజీ ఎంపీ, మాజీ మంత్రి; మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఒక మాజీ మంత్రి, అదే జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ తరపున టీవీ చర్చల్లో పాల్గొనే ఇద్దరు కీలక నేతలు, వరంగల్ జిల్లాకు చెందిన కన్నెబోయిన రాజయ్య యాదవ్, పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ గట్టిముక్కల సురేశ్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమెల్యే, మాజీ ఎమ్మెల్సీ, ఇంకా పలువురు టీఆర్ఎస్ స్థానిక ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరే జాబితాలో ఉన్నారన్న ప్రచారం జోరుగా సాగింది.

తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తే ఆ జాబితా నూటికి నూరుపాళ్లు నిజమే అన్న విషయం అవగతమవుతోంది. ఎందుకంటే, ఈ సమయంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి సంచలనం రేపారు. ఆ వెంటనే

సుజాత గోపగోని, 6302164068

ఎమ్మెల్యేగా రాజీనామా లేఖను సైతం స్పీకర్‌కు సమర్పించారు. ఆగస్ట్ 21న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను పలు సార్లు కలిశారు. అలాగే, హస్తం పార్టీ అధికార ప్రతినిధి, ముఖ్యనేత దాసోజు శ్రవణ్ కూడా పార్టీకి రాజీనామా చేసి వెంటనే బీజేపీ కండువా కప్పు కున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి టీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా కొనసాగుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు.. ఎర్రబెల్లి ప్రదీప్‌రావు టీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీళ్లే కాదు.. ఇంకొంతమంది పేర్లు కూడా జోరుగా ప్రచారంలోకి వచ్చాయి. వాళ్లు కూడా అధికార పార్టీపైనా, సీఎం కేసీఆర్‌పైనా విమర్శలకు దిగుతున్నారు. ఇక, ఈటల రాజేందర్ జాబితా ప్రకారమే కన్నెబోయిన రాజయ్య యాదవ్‌తో పాటు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్



బీజేపీలో చేరిన దాసోజు శ్రవణ్

# చేరికలు అలజడులు

మురళీయాదవ్ వంటి నేతలు బీజేపీలోకి వస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అంతేకాదు, పలువురు రిటైర్డ్ ఐఏఎస్‌లు, ఐపీఎస్ అధికారులు కూడా ఈ జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఒక సందర్భంలో బండి సంజయ్ మాట్లాడుతూ 12 మంది ఎమ్మెల్యేలు




ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సంచలన ప్రకటన చేయడంతో టీఆర్ఎస్‌లో అలజడులు మొదలయ్యాయి. నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ సిద్ధాంతం నమ్మి.. పార్టీలోకి ఎవరొచ్చినా స్వాగతి స్తామని సంజయ్ అన్నారు. టీఆర్ఎస్ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తాము సాగిస్తున్న అలు పెరుగని పోరాటాన్ని చూసే బీజేపీలోకి రావాలని చాలామంది నేతలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలు కూడా బీజేపీకి అనుకూల వాతావరణాన్ని సృష్టిం చాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా తర్వాత పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కూడా పరోక్షంగా విమర్శించడంతో కాంగ్రెస్‌లో కలకలం చెలరేగింది. దీంతో, మరుసటిరోజే రేవంత్ రెడ్డి వివరణ ఇచ్చుకున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి తాను ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఆ తర్వాత అద్దంకి దయాకర్ కూడా మునుగోడులో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ ముఖ్య నేతలందరి సమక్షంలోనే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఈ పరి ణామాలు అందరినీ విస్తుపరిచాయి. పార్టీకి నష్టం కలిగించేలా ఉన్న ఆ పరిణామంపై కాంగ్రెస్ పెద్దలు అప్రమత్తం అయ్యారు. అద్దంకి దయాకర్‌కు నోటీ సులు ఇచ్చారు. ఆ వెంటనే స్పందించిన దయాకర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బహిరంగ క్షమాపణలు చెప్పారు. వీటికి తోడు రేవంత్‌రెడ్డి వ్యూహం మరింత బెడిసికొట్టేలా తయారైంది. తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఆయనే స్వయంగా సుధాకర్‌ను పార్టీ ముఖ్యనేత మల్లికార్జున ఖర్గే దగ్గరికి తీసుకు వెళ్లి కండువా కప్పించారు. ఆ సందర్భంలోనే తెలంగాణ ఇంటి పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తున్నట్లు చెరుకు సుధాకర్ ప్రకటించారు. ఇది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మరింత కాక పుట్టించింది. ఎవరితో చర్చించకుండా చెరుకు సుధాకర్‌ను కాంగ్రెస్ పార్టీలో ఎలా చేర్చు కుంటారని వెంకట్‌రెడ్డి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనను గత ఎన్నికల్లో ఓడించాలని చూసిన చెరుకు సుధాకర్‌ను పార్టీలో ఎలా చేర్చు కుంటారని ప్రశ్నించారు. అంతేకాదు, తన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన రోజే వెంకటర్‌రెడ్డి కూడా వేర్వేరుగా అమిత్‌షాతో సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ్ముడి బాటలోనే అన్న నడుస్తు న్నారని, ఆయన కూడా బీజేపీ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందన్న విశ్లేషణలు సాగుతున్నాయి. అయితే, తాను కేవలం నియోజకవర్గంలో సమస్యలు, వరద కష్టాల గురించి మాట్లాడేందుకే అమిత్‌షాను కలిశానని, తన భేటీలో రాజకీయ అంశాల ప్రస్తావన లేదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించడం గమ నార్హం. కాంగ్రెస్ పార్టీ మరో ముఖ్యనేత దాసోజు శ్రవణ్ రాజీనామాకు ముందు రేవంత్‌రెడ్డి, టీ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త సునీల్, మాణిక్కాం ఠాగూర్లపై సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడిగా పగ్గాలు అందుకున్న తర్వాత సామాజిక న్యాయ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా టీపీసీసీలో దుర్మార్గమైన పరిస్థితులు చోటుచేసుకున్నా యన్నారు. ఎన్నికల వ్యూహకర్త సునీల్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాగూర్, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని శ్రవణ్ ఆరోపించారు. ఈ తాజా పరిణామాల నేపథ్యంలో టీ కాంగ్రెస్‌లో పరిస్థితి అయోమయంగా తయారైంది. ఎవరు పార్టీలోకి వస్తున్నారో, ఎవరు పార్టీని వీడుతారో తెలియని గందరగోళం నెలకొంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




రాష్ట్రంలో ప్రజాప్రతినిధుల చేస్తున్న పనులు ప్రజలను చెడు మార్గాల వైపు మళ్లించేలా ఉన్నాయి. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రతినిధులే సమస్యలను సృష్టిస్తున్నారు. తమ తప్పిదాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కులం సెంటిమెంటును వాడుకుంటూ, కులోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు. అధికారపార్టీకి చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధులు, ఒక నామినేటెడ్ నాయకుడు వరుసగా ఆడవారి పట్ల వెకిలి చేష్టలు, వికృత చర్యలకు పాల్పడటం చూస్తుంటే ప్రజాప్రతినిధులుగా వీరికి అసలు అర్హత లేదని స్పష్టం అవుతోంది. మహిళను శృంగార వస్తువుగా పరిగణించే ఇలాంటి వారికి తమను ఓటు అడిగే హక్కు ఎక్కడిదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇంతటి కలకలం రేగడానికి ప్రధాన కేంద్రం హిందూపురం లోక్‌సభ సభ్యుడు గోరంట్ల మాధవ్. గతంలో ముగ్గురు శృంగార పురుషుల లీలలు మరువక ముందే ఈయన నగ్న వీడియో తీవ్ర సంచలనం అయింది.

# ఇదేమి 'ఘోరం'ట్ల?

వైసీపీకి చెందిన ఎంపీ గోరంట్ల మాధవ్ అసభ్య వీడియో వివాదంలో చిక్కుకున్నారు. వీడియో కాల్‌లో నగ్నంగా ఒక మహిళతో ఆయన మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేసి, కలకలం రేపింది. తీవ్ర చర్చనీయాంశమైంది. ఎంపీ విచ్చల విడిగా ప్రదర్శించిన శృంగార భంగిమల పట్ల అందరూ ఆగ్రహంతో మండిపడుతున్నారు. వ్యంగ్యంగా, పరిహాసంగా మాట్లాడుతున్నారు. మహిళలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు. ప్రజా సంఘాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడి, ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీ మాధవ్ తనపై వచ్చిన ఆరోపణలను ఢిల్లీలో మీడియా సమావేశంలో ఖండించారు. తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా తన ఫొటోలు మార్ఫింగ్ చేసి వైరల్ చేసిందని ఆరోపిస్తూ, కమ్మ సామాజికవర్గంపై బూతులతో విరుచుకు పడ్డారు. అయితే, తెదేపాపై వ్యక్తిగతంగా, రాజకీయంగా వివాదాలుంటే వారితో తేల్చుకోవాలే తప్ప మధ్యలో తమ కులం ఏం చేసిందంటూ కమ్మ సంఘం నిరసన తెలిపింది. ఆ సామాజికవర్గ నాయకులు వీధుల్లో ర్యాలీలు చేయగా, అందుకు వ్యతిరేకంగా వైకాపా కురుబ కులానికి చెందినవారు కూడా ర్యాలీలు చేశారు. ఇప్పుడిది కుల సమరంగా మారింది. రాష్ట్రంలో ఇంత గందరగోళం జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం తేలికగా తీసుకుంది. తక్షణం ఎంపీతో రాజీనామా చేయించి, విచారణకు ఆదేశించాల్సిన ప్రభుత్వం విపక్షాలు, వివిధ వర్గాల నుంచి వచ్చిన తీవ్ర వత్తిడికి స్పందిస్తోంది. ఎంపీపై విచారణకు ఆదేశించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఎంపీ వీడియో వ్యవహారంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ డీజీపీ రాజేంద్రనాథరెడ్డికి లేఖ రాశారు.

**ఆది నుంచి వివాదాస్పదమే**

గోరంట్ల మాధవ్ వ్యవహారశైలి తొలి నుంచి వివాదాస్పదమే. ఆయన అనంతపురంలో సీఐగా పనిచేస్తున్నప్పుడు సెటిల్‌మెంట్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడికెళ్లినా, ఎవరితో మాట్లాడినా నోటిదురుసు ప్రదర్శిస్తారనేది ఆయనపై ప్రధానమైన విమర్శ. సీఐగా యూనిఫాంలో ఉండగానే మాజీ మంత్రి జేసీ దివాకర్ రెడ్డిని సవాల్ చేస్తూ మీసం మెలేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ జిల్లాలో కియా పరిశ్రమ ప్రారంభోత్సవ సమయంలోనూ ఆ సంస్థ ఎండీ వైపు చూపుడు వేలు చూపిస్తూ బెదిరించిన విషయం తెలిసిందే. పరిశ్రమ నుంచి విడుదలైన మొదటి కారుపై సంతకాలు చేసే సమయంలోనూ కియా గురించి వ్యతిరేకంగా వ్యాఖ్యానించడం వివాదంగా మారింది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లో పేర్కొన్న ప్రకారం ఆయనపై మొత్తం రెండు కేసులున్నాయి. అత్యాచారం, హత్య, నేరపూరిత బెదిరింపు వంటి అభియోగాలతో ఆయనపై కర్నూలు జిల్లాలో ఓ కేసు నమోదైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కూడా ఆయనపై అభియోగాలున్నాయి.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

**అదుపేదీ?**

తామేం చేసిన అడ్డుకునేవారు లేరని, నియంత్రించే వారు లేరని భావించబట్టే ప్రజాప్రతినిధులు ఇలా అదుపులేకుండా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నిన్నటి ఎమ్మెల్యే, నేటి మంత్రి అంబటి రాంబాబు, నాటి మంత్రి అవంతి శ్రీనివాస్, సినీ నటుడు పృథ్వి, ఇప్పుడు గోరంట్ల మాధవ్...ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నవారే. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆడియోలు, వీడియోలు వైరల్ అయినా వారిపై అధికార పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, తప్పులు ఎత్తిచూపిన వారిపైనే ఎదురుదాడికి దిగుతోంది. మహిళల పట్ల అసభ్య వ్యాఖ్యలు చేసిన వారిపై అప్పుడే చర్యలు తీసుకుని వుంటే ఇంత మంది రెచ్చిపోయేవారు కాదు.

సమాజం కోసం సర్వం త్యజించి సేవ చేసేవారున్నారు. ప్రజాసేవ కోసం వివాహాన్ని త్యజించి మహనీయులుగా మారిన సంఘ సేవకులున్నారు. మరింత ముందుకు వచ్చి ప్రత్యక్ష రాజకీయాల్లో చేరి బ్రహ్మచారులుగా బతుకుతూ, మరింత శీలసంపదతో వ్యవహరించిన అనేకమంది బీజేపీలో ఉన్నారు. కాని ఇదే ప్రజాప్రతినిధుల సభలో ఆడవారితో అసభ్యంగా మాట్లాడుతూ, నగ్నదేహ ప్రదర్శకులు ఉండటం శోచనీయం. ఇలాంటి ప్రజాప్రతినిధుల వద్దకు సమస్యల పరిష్కారానికి, సహాయం కోరుతూ ఎలా వెళ్లగలమని, అసహాయులైన తమపై వారి చూపు పడితే ఎలా తప్పించుకోగలమని మహిళలు భయపడుతున్నారు. ఇలాంటి వారు పార్లమెంటులో ఎలా ప్రవేశిస్తారని ప్రశ్నిస్తున్నారు. రాజకీయాల్లోను, ప్రజా ప్రతినిధులుగా ఉండరాదని, తక్షణం పదవికి రాజీనామా చేసి బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు ★

74 సంవత్సరాల జాగృతి 1948 -2021)

జాగృతి

జాతీయ తెలుగు వారపత్రిక

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వ్యాసాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఇంకా... శుభకార్యాలకు వెళితే
జాగృతి వార్షిక చందాను కానుకగా ఇద్దాం..

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను
మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!


ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

పూర్ణ స్వరాజ్యం కోసం డా॥ హెడ్గేవార్ జీవితాంతం పోరాడారు. అందుకోసం ఏ ఉద్యమం జరిగినా చురుకుగా సహకరించాలని భావించేవారు. కాబట్టే అటవీ సత్యాగ్రహలో పాల్గొనడం, అరెస్ట్ కూడా కావడం వింతేమీ కాదు. అయినా, ఒక నాయకుడి వ్యక్తిగత ప్రత్యేకతలను బట్టి ఆయన మీద తీర్పు చెప్పకూడదు. నాయకుడి ముఖ్య లక్షణం అనుచరులకు స్ఫూర్తినివ్వడం, తాను నాయకత్వం వహించకున్నా, వారంతా అదే దారిలో నడిచేలా చేయడం. అదైనా ఆదర్శంతో నడిపించాలి, ఆదేశంతో కాదు అనేది డాక్టర్ హెడ్గేవార్ తత్త్వం. వారి నుంచి ఆదేశం రాకున్నా కూడా అనుచరులు ఆయన అంతరంగానికి తగినట్టుగా ప్రవర్తించారా? అటవీ సత్యాగ్రహం సమయంలో హెడ్గేవార్ జైలులో ఉన్నప్పుడు అనుచరులు ఏం చేశారు?



డా॥ హెడ్గేవార్

# స్వాతంత్ర్యోద్యమంలో ఆర్ఎస్ఎస్ - 4

హెడ్గేవార్ కాకుండా, సంఘ్‌కు చెందిన చాలామంది ఆఫీస్ బేరర్లు అటవీ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనే అంశం చర్చించేం దుకు మొట్టమొదటి సమావేశం మే 1,1930న జరిగింది. నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఉప్పు తయారు చేసి, నిషిద్ధ సాహిత్యాన్ని చదివిన మొదటి ముగ్గురు సత్యాగ్రహులు డా॥ బి. ఎస్.మూంజే, డా॥ మోరేశ్వర్ రాంచంద్ర చోల్కర్, గోపాల్ ముకుంద అలియాస్ బాలాజీ హుద్దార్. హుద్దార్ సంఘ్ సర్‌కార్యవాహ (ప్రధాన కార్యదర్శి). కానీ హెడ్గేవార్ కాలంలో సర్ కార్యవాహ్ అన్న పదవి లేదు. సర్ సేనాపతి అనేవారు. ఒకే ఒక్క సర్ సేనాపతి, మార్తాండ్ పరశురాం జోగ్. ఈయననే మారాఠీ సెంట్రల్ ప్రావిన్స్ యుద్ధ కౌన్సిల్‌కు సహాయ కమాండర్‌గా జూన్ 2, 1930న నియమించారు (K.K.Chaudhary, ed. Source Material for a History of Freedom Movement, Civil Disobedience Movement, April-September 1930, Vol. XI, Gazetteers Department, Government of Maharashtra, Bombay, 1990, p. 947). ఆగస్ట్ 8, 1930 నాడు జోగ్ మరాఠీ సెంట్రల్ ప్రావిన్సెస్ యుద్ధ కౌన్సిల్‌కు స్వచ్ఛంద కార్యకర్తలకు నాయకుడిగా నియమితులయ్యారు (Chaudhary, p. 1016).

ఎంప్రెస్ మిల్స్ దగ్గర పికెటింగ్ చేసినందుకు సెప్టెంబర్ 13, 1930న జోగ్, మరొక స్వయంసేవక్ భాస్కర్ బడ్‌కాస్‌లను అరెస్ట్ చేశారు. వారిని మొదట నాగపూర్, అక్కడి నుండి రాయ్‌పూర్ జైలుకి తీసుకువెళ్లారు. జోగ్ జనవరి 7, 1931న విడుదలయ్యారు. ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, వార్ధా సంఘచాలక్ అప్పాజి జోషి, సలోద్ ఫకీర్ (వార్ధా జిల్లా), సంఘ్‌చాలక్ త్ర్యయంబక్

# అడుగుజాడే

కృష్ణరావ్ దేశ్‌పాండే, అర్వి (వార్ధా జిల్లా) సంఘ్‌చాలక్ నారాయణ గోపాల్ దేశ్‌పాండే హెడ్గేవార్ సత్యాగ్రహుల బృందంలో సభ్యులు. వారికి నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష పడింది. అర్వి సంఘచాలక్‌గా దేశ్‌పాండే తర్వాత ఆ స్థానంలో డా॥ మోరేశ్వర్ గణేష్ ఆప్టేను నియమించారు. ఆప్టేను, మరొక స్వయంసేవక్ భాస్కర్ హరి మూంజేను ఆగస్ట్ 27, 1930న అరెస్ట్ చేశారు. నాగపూర్ జిల్లా సంఘచాలక్ అప్పాజి హల్దే, సావొనర్ సంఘచాలక్ నారాయణ అంబోకర్ కూడా అటవీ సత్యాగ్రహంలోనే అరెస్ట్ అయ్యారు.

అప్పుడు సర్ సంఘ్‌చాలక్ డా॥ హెడ్గేవార్ కీలక బృందంలో, ఆయనతో పాటు సర్‌సేనాపతి మార్తాండ్‌రావ్ జోగ్, సర్ కార్యావాహ బాలాజీ హుద్దార్, డా॥ ఎల్.వి. పరంజపే, అనంత్ గణేశ్ అలియాస్ అన్నా సోహని, మోరేశ్వర్ శ్రీధర్ అలియాస్ అబాజీ హెడ్గేవార్, విశ్వనాథ్ వినాయక్ కేల్కర్, అప్పాజి జోషి ఉండేవారు. ఇందులో పరంజపే, సోహని, అబాజీ, కేల్కర్ తప్ప మిగతా అందరూ అటవీ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. బాల్యదశలో ఉన్న సంఘ్ బాగోగులను చూడడానికి వీరు ఉద్దేశపూర్వకంగానే ఉద్యమానికి దూరంగా ఉండి ఉండవచ్చు.

**అటవీ సత్యాగ్రహలో సాధారణ స్వయంసేవకులు**

సంఘ్ 1925 నాగపూర్‌లో ఆవిర్భవించినా, చాలాచోట్ల అది ఒకటి, రెండు సంవత్సరాల వయసు గలదే. సంఘ్ కార్యక్రమం కూడా క్రమపద్ధతిలో ఉండేది కాదు. జనాభా వేల సంఖ్యలో ఉన్నచోట స్వయంసేవకుల హాజరు వంద కూడా ఉండేది కాదు. అటవీ సత్యాగ్రహానికి ముందు సంఘ్ బలం ఎంత? దసరా ఉత్సవం సందర్భంగా అక్టోబర్ 12, 1929న ఇచ్చిన వార్షిక నివేదికలో సర్ కార్యవాహ బాలాజీ హుద్దార్ ఇలా నివేదించారు: సంఘ్‌కు సెంట్రల్ ప్రావిన్సెస్, బేరార్ వంటి ఇంకొన్ని ప్రాంతాలలో కలిపి మొత్తం 40 శాఖలు ఉన్నాయి. వాటిలో కనీసం 18 శాఖలు నాగపూర్‌లో, 12 వార్ధా జిల్లాలో ఉన్నాయి.

సంఘ్ చాలావరకు మరాఠీ మాట్లాడే సెంట్రల్ ప్రావిన్సెస్ జిల్లాలు నాగపూర్, వార్ధా, చందా, భాండారాలకే పరిమితమైంది. బేరార్ ప్రాంత జిల్లాలు అమరావతి, బుల్దానా, అకోలా, యావత్మాల్లలో చాలావరకు సంఘ్ గురించి తెలియదు. బాల్యదశలో, అది కూడా కేవలం రెండు జిల్లాలకే పరిమితమైన సంస్థకు చెందిన వందలాది మంది స్వయంసేవకులు అటవీ సత్యాగ్రహంలో పాల్గొనడం సాధారణ విషయం కాదు. గొప్ప విజయం. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం సంఘ్ ఆర్కైవ్స్లో, అటవీ సత్యాగ్రహంలో పాల్గొన్న స్వయంసేవకుల జాబితా, విధించిన శిక్ష చరిత్రలో నమోదైనాయి (Sangh archives, Hedgewar papers, registers\ Register 3 DSC_0048- DSC_0061),

**(పట్టిక పక్కపేజీలో)**

**అక్టోబర్ 21, 1930న సంఘ్ స్వయంసేవకులు నాగపూర్ జైలు వైపు దసరా కవాతును నిర్వహించారు. సేనాపతి మార్తాండరావ్ జోగ్ను అక్కడ ఉంచారు. అలాగే అరెస్టయిన కాంగ్రెస్ నాయకుడు ఎం.వి.అభయంకర్ ఇంటివైపు తిరిగి వందనం చేశారు. హెడ్గేవార్ నిర్బంధ కాలంలో కొన్ని సంఘ్ వ్యతిరేకశక్తులు సంఘ్ కార్యక్రమాలకు కేంద్రమైన మోహిత్ సంఘస్థాన్ దగ్గర కార్యక్రమాలకు ఆటంకం కలిగించసాగారు. నాగపూర్ సంస్థానాధీశుల ఔదార్యం వల్ల, ముఖ్యంగా, రాజే లక్ష్మణరావ్ భోంస్లే చొరవతో కేంద్ర సంఘస్థాన్ డిసెంబర్ 24,1930న భోంస్లే హతిఖానాకు మారింది.**

**అటవీ సత్యాగ్రహంలో**
**బ్రిటిష్ వ్యతిరేక కార్యక్రమాలు**

ఆగస్ట్ 2, 1930 ఉదయం, కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు వల్లభ్భాయ్ పటేల్, పండిత్ మదన్ మోహన్ మాలవీయ, మరో ఏడుగురు కాంగ్రెస్

# ఆదర్శం

నాయకులను బొంబాయిలో అరెస్ట్ చేశారు (Chaudhary, p.362). దీనికి నిరసనగా ఆగస్ట్ 3 నుంచి వారం రోజుల బహిష్కరణ కార్యక్రమానికి సెంట్రల్ ప్రావిన్స్ యుద్ధ కౌన్సిల్ పిలుపునిచ్చింది. ఆగస్ట్ 8న ఘర్వాల్ దినంగా పాటించారు. ముందు జాగ్రత్త చర్యగా కంప్టి నుండి వచ్చిన దళాలు నాగపూర్లో కవాతు చేసి ఉదయం కాంగ్రెస్ కార్యాలయం ముందు గుమిగూడిన 50,000 మందిని చెదరగొట్టినాయి. అనుమతి లేకుండా ప్రారంభమైన ఒక ఊరేగింపును మధ్యాహ్నం 2:30 నుంచి, 144 సెక్షన్ నిబంధనను అర్థరాత్రి ఎత్తివేసే వరకు నిలిపివేశారు (Chaudhary, p.1015). యూనిఫాం ధరించిన 60 మంది అంబులెన్స్ కార్యకర్తల విభాగం సంఘ్కు చెందినది. స్వయం సేవకులు ఊరేగింపులో పాల్గొన్న వారికి నిరంత రాయంగా మధ్యాహ్నం ఒంటి గంట నుండి అర్ధరాత్రి ఒంటిగంట దాకా మంచినీరు సరఫరా చేశారు.

హెడ్గేవార్ సూచనల మేరకు ఈ విభాగాన్ని డా.పరంజపే ప్రారంభించారు (Sangh archives, Hedgewar papers,register 7/DSC-0247). నాటి అటవీ సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు రాంటెక్కు చెందిన ఇద్దరు యువకులకు నాగపూర్ జైలులో కొరడా దెబ్బల శిక్ష అమలు చేశారు. దీనిపై ఆ రోజే నిరసన సభ జరిగింది. మర్నాడు హర్తాళ్కు పిలుపునిచ్చారు. కోర్టుల దగ్గర, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వచ్ఛంద బృందాలు పికెటింగ్ చేశాయి. వీరిని చెదరగొట్టేందుకు అశ్వికదళ పోలీసులు వచ్చారు. నలుగురికి గాయాల య్యాయి. సెంట్రల్ ప్రావిన్స్ యుద్ధ కౌన్సిల్ అధ్యక్షుడు పీకే సాల్వే, మరో ముగ్గురు అరెస్టయ్యారు. సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన నిరసన ఊరేగింపులో వెయ్యి మంది మహిళలు సహా, 20 వేల మంది పాల్గొన్నారు. కొరడా దెబ్బలు తిన్న ఆ ఇద్దరిని ప్రదర్శనకు తీసుకు వచ్చారు. వారిని మోటారు కారులలో స్ట్రెచర్లపై ఉంచి, వారికి అమలు చేసిన శిక్షను గురించి వివరించారు (Chaudhary p 1035). యూనిఫాం ధరించిన 32 మంది స్వయంసేవకుల అంబులెన్స్ విభాగమూ ఊరేగింపులో పాల్గొంది. సెప్టెంబర్ 11న జరిగిన ఒక సభలో పాల్గొన్న 3,500 మంది అంతకు ముందురోజు అరెస్ట్ అయిన స్వచ్ఛంద సేవకులను అభినందించారు. సర్సంఘచాలక్ డాక్టర్ ఎల్.వి. పరంజపె ప్రసంగించారు (Chaudhary p 1038). అరెస్టయిన కాంగ్రెస్ నాయకుడు, బారిస్టర్ ఎం.వి. అభయంకర్, సెంట్రల్ ప్రావిన్స్ యుద్ధ కౌన్సిల్పై జరిగిన దౌర్జన్యాలకు నిరసనగా అక్టోబర్ 24, 1930 నాడు అభయంకర్ రోజుగా పాటించారు. దీనికి సంఘ్ను ఆహ్వానించారు. దీంట్లో స్వయంసేవకులు వ్యక్తిగత హోదాలో పాల్గొన్నారు. యూనిఫాం ధరించిన సంఘ్కు చెందిన అంబులెన్స్ విభాగం కూడా పాల్గొన్నది (Sangh archives, Hedgewar papers, register 7/DSC-0250).

**సంఘ్ కార్యక్రమాలపై**
**అటవీ సత్యాగ్రహ ప్రభావం**

హెడ్గేవార్ అరెస్ట్ తరువాత కూడా యథావిధిగా సంఘ్ కార్యక్రమాలు సాగాయి. జూలైలో హెడ్గేవార్ అరెస్ట్ తదుపరి మూడు కార్యకారిమండలి సమావేశాలు, సంఘ్ నిర్దేశకుల సమావేశం ఒకటి జరిగాయి. సెలవుల తరువాత కళాశాలలో వారి తరగతులు పునః ప్రారంభమయ్యాయి. దండతో, శారీరక శిక్షణ, సభ్యత్వాల నమోదు సంఘస్థాన్ బయట నిర్వహించారు. నాగపూర్లోని సంఘ్ రోజువారీ కార్యక్రమాలను అన్నా సోహని, సేనాపతి యశ్వంత్ నారాయణ అలియాస్ బాపురావ్ బల్లాల్, కార్యవాహ్ కృష్ణ నీలకాంత్ మోహరిర్, హెడ్గేవార్ మామగారు అబాజి తదితరులు చూడసాగారు. సర్సంఘ్చాలక్ డా.పరంజపే, విశ్వనాథ్ కేల్కర్ సంఘ్ మొత్తం కార్యక్రమాలను చూశారు. ఈ క్రమంలో డా.పరంజపే జైలులోని హెడ్గేవార్ను కలుస్తూ, వారి యోగక్షేమాలను తెలుసుకునేవారు. స్వయంసేవకులకు తెలియచేసేవారు (Sangh archives, Hedgewar papers, register 7/ DSC-0248, DSC-0244).

అక్టోబర్ 21, 1930న సంఘ్ స్వయం సేవకులు నాగపూర్ జైలు వైపు దసరా కవాతును నిర్వహించారు. సేనాపతి మార్తాండరావ్ జోగ్ను అక్కడ ఉంచారు. అలాగే అరెస్టయిన కాంగ్రెస్ నాయకుడు ఎం.వి.అభయంకర్ ఇంటివైపు తిరిగి వందనం చేశారు. హెడ్గేవార్ నిర్బంధ కాలంలో కొన్ని సంఘ్ వ్యతిరేకశక్తులు సంఘ్ కార్యక్రమాలకు కేంద్రమైన మోహిత్ సంఘస్థాన్ దగ్గర కార్యక్రమాలకు ఆటంకం కలిగించసాగారు. నాగపూర్ సంస్థానా ధీశుల ఔదార్యం వల్ల, ముఖ్యంగా, రాజే లక్ష్మణరావ్ భోంస్లే చొరవతో కేంద్ర సంఘస్థాన్ డిసెంబర్ 24,1930న భోంస్లే హతిఖానాకు మారింది (Sangh archives, Hedgewar papers, register 7/DSC-0292). సంఘ్ కార్యక్రమాలతో పాటు స్వయంసేవకులు తమ వ్యక్తిగత హోదాలలో, సంస్థాపరంగా జాతీయవాద కార్యక్రమాలకు హాజరయ్యారు.

ఆగస్టు 1, 1930న రాష్ట్రీయ ఉత్సవ్ మండల్ ఆధ్వర్యంలో నాగపూర్లోని చండీమందిర్ వద్ద లోకమాన్య తిలక్ వర్ధంతిని నిర్వహించారు. 'మహారాష్ట్ర' పత్రిక సంపాకుడు గోపాల్ అనంత్ ఒగాలె అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్సంఘ్ చాలక్ డా.పరంజపే పాల్గొన్నారు. అక్కడ ఏర్పాట్లన్నీ సంఘ్ చూసింది (Sangh archives, Hedge war papers, register 7/DSC-0243).

| ప్రదేశం | సంఘ్ మొదలైన రోజు | సత్యాగ్రహి సంఘ్ స్వయంసేవకులు |
|---|---|---|
| అంజి (వార్ధా జిల్లా) | జూలై 28, 1929 | కేశవ్‌రావ్ సోనార్, నాందేవ్ శింపి సోనార్, బాబురావ్ సోనార్, రాంచంద్ర సోనార్, ఘట్టులాల్ పరదేశి |
| అర్వి (వార్ధా జిల్లా) | ఏప్రిల్ 14, 1929 | సంఘచాలక్ నారాయణ గోపాల్ దేశ్‌పాండే, డా॥ మోరేశ్వర్ గణేశ్ ఆప్టే, చంపత్ దాశరథి పవార్ (మూడు నెలల శిక్ష, రూ.50 జరిమానా), నిలకంట్ బాలకృష్ణ దేశ్‌పాండే, విఠల్ గణ్‌పత్ గభావే |
| చందా | ఆగస్టు 2, 1927 | రాజేశ్వర్ గోవింద్ అలియాస్ బాబాజి మోండే (హెడ్గేవార్ బృంద సభ్యుడు. నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష), డా. శంకర్ వైద్య (ఆరు నెలల కఠిన కారాగార శిక్ష), అడ్కు రామ పద్మేవార్, బాజిరావ్ కాదుకర్, జనార్ధన్ పాండురంగ్ ద్వాదశివర్ (ఆరు నెలలు కఠిన కారాగార శిక్ష, రూ.50 జరిమానా), కేశవ్ నాగోబా బోండాలె, మాధవ్ భాస్కర్ ఫాడ్కే, ఘాడే సోదరులు, ఘోరోటే, ఉపగలంద్‌వార్, కోష్టు, ఉపలంబివార్, ఎం.ఎన్. భగవత్, శాంతారాం పునెకర్, ఇతరులు (20 మంది) |
| చిమూర్ (చందా జిల్లా) | అక్టోబర్ 12, 1929 | దాదాపు 15 మంది |
| దమన్‌గావ్ (వార్ధా జిల్లా) | ఆగస్టు 10, 1929 | నలుగురు (బయటి నుండి పనిచేశారు, పేర్లు లేవు). |
| హింగన్‌ఘాట్ (వార్ధా జిల్లా) | జూలై 6, 1929 | నారాయణ రాంచంద్ర పింపార్‌కర్ (నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష), పాండురంగ్ నారాయణ భిమల్‌వార్ (కాంగ్రెస్ కార్యదర్శి), శంకర్ సదాశివ పింపర్‌కు తె (ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో సభ్యుడు), సీతారాం వసంత్ రెడివార్, వామన్‌రావ్ దేవ్‌గిరి, చంద్రకాంత్ శంకర్ నగ్లే |
| హింగి (వార్ధా జిల్లా) | డిసెంబర్ 12, 1928 | మదోరాం చౌదరి, మరోటి బాలాజి బడాగే, వామన్ మథో రోకాడే (నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష అందరికి). |
| మెఘర్ (బుల్‌దానా జిల్లా) | జూలై 10, 1929 | వ్యాంకటేశ్ కేశవ్ సోమన్ (ఒక సంవత్సరం సాధారణ కారాగారశిక్ష, రూ.50 జరిమానా), రాజేశ్వర్ వ్యాంకటేశ్ దేశ్‌ముఖ్ (ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.50 జరిమానా), శంకర నారాయణ పరంజపే (ఆరునెలల కఠిన కారాగార శిక్ష). మాదవ్ ములె (ఆరు నెలల కఠిన కారాగార శిక్ష); దీనికి అదనంగా తొమ్మిది మంది బయటి నుండి పనిచేశారు. |
| నచన్‌గావ్ (వార్ధా జిల్లా) | జూన్ 18, 1929 | సీతారాం తత్యజి పురానిక్ (ఖాదీ ప్రచారం) |
| నగరి (చందా జిల్లా) | జూన్ 1, 1929 | హండే (ఆరు నెలల కఠిన కారగార శిక్ష, రూ. 50 జరిమానా), నతు దాజిబ పంద్రే (ఒక నెల కఠిన కారాగార శిక్ష), బాజిరావ్ లహును దంగ్రే (ఒక నెల కఠిన కారాగార శిక్ష), దీనికి తోడు 10–12 మంది సంఘ్ స్వయంసేవకులు కాంగ్రెస్ స్వచ్ఛంద సేవకులుగా పనిచేశారు. దాదాపు సంఘ్ మొత్తం ఈ ఆందోళన పాల్గొంది. |
| పపునార్ (వార్ధా జిల్లా) | సమాచారం లేదు | దండాజి గణ్‌పత్ చోరల్‌కర్ (ఆరు నెలల కఠిన కారాగార శిక్ష, రూ. 50 జరిమానా) |
| సలోధ్ ఫకీర్ (వార్ధా జిల్లా) | సమాచారం లేదు | త్రైయంబక్ కృష్ణరావ్ దేశ్‌పాండే (సంఘచాలక్) |
| సింధి (వార్ధా జిల్లా) | సమాచారం లేదు | వాసుదేవ్ సాతే (ఐదు నెలల కఠిన కారాగార శిక్ష, రూ. 50 జరిమానా) విశ్వాస్ రాంరావ్ దేశ్‌ముఖ్ (నాలుగు నెలల శిక్ష) |
| వార్ధా | ఫిబ్రవరి 18, 1926 | హరికృష్ణ అలియాస్ అప్పాజి జోషి (సంఘచాలక్, హెడ్గేవార్ బృంద సభ్యుడు, నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష), శ్రీధర్ కృష్ణరావ్ దాతే (మూడు నెలల కఠిన కారాగార శిక్ష), గోవింద్ మారుత్‌రావ్ ధ్యేబర్, వెంకటేశ్ శంకర్ వకీల్, రాం మారుత్ రావ్ వకీల్, గంగాధర్ పన్సే, ఖోడ్కే, తన్వా యశ్వంత్ వాంక్టే, కృష్ణమరోత్‌గావ్ జోషి రౌకడే. |
| ఎలికేలి (వార్ధా జిల్లా) | జూలై 14, 1929 | సీతారాం మహదేవ్ వైరాగడే (మూడు నెలల కఠిన కారాగార శిక్ష), మారుతి కృష్ణాజి ధోంగదే (నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష), శంకర్ పైకాజి కౌంధ్యన్‌కర్ (మూడు నెలల కఠిన కారాగార శిక్ష), కేశవ్ సీతారాం ధోంగ్డే (నాలుగు నెలల కఠిన కారాగార శిక్ష), భావు గోపాల్ తాలోద్‌కర్ (అరెస్ట్ అయ్యాడు కాని, విచారణ జరగలేదు.), వాల్లు తుకారాం భోమర్ (అరెస్ట్ అయ్యాడు కాని, విచారణ జరగలేదు.) దాదాపు 34 సంఘ స్వయంసేవకులు పాల్గొన్నారు. వారిలో ప్రముఖులు గోవింద్ జాగోలు దాలే (సూపర్‌వైజర్), నారాయణ కాశినాథ్ ధోంగ్డే, బాలకృష్ణ ధోప్తే, గోవింద్‌రావ్ వైరాగ్డే, 28 మంది స్వయంసేవకులు బయటినుండి పనిచేశారు. |

మిగతా వచ్చేవారం..


దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన వీరులకు,
దేశం కోసం అహర్నిశలు పనిచేస్తున్న దేశభక్తులకు...
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
ఆజాదీ కా అమృతోత్సవాలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు
హర్ ఘర్‌కో తిరంగా ఉద్యమంలో పాల్గొని, దేశభక్తిని చాటుదాం...
ఓం శ్రీ తిరుమల రియల్ ఎస్టేట్
నాదర్‌గుల్ రోడ్, గుర్రంగూడ, మం॥ బాలాపూర్, సెల్: 9346823240
జక్కిడి సురేందర్ రెడ్డి
బిజేవైఎం జిల్లా సెక్రటరీ, రంగారెడ్డి,
8897123466


దేశంకోసం, ధర్మం కోసం, దేశమా.. ధర్మమా అంటే.. నా ధర్మం చెబుతోంది.. దేశమే ప్రథమం అని..
అందరికి ఆజాదీ కా అమృత్ మహోత్సవ శుభాకాంక్షలు... భారత్ మాతాకీ జై
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
గాడి ప్రవీణ్ కుమార్ (న్యాయవాది), తెలంగాణ హైకోర్టు



దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన వీరులకు,
దేశం కోసం అహర్నిశలు పనిచేస్తున్న దేశభక్తులకు...
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
మేడపాటి ప్రకాష్ రెడ్డి
భాజపా నాయకులు, బోధన్ నియోజకవర్గం



# కామన్వెల్త్ గేమ్స్‌లో

విశ్వ క్రీడాభిమానులను ఎంతగానో అలరించిన కామన్వెల్త్ గేమ్స్-2022కు బర్మింగ్‌హామ్ అలెగ్జాండర్ స్టేడియంలో తెరపడింది. అలనాటి ఆంగ్లపాలిత 72 దేశాలకు చెందిన అథ్లెట్లు ఈ క్రీడాసమరంలో పాల్గొన్నారు. 4 వేల 500 మంది అథ్లెట్ల నడుమ సాగిన ఈ క్రీడలు అట్టహాసంగా ముగిశాయి. భారత్ 22 స్వర్ణాలతో సహా మొత్తం 61 పతకాలతో నాలుగో స్థానంలో సగర్వంగా నిలిచింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేళ భారత యువ అథ్లెట్లు వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, బాక్సింగ్, కుస్తీ, టీటీ లాంటి క్రీడల్లో మెరుపులు మెరిపించారు. తమ అసాధారణ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, కెనడా, భారత్, న్యూజిలాండ్ పతకాల పట్టిక మొదటి ఐదు స్థానాలలో వరుసగా నిలిచాయి.

గత కామన్వెల్త్ గేమ్స్ పతకాల పట్టిక మూడో స్థానంలో నిలిచిన భారత్ ప్రస్తుత బర్మింగ్‌హామ్ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా పలు రకాల క్రీడల్లో తన ఆధిపత్యాన్ని, ప్రత్యేకతను చాటుకోగలిగింది. 108 మంది పురుషులు, 107 మంది మహిళలతో కూడిన 215 మంది సభ్యులతో 16 రకాల క్రీడాంశాలలో పోటీకి దిగిన భారత్ 22 స్వర్ణ, 16 రజత, 23 కాంస్యాలతో సహా మొత్తం 61 పతకాలు సాధించింది. నాలుగేళ్ల క్రితం గోల్డ్ కోస్ట్ వేదికగా ముగిసిన 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో భాగంగా నిర్వహించిన షూటింగ్, విలువిద్య లాంటి ప్రధాన క్రీడల్ని బర్మింగ్‌హామ్ గేమ్స్ నుంచి తొలగించడం భారత్‌ను గణనీయంగా దెబ్బతీసింది. గత క్రీడల్లో భారత్ సాధించిన మొత్తం 66 పతకాలలో కేవలం షూటింగ్ ద్వారానే 16 పతకాలు రావడం విశేషం. షూటింగ్‌ను క్రీడల జాబితా నుంచి తప్పించడంతో భారత పతకాల సంఖ్యతో పాటు పతకాల పట్టిక మూడు నుంచి నాలుగో స్థానానికి పడిపోక తప్పలేదు.



చొప్పరపు కృష్ణారావు
8466864969, సీనియర్ జర్నలిస్ట్

**మోదీ ముందుచూపుతో ఫలాలు**

ప్రధాని నరేంద్ర మోదీ ముందుచూపుతో గత కొద్ది సంవత్సరాలుగా అమలు చేస్తున్న ఖేలో ఇండియా పథకం ద్వారా వెలుగులోకి వచ్చిన పలువురు యువక్రీడాకారులు బంగారు పతకాలతో దేశానికే గర్వకారణంగా నిలిచారు. కేవలం రెండుపదుల వయసులోనే పతక విజేతలుగా నిలిచారు. వెయిట్ లిఫ్టర్లు జెర్మీలాల్ రినుంగా, అచింత షియోలీ, సంకేత్ సర్గర్, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్, టేబుల్ టెన్నిస్‌లో ఆకుల శ్రీజ, అథ్లెటిక్స్‌లో తేజస్విని శ్రీశంకర్ (పురుషుల హైజంప్), మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్), ఎల్దోస్ పాల్, అబ్దుల్ అబుబాకర్ (ట్రిపుల్ జంప్) పతకాలు నెగ్గడం ద్వారా చరిత్ర సృష్టించారు. వీరంతా ఖేలో ఇండియా, టాప్ పథకాల ద్వారా అంతర్జాతీయ అథ్లెట్లుగా తెరమీదకు వచ్చినవారే. 20 సంవత్సరాల వయసు మించకుండానే దేశానికి స్వర్ణ, రజత పతకాలు సాధించే స్థాయికి ఎదగడం వెనుక ప్రధాని మోదీ దార్శనికత ఎంతైనా ఉందని చెప్పక తప్పదు.

**అరుదైన క్రీడల్లో 'అద్భుతాలు'**

కుస్తీ, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, టీటీ, బ్యాడ్మింటన్ లాంటి సాంప్రదాయ క్రీడల్లో భారత్ పతకాలు సాధించడం సాధారణ విషయమే. అయితే, బర్మింగ్‌హామ్ గేమ్స్‌లో భాగంగా నిర్వహించిన లాన్ బౌల్స్ క్రీడ పురుషుల, మహిళల విభాగాలలో భారత్ అనూహ్యంగా రజత, స్వర్ణ పతకాలు సాధించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. తొలిసారిగా ప్రవేశపెట్టిన మహిళా టీ-20 క్రికెట్లో సైతం హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారతజట్టు రజత పతకంతో దేశానికే గర్వకారణంగా నిలిచింది. పురుషుల ట్రిపుల్ జంప్ స్వర్ణ, రజత పతకాలను భారత అథ్లెట్లే సొంతం చేసుకోవడం, బ్యాడ్మింటన్ మహిళల, పురుషుల సింగిల్స్, పురుషుల డబుల్స్‌లో బంగారు పతకాలు సాధించడం, టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్, టీమ్ విభాగాలతో పాటు మిక్సిడ్ డబుల్స్‌లో స్వర్ణపతకాలు, స్క్వాష్ పురుషుల సింగిల్స్‌లో సౌరవ్ గోశాల్ కాంస్య పతకాలు సాధించడం అరుదైన ఘనతగా మిగిలిపోతుంది.

**40 ఏళ్ల వయసులో శరత్.. కమాల్!**

టేబుల్ టెన్నిస్‌లో తెలుగుతేజం శరత్ కమల్ గత రెండు దశాబ్దాలుగా జరిగిన ఐదు (2006, 2010, 2014, 2018, 2022) కామన్వెల్త్ గేమ్స్‌లో ఏదో ఒక పతకం సాధిస్తూ అరుదైన రికార్డును నెలకొల్పాడు. 24 సంవత్సరాల వయసులో పురుషుల సింగిల్స్‌లో తొలి బంగారు పతకం అందుకొన్న శరత్.. 40 సంవత్సరాల లేటు వయసులో సైతం స్వర్ణపతకం సాధించడం ద్వారా తనకు తానే సాటిగా నిలిచాడు. బర్మింగ్‌హామ్ గేమ్స్‌లో శరత్ పురుషుల టీమ్, మిక్సిడ్ డబుల్స్, పురుషుల సింగిల్స్ విభాగాలలో బంగారు పతకాలు సాధించడం ద్వారా తనకు తానే సాటిగా నిలిచాడు. గత 20 సంవత్సరాలలో శరత్ ఒక్కడే 13 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు సాధించడం ద్వారా ఈ ఘనత దక్కించుకున్న భారత తొలి క్రీడాకారుడిగా నిలిచాడు.

**బ్యాడ్మింటన్‌లో సింధు, కుస్తీలో వినేశ్ పోగట్**

గత మూడు కామన్వెల్త్ (2014, 2018, 2022) గేమ్స్‌లో పాల్గొంటూ వస్తున్న బ్యాడ్మింటన్ క్వీన్ పీవీ సింధు మహిళల సింగిల్స్‌లో ఎట్టకేలకు బంగారు పతకం సాధించింది. 2014 గేమ్స్‌లో కాంస్య, 2018 గేమ్స్‌లో రజతాలు సాధించిన సింధు




# భారత్ భళా!

2022 గేమ్స్‌లో తన స్థాయిని గోల్డ్ మెడల్‌కు పెంచుకోగలిగింది. మొత్తం మీద ఐదు పతకాలతో శరత్ కమల్ తర్వాతి స్థానంలో కొనసాగుతోంది. మహిళల కుస్తీ 53 కేజీల విభాగంలో వినేశ్ పోగట్ వరుసగా మూడో కామన్వెల్త్ గేమ్స్ బంగారు పతకం గెలుచుకోడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. 2014, 2018, 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణ పతకాలు సాధించిన భారత ఏకైక, తొలి వస్తాదు, మహిళ వినేశ్ పోగట్ మాత్రమే.

**హాకీలో రజతం, కాంస్యాలతో సరి**

భారత జట్లు పురుషుల హాకీలో రజత, మహిళల హాకీలో కాంస్య పతకాలు సాధించాయి. పురుషుల ఫైనల్లో, మహిళల సెమీఫైనల్లో భారత జట్లు ఆస్ట్రేలియా చేతిలోనే పరాజయాలు పొందాయి. షూటింగ్ క్రీడను రద్దు చేయటంతో ఏర్పడిన పతకాల లోటును అథ్లెటిక్స్, లాన్ బాల్స్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు పూడ్చడం ద్వారా భారత్‌ను పతకాల పట్టిక నాలుగో స్థానంలో నిలపగలిగారు. భారత బృందం అత్యంత విజయవంతమైన, సంతృప్తికరమైన ఫలితాలు సాధించిన కామన్వెల్త్ గేమ్స్‌ల్లో బర్మింగ్ హామ్ క్రీడలు సైతం మిగిలిపోతాయి.

**సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అథ్లెట్లు**

ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌ను పతకాల పట్టిక నాలుగో స్థానంలో నిలపడంలో తెలుగు రాష్ట్రాల అథ్లెట్లు సైతం కీలక పాత్ర పోషించారు. తెలంగాణ, ఏపీకి చెందిన పలువురు అథ్లెట్లు బంగారు పతకాలతో దేశానికి, తెలుగు రాష్ట్రాలకే గర్వకారణంగా నిలిచారు. బ్యాడ్మింటన్ పురుషుల, మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, గాయత్రీ గోపీచంద్, కిడాంబి శ్రీకాంత్, రంకిరెడ్డి సాయిరుత్విక్, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్, హుసాముద్దీన్, టేబుల్ టెన్నిస్‌లో ఆచంట శరత్ కమల్, ఆకుల శ్రీజ, మహిళా క్రికెట్లో మేఘన రెడ్డి, మహిళల హాకీలో ఎతిమరపు రజనీ ప్రాతినిథ్యం వహించారు. వీరిలో హుసాముద్దీన్ మినహా మిగిలిన క్రీడాకారులంతా ఏదో ఒక పతకంతో స్వదేశానికి తిరిగి వచ్చారు. బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ కాంస్య, పురుషుల డబుల్స్‌లో సాయి సాత్విక్ బంగారు పతకాలు అందుకొన్నారు. మహిళల డబుల్స్‌లో గాయత్రీ గోపీచంద్ కాంస్య పతకం సాధించింది.

**నిఖత్ పసిడి పంచ్**

మహిళల బాక్సింగ్ 50 కిలోల విభాగంలో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ బంగారు పతకం సాధించడం ద్వారా కామన్వెల్త్ బాక్సింగ్‌లో పతకం సాధించిన తెలుగు రాష్ట్రాల తొలి మహిళా బాక్సర్‌గా నిలిచింది. టేబుల్ టెన్నిస్ మహిళల మిక్స్‌డ్ డబుల్స్‌లో శరత్‌తో జంటగా హైదరాబాద్ ప్లేయర్ ఆకుల శ్రీజ బంగారు పతకం అందుకుంది. కామన్వెల్త్ గేమ్స్‌లో తొలిసారిగా ప్రవేశపెట్టిన మహిళా టీ-20 క్రికెట్లో హైదరాబాద్‌కు చెందిన మేఘనరెడ్డి సైతం భారత జట్టులో సభ్యురాలిగా రజత పతకం అందుకుంది. మహిళల హాకీలో కాంస్య పతకం సాధించిన భారతజట్టులో ఎతిమరపు రజనీ గోల్ కీపర్‌గా వ్యవహరించింది. మొత్తం ఐదురకాల క్రీడాంశాలలో పాల్గొన్న తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు బంగారు పతకాలతో దేశానికే గర్వకారణంగా నిలిచారు. పోటీల ప్రారంభ వేడుకల్లో భారత జట్టుకు పీవీ సింధు పతాకధారిగా వ్యవహరిస్తే ముగింపు వేడుకల్లో నిఖత్ జరీన్, శరత్ కమల్ పతాకధారులుగా వ్యవహరించడం అరుదైన ఘనతగా మిగిలిపోతుంది. భారత్ జనాభాపరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశం. అలనాటి బ్రిటిష్ పాలిత సమాఖ్యలో అతిపెద్దది. అయితే, గత ఏడు దశాబ్దాలుగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ పతకాల పట్టిక మొదటి రెండు స్థానాలలో భారత్ చోటు సంపాదించలేక పోతోంది. బర్మింగ్‌హామ్ వేదికగా ముగిసిన 2022 కామన్వెల్త్ గేమ్స్ పతకాల పట్టిక నాలుగో స్థానంలో నిలవడం ద్వారా భారత్ ఊపిరి పీల్చుకొంది. కామన్వెల్త్ గేమ్స్‌లో మొత్తం 72 దేశాల జట్లు పాల్గొంటే 44 దేశాలు మాత్రమే ఏదో ఒక పతకం నెగ్గి పతకాల పట్టికలో చోటు సంపాదించడం ద్వారా తమ ఉనికిని కాపాడుకోగలిగాయి.

**మొత్తం 61 పతకాలు**

మొత్తం 19 క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తే, భారత అథ్లెట్ల బృందం 16 క్రీడాంశాల బరిలో నిలిచింది. కుస్తీ, బ్యాడ్మింటన్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలలో సత్తా చాటు కోడం ద్వారా భారత్ మొత్తం 61 పతకాలు సాధించింది. ఇందులో 22 స్వర్ణ, 16 రజత, 23 కాంస్య పతకాలు ఉన్నాయి.

**సింధు పేరుతో 200వ స్వర్ణం**

1930 నుంచి కామన్వెల్త్ గేమ్స్ నిర్వహిస్తుంటే, భారత్ 1934 నుంచి మాత్రమే పాల్గొంటూ వస్తోంది. 1934లో భారత మల్లయోధుడు రషీద్ అన్వర్ దేశానికి తొలి పతకాన్ని (కాంస్యాన్ని ) అందించాడు. అదే భారత్ సాధించిన తొలి కామన్వెల్త్ గేమ్స్ పతకంగా రికార్డుల్లో నమోదయింది. అయితే, కాంస్య పతకం నుంచి బంగారు పతకం సాధించడానికి భారత్‌కు 24 సంవత్సరాల సమయం పట్టింది. 1958లో జరిగిన కార్డిఫ్ కామన్వెల్త్ గేమ్స్‌లో దిగ్గజ అథ్లెట్ మిల్కాసింగ్.. దేశానికి తొలి స్వర్ణ పతకాన్ని అందించాడు. అప్పట్నుంచి భారత్ ప్రతి కామన్వెల్త్ గేమ్స్‌లో తన బంగారు పతకాల సంఖ్యను పెంచు కుంటూ వస్తోంది. ప్రస్తుత కామన్వెల్త్ గేమ్స్ ఆఖరి రోజు పోటీల్లో బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో సింధు సాధించిన బంగారు పతకం, కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ గెలుచుకొన్న 200వ స్వర్ణంగా నమోదయింది.

**విజయవంతమైన జట్టుగా భారత్..**

కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో నాలుగో అత్యంత విజయవంతమైన జట్టుగా భారత్ నిలిచింది. 1934 నుంచి 2022 వరకూ జరిగిన క్రీడల్లో భారత్ మొత్తం 564 పతకాలు సాధించింది. ఇందులో 203 స్వర్ణ, 189 రజత, 172 కాంస్య పతకాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, కెనడా తర్వాత అత్యంత విజయవంతమైన జట్టుగా భారత్ నిలిచింది. ★

## తెలుసుకుందాం

# జోగులాంబ ఆలయం- అలంపూర్




ఈ ఆలయం తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో ఉంది. పద్దెనిమిది (అష్టాదశ) మహాశక్తి పీఠాల్లో ఒకటైన ఈ దేవాలయం, తుంగభద్ర నది ఒడ్డున కొలువుదీరింది. ఏడవ శతాబ్దంలో బాదామి చాళుక్యులు దీనిని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. ఇక్కడ జోగులాంబ, శివుని రూపమైన బాలబ్రహ్మేశ్వరుడు ప్రధాన దేవతలుగా ఉన్నారు. తొమ్మిది శివాలయాల సమూహమైన నవబ్రహ్మ ఆలయాల్లో ఇదీ ఒకటి.

## కథ | పనిదొంగ



కంచిపేటలో నందయ్య, మంగమ్మలకు చలపతి, రఘుపతి అనే ఇద్దరు కొడుకులుండేవారు. ఒకరోజు నందయ్యకి ఒంట్లో బాగాలేక పొలం పనులకు తన కొడుకులిద్దరినీ పంపించాడు. చలపతి కష్టజీవి. రఘుపతి మాత్రం పనిదొంగ. కానీ తండ్రి మాటకు ఎదురుచెప్పలేక అన్నతోపాటు పొలం పనికి వెళ్లాడు. అన్న చలపతి రోజంతా ఎండలో కష్టపడి పనిచేస్తుంటే రఘుపతి పొలం గట్టున చల్లని నీడలో హాయిగా నిద్రపోయాడు.

పొద్దుగూకే వేళకి చలపతి పని ముగించి కాలువవద్ద కాళ్లు చేతులు శుభ్రం చేసుకుంటుంటే, రఘుపతి మాత్రం ఒంటిమీద అక్కడక్కడా కొంచెం బురద జల్లుకుని పాదాలకూ కాస్త బురద పట్టించి ఇంటిముఖం పట్టాడు.

ఒంటిపై బురదతో వచ్చిన రఘుపతిని చూసిన తల్లి మంగమ్మ అన్నని గూర్చి అడిగింది. రఘుపతి 'ఉదయం నుంచి పొలంలో పని చేశాను. చలపతి ఎక్కడెక్కడో తిరుగుతూ వెనక వస్తున్నాడు' అని అబద్ధం చెప్పాడు. అతని కాళ్లకూ, ఒంటికి అంటిన బురదని చూసిన మంగమ్మ అతని మాటలు నమ్మింది. పెద్ద కొడుకుని ఇంటికి వస్తూనే చీవాట్లు పెట్టింది.

## పద్యము



ఆచార్యున కెదిరింపకు
బ్రోచిన దొర నిందసేయఁ బోకుము కార్యా
లోచనము లొంటిఁజేయకు
మాచారము విడువఁబోకుమయ్య కుమారా!

భావం : ఓ కుమారా! ఉపాధ్యాయుని ఎదురింప వలదు. నిన్ను కాపాడిన వారిని తిట్టవద్దు. ఏదయినా ఆలోచనము చేయుటలో ఒంటరిగా జేయవద్దు. మంచి నడవడిని వదిలి పెట్టవద్దు.

## సూక్తిరత్నాలు

ఏ విషయాన్నైనా బలంగా చెప్పాలనుకున్నప్పుడు సూక్తినో, జాతీయాన్నో వాడడం పరిపాటి. దాని వల్ల విషయం స్పష్టంగా బోధపడుతుందంటారు. ఆ క్రమంలోనే సంస్కృత సూక్తుల్లోని పద బంధాలను సందర్భోచితంగా పేర్కొంటుంటారు. అయితే ఆయా పదబంధాలను అనుసరించే మరికొన్నీ ఉంటాయి. వాటి గురించీ వచ్చే వారం నుంచి తెలుసుకుందాం..

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| పాటలు పాడేవాడు | క్రీడాకారుడు |
| ఆటలు ఆడేవాడు | పాఠకుడు |
| బొమ్మలు గీసేవాడు | నృత్యకారుడు |
| నాట్యం చేసేవాడు | గాయకుడు |
| పుస్తకాలు చదివేవాడు | చిత్రకారుడు |

జవాబులు : పాటలు పాడేవాడు–గాయకుడు; ఆటలు ఆడేవాడు–క్రీడాకారుడు; బొమ్మలు గీసేవాడు–చిత్రకారుడు; నాట్యం చేసేవాడు–నృత్యకారుడు; పుస్తకాలు చదివేవాడు–పాఠకుడు

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### అనభేరి ప్రభాకరరావు



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. తెలంగాణ విమోచనోద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆగస్ట్ 15, 1910న కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలం, పోలంపల్లిలో జన్మించారు. నిజాం కళాశాలలో చదువుతున్నప్పుడే మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంటి వారి ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిన ప్రభాకరరావు, విద్యార్థి దశలోనే నిజాం వ్యతిరేక ఉద్యమంలోకి ప్రవేశించాడు. తెలంగాణలో విప్లవోద్యమానికి కొత్త ఒరవడిని అందించిన ఈయనను కరీంనగర్ భగత్‌సింగ్ అని కూడా పిలిచేవారు. మార్చి 14, 1948న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. రాజ్యసభ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
2. ఇటీవల బ్రిటన్ ప్రధాని బరిలో నిలిచిన భారత సంతతి వ్యక్తి ఎవరు?
3. కామన్వెల్త్ గేమ్స్-2022లో వెయిట్ లిఫ్టింగ్‌లో తొలి బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి ఎవరు?

జవాబులు : 1. ఉపరాష్ట్రపతి, 2. రిషి సునాక్, 3. మీరాబాయి చాను.



ఆ రాత్రి భోజనాలయ్యాక చలపతి గుర్రుపెట్టి నిద్రపోయాడు. రఘుపతి మాత్రం నిద్ర పట్టకుండా అటూ ఇటూ దొర్లసాగాడు. అంతా గమనిస్తున్న నందయ్య రఘుపతితో, 'చిన్నోడా అన్న కష్టపడ్డాడు కాబట్టి హాయిగా నిద్రపోతున్నాడు. నువ్వు పని ఎగ్గొట్టి పగలంతా నిద్రపోయి ఉంటావు. కాబట్టే ఇప్పుడు నిద్రపట్టడం లేదు. నువ్వు చాడీలు చెప్పినా తమ్ముడివన్న ప్రేమతో చలపతి నీ తప్పుని క్షమించాడు. అవునా? అని అడిగాడు.

రఘుపతి తను చేసిన పనికి సిగ్గు పడ్డాడు. మంగమ్మ కూడా తన తొందరపాటుకు నొచ్చుకుంది. మర్నాడు అన్నతో సమానంగా కష్టపడి రఘుపతి తల్లిదండ్రుల అభిమానానికి పాత్రుడయ్యాడు. ★

## మెదడుకు మేత

ముగ్గురన్నదమ్ములు.. రాత్రింబవళ్లూ నడుస్తూనే ఉంటారు?

జవాబు: గడియారంలో ముళ్లు


## మంచిమాట

మనసును
నియంత్రించుకుంటే
సంతోషం దానంతట
అదే మన దరికి
చేరుతుంది..




# వారఫలాలు

15-21 ఆగస్ట్ 2022




సింహంభట్ల సుబ్బారావు
6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సానుకూలం. రాబడి సంతృప్తికరంగా ఉండి అప్పులు తీరుస్తారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. ఇంటి నిర్మాణాల్లో అవాంతరాలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అందుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు ఆశయాలు సాధిస్తారు. 16, 17 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సభ్యులతో వివాదాలు. శ్రీరామ రక్షా స్తోత్రం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. రాబడి ఆశాజనకం. రుణబాధలు తొలగుతాయి. వివాదాల నుంచి బయటపడతారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు. వాహనాలు, భూములు కొంటారు. ఉద్యోగులకు సంతోషకర సమాచారం. పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు పట్టింది బంగారమే. 19, 20 తేదీల్లో అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయానికి లోటు లేకున్నా ఖర్చులు కూడా పెరుగుతాయి. భూములు కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. విద్యార్థుల ప్రజ్ఞాపాటవాలు వెలుగులోకి వస్తాయి. ఉద్యోగ యత్నాలలో పురోగతి. వ్యాపారులకు లాభాలు. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, కళాకారులకు విదేశీ పర్యటనలు. 20, 21 తేదీల్లో శారీరక రుగ్మతలు. ఆకస్మిక ప్రయాణాలు. హనుమాన్ చాలీసా పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

రావలసిన కొన్ని బాకీలు కూడా వసూలవుతాయి. ఆస్తుల వివాదాలు పరిష్కరించుకుంటారు. ఒక కోర్టు వ్యవహారం కూడా కొలిక్కి వచ్చే అవకాశం. ఇంటిలో శుభకార్యాలు నిర్వహిస్తారు. ఉద్యోగస్తులకు హోదాలు పెరుగుతాయి. రాజకీయవేత్తలు, పరిశోధకులు, రచయితలకు సంతోషకరమైన సమాచారం. వారం చివర మానసిక ఆందోళన. స్వల్ప అనారోగ్యం. గణేశాష్టకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

కొన్ని కార్యక్రమాలు విజయవంతంగా ముగిస్తారు. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారస్తులకు సమస్యలనుంచి విముక్తి. ఉద్యోగులు విధుల్లో ఉత్సాహవంతంగా సాగుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకులు ప్రతిభ నిరూపించుకుంటారు. 16,17 తేదీల్లో అనుకోని ఖర్చులు. దూర ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. శివస్తుతి చేయండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

రాబడి, ఖర్చులు సమానంగా ఉంటాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. స్థిరాస్తి వ్యవహారాలలో పురోగతి. వ్యాపారస్తులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు కొత్త ఆశలు. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని చాటుకుంటారు. 19, 20 తేదీల్లో కుటుంబ సమస్యలు. మానసిక ఆందోళన. రాఘవేంద్ర ధ్యానం మంచిది.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కొన్ని కార్యక్రమాలలో జాప్యం. ఆదాయానికి మించి ఖర్చులు ఎదురవుతాయి. విద్యార్థులకు సంతోషకర సమాచారం. ఇంటి నిర్మాణాలపై సోదరులతో చర్చిస్తారు. నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు సాధిస్తారు. ఉద్యోగుల శ్రమ ఫలిస్తుంది. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, రచయితలకు శుభవార్తలు. 18, 19 తేదీల్లో ప్రయాణాలు వాయిదా. ఇంటి సమస్యలు. ఖర్చులు అధికం. సూర్యారాధన మంచిది.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

అవసరాలకు తగినంతగా ఆదాయం సమకూరుతుంది. ఇంటిలో వివాహాది వేడుకలు నిర్వహిస్తారు. నూతన ఉద్యోగాలు దక్కుతాయి. వ్యాపారస్తులు ఒత్తిళ్ల నుంచి బయటపడతారు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విజయాలు. 19,20 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబ సభ్యులతో వివాదాలు. హయగ్రీవ స్తోత్రం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ధనుస్సు: అనుకున్న సమయానికి డబ్బు సమకూరుతుంది. ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా ముగిస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారస్తులకు లాభాలు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విదేశీ పర్యటనలు. 16, 17 తేదీల్లో అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలం. విద్యార్థులకు ఫలితాలు ఊరటనిస్తాయి. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తి లేదా ధనలాభాలు సూచనలు. వ్యాపారులు భాగస్వాములతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగులకు స్వల్ప మార్పులు. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. కళాకారులు, క్రీడాకారులకు విశేష గుర్తింపు 20, 21 తేదీల్లో మానసిక అశాంతి. దూరప్రయాణాలు. నవగ్రహ స్తోత్రం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

రాబడి పెరిగి ఊరట చెందుతారు. వాహన సౌఖ్యం. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారస్తులకు ఆశించిన లాభాలు అందుతాయి. ఉద్యోగస్తులకు సహచరులతో సఖ్యత. రాజకీయవేత్తలు, పరిశోధకులు, కళాకారుల అంచనాలు నిజమవుతాయి. 18,19 తేదీల్లో శారీరక రుగ్మతలు. సోదరులతో కలహాలు. విష్ణుసహస్రనామ పారాయణం చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ముఖ్య కార్యక్రమాలలో పురోగతి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్య ఒకటి పరిష్కారమవుతుంది. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఉద్యోగులకు కీలక సమాచారం రాగలదు. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, పరిశోధకులకు చిక్కులు తొలగి ఊరట లభిస్తుంది. 17, 18 తేదీల్లో దూరప్రయాణాలు. శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి. ★

# పదరసం-379

## ఆధారాలు

**అడ్డం**

1. "....నా జన్మ హక్కు" అన్నాడు బాలగంగాధర తిలక్ (4)
4. జెండా (4)
8. సుఖము (2)
9. వారకన్యా ప్రథమ సంగమము (4)
11. అందము (2)
13. సారము, ధైర్యము (2)
14. ప్రగల్భము (3)
17. అటుగా సూర్యుని కూతురు (3)
18. శరీరము (2)
19. గుంజ, స్తంభము (2)
22. ఉపకారము, శుభము (2)
23. మన ప్రధాని (2)
24. నమస్కారము అనడమే! (3)
26. గవర్నమెంట్ ఆఫీసుల్లో ఇది లేనిదే పనులు కావడం లేదని కొందరి ఆరోపణ (2)
29. రెండు ఘడియల కాలము (4)
30. దైవభక్తి, మాతాపితలు గురువులపట్ల భక్తియే కాక ఇదీ ఉండాలి (4)

**నిలువు :**

2. గిరిజన వాసం (2)
3. మూడు రంగులు (4)
5. చంద్రుని భార్య, నక్షత్రం (2)
6. కుటిలుడు (4)
7. గాంధీజీయే! (4)
10. రక్షించవలసిన వారే కీడు చేస్తారనడానికి వాడే సామెత (4)
12. అప్పు తీసుకు ఇవ్వలేకపోవడం (4)
15. హద్దు, కొలది, గడువు (2)
16. ఏడుపు, దుఃఖం (2)
20. వందేమాతర కర్త ఛటర్జీ (4)
21. అంగీకారము, సమ్మతము (4)
25. ఇతరులది కాదు నీ, నాలు కలిసిందే (3)
27. చేయువాడు (2)
28. కొలువు కూటము, సమావేశము (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | 2 | | 3 | ✠ | 4 | 5 | | 6 |
| 7 | ✠ | | ✠ | | ✠ | ✠ | | ✠ | |
| 8 | | ✠ | 9 | | | 10 | ✠ | 11 | |
| | ✠ | 12 | ✠ | | ✠ | 13 | | ✠ | |
| 14 | 15 | | ✠ | ✠ | ✠ | | ✠ | 16 | ✠ |
| ✠ | 17 | | | ✠ | 18 | | ✠ | 19 | 20 |
| 21 | ✠ | | ✠ | ✠ | ✠ | 22 | | ✠ | |
| 23 | | ✠ | ✠ | 24 | 25 | | ✠ | 26 | |
| | ✠ | 27 | ✠ | ✠ | | ✠ | 28 | ✠ | |
| 29 | | | | ✠ | 30 | | | | ✠ |

**పదరసం – 379**

పేరు : ..........................................................................

చిరునామా:..........................................................................

..........................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 ఆగస్టు 29 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 375 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 వె | 2 ల | వం | 3 క | ✠ | 4 సు | 5 మ | లి | 6 త |
| 7 గం | ✠ | య | ✠ | న్న | ✠ | ✠ | న్ను | ✠ | ల |
| 8 యు | క్తి | ✠ | 9 వెం | డి | కం | 10 చం | ✠ | 11 ధృ | తి |
| తా | ✠ | 12 అ | ✠ | గ | ✠ | 13 ద్ర | వం | ✠ | క్క |
| 14 శ్రే | 15 తా | గ్ని | ✠ | ✠ | ✠ | మం | ✠ | 16 శ్వా | ✠ |
| ✠ | 17 త | ప | ము | ✠ | 18 ఎం | డ | ✠ | 19 స | 20 దా |
| 21 శి | ✠ | ధ్ | ✠ | ✠ | ✠ | 22 ల | క్ష్మి | ✠ | శ |
| 23 ర | థ | ✠ | 24 వ | చ | 25 న | ము | ✠ | 26 ధ | ర |
| దౌ | ✠ | 27 కో | ✠ | ✠ | గ్న | ✠ | 28 కం | ✠ | థి |
| 29 సి | ని | మా | లు | ✠ | 30 ము | ర్ర | బం | తి | ✠ |

**విజేతలు:** ఎం.విజయలక్ష్మి, ఎం.వివేక్, జి.మాధురి, కె.వెంకట రమణమూర్తి, బి.ఇందుశేఖర్, పి.రాజేశ్వర్‌రావు, టి.శ్రీచరణ్–హైదరాబాద్, ఎ.గాయత్రి, వి.రూపలావణ్య, కె.కీర్తన–వికారాబాద్, జి.జయంత్–రంగారెడ్డి, వి.రామలింగాచారి, ఆర్.సి.వనమాల–యాదగిరిగుట్ట, వి.పద్మారంగనాథ్–నిజామాబాద్, కె.అల్లిరాణి–చిత్తూరు, ఎం.శ్రీహరిరావు–ఏలూరు, సి.హెచ్.దేవలక్ష్మి–నిర్మల్, డి.ఛాయాకుమారి–పల్నాడు, ఎన్.సుభాష్‌చంద్రబోస్, కె.సత్యనారాయణ–విశాఖపట్నం, ఎన్.వి.ఎస్.శర్మ, టి.ఎస్.ఆర్.ఆంజనేయులు–కోనసీమ, ఎస్.పృథ్విసాయి–ఒంగోలు, టి.సుబ్రహ్మణ్యం, ఎస్.వికాస్‌చౌదరి–నెల్లూరు, వై.వి.రమణమూర్తి–శ్రీకాకుళం, ఎస్.రాజు–కర్నూలు, కె.నరసింహస్వామి–భువనేశ్వర్, ఎస్.కృష్ణమూర్తి– బెంగుళూరు.

**బహుమతి పొందిన విజేత: ఎస్.వికాస్‌చౌదరి -నెల్లూరు**

సినిమా

అరుణ

# చిత్రసీమకు కొత్త ఊపిరిలూదిన రెండు సినిమాలు

ఆగస్ట్ 1వ తేదీ నుండి తెలుగు సినిమా రంగంలో అప్రకటిత బంద్ సాగుతోంది. యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయాన్ని బలపరుస్తూ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి సినిమా షూటింగ్స్ బంద్‌కు ఆమోద ముద్ర వేశాయి. ఈ విషయంలో అధికారికంగా తమకు ఎలాంటి సమాచారం రాలేదని సినీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చెప్పినా, దాదాపు తెలుగు సినిమా షూటింగ్స్ అన్నీ ఆగిపోయాయి. ఇలాంటి సమయంలో వచ్చిన కల్యాణ్‌రామ్ 'బింబిసార', దుల్కర్ సల్మాన్ 'సీతారామం' సినిమాలు ప్రేక్షకాదరణ పొందడంతో తెలుగు చిత్రసీమకు కొత్త ఊపిరిలూదినట్టు అయ్యింది.



అగ్ర కథానాయకుల చిత్రాలు సైతం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడం, చిన్న చిత్రాలు కనీస ప్రేక్షకాదరణకు నోచుకోకపోవడంతో గత కొంతకాలంగా నిర్మాతలకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఎగ్జిబిటర్స్ ఖాళీగా ఉన్న థియేటర్లను చూసి కలత చెందడం మొదలెట్టారు. సినిమా టిక్కెట్ రేట్లను పెంచడం వల్లే జనాలు థియేటర్లకు రావడం లేదేమోననే సందేహంతో స్వచ్ఛందంగా వాటిని తగ్గించి, తక్కువ రేట్లకే తమ చిత్రాలను ప్రదర్శిస్తున్నామంటూ ప్రకటనలు ఇచ్చారు. అయినా ఫలితం శూన్యం. జూన్‌లో అనువాద చిత్రం 'విక్రమ్', అడవి శేషు సినిమా 'మేజర్' కమర్షియల్‌గా సక్సెస్ సాధించాయి. జూలైలో అనువాద చిత్రాలతో కలిపి 31 సినిమాలు విడుదలయ్యాయి. అంటే సగటున రోజుకు ఒక్కటి. ఈ ఏడాదిలో అత్యధికంగా సినిమాలు విడుదలైన మాసం కూడా ఇదే! ఇందులో ఒక్కటంటే ఒక్క చిత్రం కూడా బ్రేకీవెన్‌కు రాలేదు. ఇదే సమయంలో వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు ఆందోళన మొదలుపెట్టారు. కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించే సరికీ యాక్టివ్ ప్రొడ్యూసర్స్‌లో చలనం మొదలైంది. ఓ పక్క విజయాలు లేక సతమతమౌతుంటే ఇప్పుడీ వేతనాల పెంపు నిర్ణయానికి ఎలా ఆమోదముద్ర వేయాలో అర్థం కాలేదు. ఛాంబర్ దిల్ రాజుతో ఓ కమిటీ వేసి చేతులు దులుపుకుంది. ఇదే సమయంలో స్టార్ హీరోలే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుల పారితోషికాలు, వారి మంది మార్బలం ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయని నిర్మాతలు గ్రహించారు. దీనికి తోడు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ ఛార్జీలు చాలా ఎక్కువ ఉన్నాయనే విమర్శ గత కొంతకాలంగా వినిపిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యలన్నీ పరిష్కరించుకోవాలంటే కొంతకాలం షూటింగ్స్ రద్దు చేసుకుని, ఒక్కొక్క విభాగంతోనూ చర్చించాల్సిందే అనే నిర్ణయానికి మెజారిటీ నిర్మాతలు వచ్చారు. ఫలితంగా ఆగస్ట్ ఒకటి నుండీ షూటింగ్స్ ఆగి పోయాయి. ఓ రకమైన సంకట స్థితిలో ఉన్న నిర్మాతలకు ఆగస్ట్ 5న విడుదలైన 'బింబిసార', 'సీతారామం' చిత్రాలు విజయం సాధించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. నిజానికి ఈ రెండు సినిమాల విడుదలకు ముందే.. ప్రేక్షకులు థియేటర్లకు వస్తారో, రారో తెలుసుకోవడానికి ఇదో పరీక్ష లాంటిదని సినిమా రంగం భావించింది. అందులో వీరికి విజయం లభించిందనే అనుకోవాలి. మరి ఇంతగా ప్రేక్షకాదరణ పొందిన ఈ రెండు సినిమాల్లో ఏముంది?

సీనియర్ నిర్మాత అశ్వినీదత్, హను రాఘవపూడి దర్శకత్వంలో నిర్మించిన సినిమా 'సీతారామం'. అనాథ అయిన రామ్ ఆర్మీలో లెఫ్టినెంట్‌గా పని చేస్తాడు. 1965లో పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోకి వెళ్లి అక్కడి టెర్రరిస్టులను మట్టుబెట్టే రహస్య ఆపరేషన్‌లో పాల్గొంటాడు. ఆ సమయంలో ఓ పాపను రక్షించి తాను బందీ అయిపోతాడు. దానికి ముందు రామ్‌ను ఇక్కడ సీత అనే అమ్మాయి ప్రేమిస్తుంది. తన కుటుంబాన్ని వదులుకుని రామ్ కోసం కశ్మీర్‌కు వచ్చేస్తుంది. పాకిస్తాన్ ఆర్మీ చేతిలో చనిపోవడానికి ముందు రామ్... సీతకు ఓ లేఖ రాస్తాడు. ఇండియాను ద్వేషించే పాకిస్తానీ అమ్మాయి అఫ్రీన్‌కు ఇరవై యేళ్ల తర్వాత అంటే 1985లో ఆ లేఖ భారత్‌లో ఉన్న సీత చేతికి అందించాల్సిన పరిస్థితి కలుగుతుంది. భారత్‌ను ద్వేషించే అఫ్రీన్.. సీత, రామ్ జీవితాన్ని గురించి ఏం తెలుసుకుంది? ఈ క్రమంలో ఆమెకు భారత దేశం పట్ల, ఇక్కడి సైనికుల పట్ల ఎలాంటి గౌరవం ఏర్పడింది? అనేది ఈ చిత్ర కథ. యుద్ధం నేపథ్యంలో తీసిన ప్రేమకథా చిత్రమిది.

కల్యాణ్ రామ్, వశిష్ఠను దర్శకుడిగా పరిచయం చేస్తూ నటించి, నిర్మించిన సినిమా 'బింబిసార'. క్రీస్తుపూర్వం 500 సంవత్సరంలో మొదలయ్యే ఈ టైమ్ ట్రావెల్ మూవీ ప్రస్తుత కాలంలోనూ కొనసాగుతుంది. కల్యాణ్‌రామ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ సినిమాలో అతని నటనలోని వైవిధ్యాన్ని జనం మెచ్చారు. మదగజం లాంటి ఓ చక్రవర్తి మానవత్వం నిండిన మనిషిగా ఎలా మారాడు? అనేది ఈ చిత్ర కథ. ఇలాంటి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు కల్యాణ్ రామ్ గతంలో చేసినా ఈ కథ నేపథ్యం జనాలను ఆకట్టుకుంది. ఆయుర్వేద వైద్యంలోని గొప్పతనాన్ని, దాని విలువను ఇందులో చూపించే ప్రయత్నం దర్శకుడు చేశాడు. దాంతో ఈ రెండు సినిమాలతోనూ ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు. నిజానికి ఇవి రెండూ పరిశ్రమ ఊదరగొడుతున్నంత గొప్ప సినిమాలేమీ కావు. ఇందులో బోలెడు లోపాలూ ఉన్నాయి. అయితే, ఆయా దర్శక నిర్మాతలు ఈ రెండు సినిమాలను నిజాయితీతో తెరకెక్కించారు. దానిని ప్రేక్షకులు గుర్తించారు. ఇండస్ట్రీ పెద్దలు సైతం ఈ రెండు సినిమాలను భుజానకెత్తుకుని ప్రచారం చేయడంతో ఓ రకమైన పాజిటివ్ వైబ్ మొదలైంది. ఈ మాత్రం ఆదరణ ఇటీవల కాలంలో ఏ సినిమాకూ లభించకపోవడంతో ఎడారిలో ఒయాసిస్సు మాదిరి ఈ రెండు సినిమాలు చిత్రసీమకు కనిపిస్తున్నాయి. మరి ఈ అనుకూల వాతావరణంలో, తమ సమస్యలను సత్వరమే పరిష్కరించుకుని నిర్మాతలు సినిమా షూటింగ్స్‌ను తిరిగి ప్రారంభిస్తే అందరికీ మంచిది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



దేశ స్వాతంత్ర్యం కోసం
అసువులు బాసిన వీరులకు,
దేశం కోసం అహర్నిశలు పనిచేస్తున్న
దేశభక్తులకు...
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
ఆజాదీ కా అమృతోత్సవాలలో భాగంగా
ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు
హర్ ఘర్‌కో తిరంగా ఉద్యమంలో పాల్గొని, దేశభక్తిని చాటుదాం...
శ్రీమతి & శ్రీ చింతల అరుణ - సురేందర్ యాదవ్
నాగోల్ డివిజన్ కార్పొరేటర్ - బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 42

Estd : 1997



# G.NARAYANAMMA ISTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

*AUTONOMOUS*

SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
ACCREDITED BY NBA & NAAC, AFFILILATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E

Shaikpet, Hyderabad - 500 104.
Ph: 040 2956 5856 / 2956 7756 Website : www.gints.ac.in, Email: principal@gnits.ac.in

COURSES OFFERED

## B.Tech Courses

- Electronics & Communication Engineering
- Computer Science & Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Electronics & Telematics Engineering
- Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning)
- Computer Science & Engineering (Data Science)
- Computer Science & Technology

## M.Tech Courses

- M.Tech in Power Electronics & Electric Drives
- M.Tech in Computer Science & Engineering
- M.Tech in Digital Electronics & Communication Systems
- M.Tech in Computer Networks & Information Security
- M.Tech in Wireless & Mobile Communications

## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G. Pulla Reddy Engineering College, Kurnool.
2. G. Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G. Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G. Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G. Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G. Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G. Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyd.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool.
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Bhasha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G. Pulla Reddy Dental College & Hospital at Kurnool.

CHAIRMAN
P. Subba Reddy

TREASURER
G. Raghava Reddy

PRINCIPAL
Dr. K. Ramesh Reddy